

సింగరాయకొండలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో శనివారం పండుగ వాతావరణం నెలకొంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని బడుల్లో ఒకే రోజు నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు (పీటీఎంలు) ఉత్సాహంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరవడంతోపాటు ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉండటంతో పాఠశాలల్లో కోలాహలం నెలకొంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల ఆటపాటలతో ఆహ్లాదకరంగా కార్యక్రమం సాగింది. జిల్లాలో మొత్తం 2,407 వివిధ స్థాయిల్లోని పాఠశాలలు ఉండగా అన్నింటిలోనూ సందడి వాతావరణం కనిపించింది.



ఒంగోలులోని పీవీఆర్ బాలికల హైస్కూల్‌లో తాడు లాగుడు పోటీలో పాల్గొన్న ఎంపీ మాగుంట

పాఠశాలల్లో పండుగ

జిల్లాలో కోలాహలంగా పీటీఎంలు

- ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు
- కొండపి, సింగరాయకొండలో మంత్రి డాక్టర్ స్వామి.. ఇతర చోట్ల ఎమ్మెల్యేలు హాజరు
- ఆటపాటలతో ఆహ్లాదకరంగా కార్యక్రమాలు

ఒంగోలు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సందడి నెలకొంది. కూటమి ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. విద్యాలయాల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పేరిట సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయా పాఠశాలల్లో పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆడిపాడారు. ఆటల పోటీల్లో పాల్గొన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్, బోధన తదితర అంశాలపై సమావేశాలు నిర్వహించారు. మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు చేశారు. అదేసమయంలో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నిరోధంపై పలు ప్రాంతాల్లో విద్యార్థులకు పోలీసు అధికారులు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాలతో వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని పాఠశాలల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమం, వారి భవిష్యత్, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఇస్తున్న ప్రాధాన్యాన్ని వివరించారు. స్థానికంగా తల్లిదండ్రుల భాగస్వామ్యం, పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేశారు.



కంభంలో ముగ్గులు వేస్తున్న విద్యార్థుల తల్లులు

పశ్చిమ ప్రాంతంలోనూ..

కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి దిరిశవంచ, కంచర్లవారిపల్లి హైస్కూళ్లలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు,

మిగతా 6వ పేజీలో

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు

జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి తన నియోజకవర్గ పరిధిలోని సింగరాయకొండలోని జడ్పీ హైస్కూలు, కొండపిలోని గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ రెండు చోట్లా మంత్రితోపాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలులోని పీవీఆర్ బాలికల హైస్కూల్‌లో పాల్గొనగా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని ప్రకాశం కాలనీలోని ప్రాథమిక పాఠశాల, కొత్తపట్నంలోని జడ్పీ హైస్కూలులో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయకుమార్ మద్దిపాడు మండలం గుండ్లాపల్లి, నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు హైస్కూలులో పాల్గొనగా ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జరుగుమల్లి మండలం చిరికూరపాడు హైస్కూలులో కార్యక్రమానికి హాజరయ్యారు.



ఒంగోలు డీఆర్ఆర్ఎం హైస్కూల్‌లో విద్యార్థినులకు అభివాదం చేస్తున్న ఎస్పీ దామోదర్



ఆర్థిక సంఘం నిధులొచ్చాయ్!

జిల్లాకు రూ.40.84 కోట్లు కేటాయింపు

- కునారిల్లుతున్న పంచాయతీలకు ఊరట
- గ్రామాల్లో వివిధ పనులకు వినియోగించుకునే అవకాశం
- వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం
- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మెరుగు

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలను ఆర్థికంగా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. అందులో భాగంగా ఆర్థిక సంఘం నిధులను ఠంచన్‌గా విడుదల చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు నిధులు ఇచ్చినట్లే ఇచ్చి లాగేసుకోవడంతో పంచాయతీల్లో డబ్బుల్లేక ఏమీ చేయలేని పరిస్థితి ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగడంతో 80శాతం మంది ఆపార్టీ సానుభూతి పరులే సర్పంచ్‌లుగా గెలుపొందారు. అప్పటికే పంచాయతీల్లో ఉన్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం లాగేసుకోవడంతో పాలకవర్గాలు దిష్టిబొమ్మల్లా మారాయి. ఇంకో వైపు కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను కూటమి ప్రభుత్వం నేరుగా పంచాయతీ బ్యాంకు అకౌంట్లకు జమ చేస్తోంది. అందులోభాగంగా జిల్లాలోని 729 గ్రామపంచాయతీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రైమాసికం కింద రూ.40.84కోట్లు మంజూరు చేసింది. వాటిని జనాభా ప్రతిపాదికన పంచాయతీలకు కేటాయించారు. ఒక్కో

నేరుగా పంచాయతీలకే నిధులు

గ్రామ పంచాయతీ అకౌంట్‌లో రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు పడ్డాయి. దీంతో ఇప్పటి వరకు ఎలాంటి నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలకు ఊరట లభించింది. ఈ నిధులతో గ్రామాల్లో పారిశుధ్యంతోపాటు అత్యవసర పనులు చేసుకునే అవకాశం ఏర్పడింది. జిల్లాకు బేసిక్ గ్రాంటు రూ.16.33 కోట్లు, టైడ్ గ్రాంటు కింద రూ.24.50 కోట్లు మంజూరయ్యాయి.

మిగతా 6వ పేజీలో

పాతుడు రాళ్లు
కేరాఫ్ బల్లికురవ

- గ్రానైట్ ఫ్యాక్టరీల వద్ద పనికిరానివి పాతుడు రాళ్లుగా తయారీ
- పొలాలు, వెంచర్లకు వినియోగం
- రోజుకు 3 లారీల లోడు విక్రయం
- తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు తరలింపు
- నిత్యం 500 మంది కూలీలకు ఉపాధి

7



సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సైనికుల త్యాగాలు వెలకట్ట లేనివని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. వారి సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. సైనిక దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కలెక్టరేట్‌లో పతాక నిధికి ఆమె విరాళం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సైనిక పతాక నిధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. సైనిక సంక్షేమశాఖ అధికారి ఎం.రజనీకుమారి మాట్లాడుతూ ఏటా మాజీ సైనికుల సంక్షేమం కోసం పతాక నిధి పేరుతో విరాళాలు సేకరిస్తామన్నారు. మాజీ సైనికుల సంఘం ప్రతినిధి వేణుగోపాల్ మాట్లాడుతూ మాజీలు, పింఛన్ అందని వారి సంక్షేమం కోసం పతాక నిధి ద్వారా విరాళాలు సేకరిస్తామన్నారు. అంతకు ముందు కలెక్టర్ మాజీ సైనికులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ కృపావల్లి, కెప్టెన్ పార్వతమ్మ, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు నెప్పల్లి నాగేశ్వరరావు, కేసీహెచ్ పుల్లయ్య, ఎస్.ఓబులేషు, కె.పాండు, రామకృష్ణారెడ్డి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.



జ్ఞాపికలు అందుకున్న మాజీ సైనికులతో కలెక్టర్ తమీమ్ అన్సారియా

గ్రానైట్ అక్రమ రవాణా
గుట్టురట్టు

- పోలీసుల ముమ్మర తనిఖీలు
- రెండు రోజుల్లో 26 కంటైనర్ల పట్టివేత
- రూ.9.40 లక్షల జరిమానా వసూలు

ఒంగోలు క్రైం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ పలకల అక్రమ తరలింపులో మరో దందా వెలుగు చూసింది. బిల్లుల మాటున పరిమితికి మించి కంటైనర్లలో సరుకును తరలిస్తున్నారు. ఈ తరహా వ్యవహారం ఏళ్ల తరబడి కొనసాగుతున్నా ఇటీవల పోలీసుల తనిఖీలలో అక్రమాలు బట్టబయలయ్యాయి. గురు, శుక్రవారాలలో పోలీసులు తనిఖీలు చేసి సంతనూతలపాడులో 15, చీమకుర్తిలో 11 గ్రానైట్ కంటైనర్లను నిలిపివేశారు. ఎస్ఎన్‌పాడులో నిలిపివేసిన 15 కంటైనర్ల నుంచి



రూ.9.4లక్షల జరిమానా వసూలు చేశారు. బిల్లులు ఉన్నప్పటికీ పరిమితికి మించి గ్రానైట్ పలకలు రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నట్లు గుర్తించారు. రోజుకు సరాసరి 25 కంటైనర్లు వెళితే.. వాటిలో పరిమితికి మించి సుమారు 20 వేల చదరపు అడుగుల స్లాబులను అక్రమంగా తరలిస్తున్నారు. అంటే నెలకు 6 లక్షల చదరపు అడుగులు అక్రమంగా తరలిపోతోంది. ఆ ప్రకారం నెలకు సుమారు రూ.50లక్షలు, ఏడాదికి రూ.6 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

అక్రమ రవాణా ఇలా...

కంటైనర్లలో గ్రానైట్ పలకలు రవాణా చేస్తుంటారు. ఒక్కో కంటైనర్‌లో 4,200 చదరపు అడుగులు అంటే 12 క్యూబిక్ మీటర్లు

మిగతా 6వ పేజీలో



ప్రకాశం, కర్నూలు జిల్లా జట్ల మధ్య జరుగుతున్నకబడ్డీ మ్యాచ్‌ను ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి తిలకిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, మాజీ ఎంపీ మురళీమోహన్

క్రీడాకారులుగా కష్టపడండి..

- దేశం పేరు నిలబెట్టే విధంగా విజయం సాధించండి
- కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్
- ఎస్ఎన్‌పాడులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
- హాజరైన మాజీ ఎంపీ మురళీమోహన్, ఎంపీ మాగుంట

సంతనూతలపాడు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): 'క్రీడాకారులుగా కష్టపడి ఆడండి. దేశం పేరు నిలబెట్టే స్థాయిలో విజయం సాధించేందుకు కృషిచేయండి. మిమ్మల్ని ప్రోత్సహించే బాధ్యత మాది. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, నేను అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాం' అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం రాత్రి సంతనూతలపాడులో సూదనగుంట కోటయ్యచౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు, మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తొలుత 25 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు జెండాలతో మార్చ్‌ఫాస్ట్ చేసి తమను తాము పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ సూదనగుంట కోటయ్యచౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్ఆర్ఐ డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్ తెలుగు జాతి కీర్తిని ఖండాంతరాలకు తీసుకువెళ్లారన్నారు. సాహిత్యం, సంస్కృతి, వివాహబంధాల ప్రాముఖ్యతను ప్రేమాక్షరాలతో ముడివేసిన కవిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఆయన్ను ప్రత్యక్షంగా చూశానన్నారు. అటువంటి వ్యక్తి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను సంతనూతలపాడుకు తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

సినీ నటుడు, మాజీ ఎంపీ మురళీమోహన్ మాట్లాడుతూ చిన్నప్పుడు తాను చెడుగుడు అంటూ ఆడేవారిమని, అదే ఇప్పుడు కబడ్డీ అయిందన్నారు. రాఘవేంద్రప్రసాద్ తనకు ఆత్మీయుడని, ఆయన గ్రామీణ క్రీడలను పోత్సహించడం మంచి పరిణామని తెలిపారు. ఇలాంటి పోటీలతో మంచి

మిగతా 6వ పేజీలో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మాగుంట, పక్కన ఎమ్మెల్యే దామచర్ల

నగర అభివృద్ధి కోసం సమష్టి కృషి చేయాలి

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల
- ఒక్కో డివిజన్‌లో రూ.కోటితో అభివృద్ధి పనులు
- కార్పొరేషన్ కౌన్సిల్‌లో పలు అంశాలపై చర్చ

6


మాట్లాడుతున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

క్రీడాకారులుగా కష్టపడండి

(5వ పేజీ తరువాయి)

క్రీడాకారులను తయారుచేసేందుకు అవకాశముందన్నారు. ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. అనంతరం కేంద్ర మంత్రి పెమ్మసాని, సినీనటుడు మురళీమోహన్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ప్రకాశం, కర్నూలు జట్ల మధ్య జరిగిన తొలి పోటీని ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి వీక్షించారు. పోటీలకు ముందు కేంద్ర మంత్రి పెమ్మసాని, సినీనటుడు మురళీమోహన్ సరదాగా క్రీడాకారుల ముందు తొడకొట్టి సందడి చేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్.విజయ్‌కుమార్, ఉగ్రనరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్పీ ఏఆర్.దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ ఆదిలక్ష్మి, రాష్ట్ర క్రీడల నిర్వాహకులు సూదనగుంట కృష్ణమూర్తి, మందాడి వెంకటేశ్వర్లు, ముప్పరాజుశ్రీనివాసరావు, పావులూరి నారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులొచ్చాయ్!

(5వ పేజీ తరువాయి)

నిధులను కూడా విద్యుత్ చార్జీలు, పారిశుధ్య కార్మికుల జీతాల పేరుతో వాడేసుకుంది. ఇంకోవైపు గ్రామాల్లో తమ పట్టును నిలుపుకొనేందుకు సర్పంచ్‌లు పలురకాల అభివృద్ధి పనులు చేసి డబ్బులు రాక అప్పులపాలయ్యారు. ఈనేపథ్యంలో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేసేందుకు శ్రీకారం చుట్టింది.

కూటమి ప్రభుత్వం వచ్చాక రెండోసారి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకు గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడో త్రైమాసిక ఆర్థిక సంఘం నిధులు మంజూరయ్యాయి. ఇప్పుడు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులు మంజూరు చేశారు. టైడ్ నిధులను ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, రహదారులు వంటి పనులకు ఖర్చుచేసే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. అయితే ఈ నిధులను నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే అన్‌టైడ్ నిధుల నుంచి పదిశాతం విద్యుత్ బకాయిలను కచ్చితంగా చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఎల్‌ఈడీ వీధి దీపాల నిర్వహణ, కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు, ఇతర సామగ్రి కొనుగోలు, ప్రభుత్వ పాఠశాలల భవనాల మరమ్మతులు, ఆట స్థలాల అభివృద్ధి పనులను చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

పాఠశాలల్లో పండుగ

(5వ పేజీ తరువాయి)

టీచర్ల సమావేశంలో పాల్గొన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం జడ్పీ బాలుర, బాలికల హైస్కూలులో సమావేశాలకు హాజరై మాట్లాడారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి గిద్దలూరులోని జడ్పీ హైస్కూలులో, వైపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ త్రిపురాంతకం జడ్పీ హైస్కూలులో పాల్గొన్నారు. టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ముండ్లమూరు మండలం శంకరాపురం హైస్కూలులో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎస్పీ ఏఆర్.దామోదర్ ఒంగోలులోని డీఆర్‌ఆర్‌ఎం హైస్కూలులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మార్కాపురం డీఎస్పీ నాగరాజు రాయవరం హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని ప్రాంతాల్లోనూ స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

గ్రానైట్ అక్రమ రవాణా గుట్టురట్టు

(5వ పేజీ తరువాయి)

తరలించేందుకు అనుమతులు తీసుకొని ప్రతి లారీలో అదనంగా సరుకును పంపడం పరిపాటైంది. అయితే నిబంధనల ప్రకారం 10శాతం అదనంగా ఉంటే ఎలాంటి జరిమానా వేయరు. బిల్లు ప్రకారం 4,200, అదనంగా 420 చదరపు అడుగుల వరకు అనుమతి ఇస్తారు. ఆపైన ఒక్క శాతం ఉన్నా మొత్తానికి జరిమానా విధించవచ్చు. అయితే కొందరు వే బిల్లులు తీసుకుని రాయల్టీ చెల్లించినా పరిమితికి మించి అక్రమంగా రవాణా చేస్తున్నారు.

రూ.9.40 లక్షల జరిమానా వసూలు

సంతనూతలపాడులో నిలిపిన కంటైనర్లకు రూ.9.40లక్షల జరిమానాను మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు వేశారని ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్ తెలిపారు. తాము నిలిపివేసిన కంటైనర్ల బిల్లులను పరిశీలన నిమిత్తం మైనింగ్ అధికారులకు పంపించామన్నారు.

చీమకుర్తిలో 11 కంటైనర్లు నిలిపివేత

చీమకుర్తిలో పోలీసులు శుక్రవారం రాత్రి 11 కంటైనర్ లారీలను నిలిపివేసి పరిశీలిస్తున్నారు. మైనింగ్ అధికారులు కంటైనర్లలో ఉన్న సరుకు కొలతలు తీశారు. బిల్లులో ఉన్న పరిమాణం కంటే అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వాటికీ జరిమానా విధిస్తున్నారు.


ఉపాధ్యాయులతో క్రీడాకారులు

క్రీడాపోటీల్లో త్రోవగుంట విద్యార్థుల ప్రతిభ


జాతీయ పోటీలకు ఎంపికైన ప్రవల్లిక

ఒంగోలు(రూరల్), డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగర పరిధిలోని త్రోవగుంట జడ్పీ హైస్కూలు విద్యార్థులు పలు క్రీడాపోటీల్లో సత్తా చాటారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో జరిగిన స్కూల్ గేమ్స్ అండర్-14 బేస్‌బాల్, సాఫ్ట్‌బాల్ పోటీల్లో టి.భావన, జి.హసీన, వాలీబాల్ పోటీలో కె.సెల్వరాజ్, అలాగే అండర్-17బాలికల విభాగంలో డి.ప్రవల్లిక, జి.హరిణి, యు.పూర్ణనక్షత్ర బహుమతులు సాధించారు. అండర్-17 బాలుర విభాగంలో బేస్‌బాల్ పోటీలో జి.గౌతమ్ రాణించారు. కాగా స్కూలులో పదో తరగతి చదువుతున్న డి.ప్రవల్లిక జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఢిల్లీలో ఈనెల 17నుంచి జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శనివారం హెచ్‌ఎం చల్లా బ్రహ్మయ్య మాట్లాడుతూ క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు ఉత్తమంగా రాణిస్తున్నారని అభినందించారు.

నగర అభివృద్ధి కోసం సమష్టి కృషి

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల
- ఒక్కో డివిజన్‌కు రూ.కోటితో అభివృద్ధి పనులు
- రెండు అంశాలు మినహా అన్నింటికీ ఆమోదం
- కార్పొరేషన్ కౌన్సిల్‌లో చర్చ


కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సమష్టి కృషితో ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఒంగోలు నగరపాలక సంస్థ పాలకవర్గం సమావేశం శనివారం స్థానిక కార్పొరేషన్ సమావేశ మందిరంలో మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగింది. ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే దామచర్ల ఎక్స్ అఫిషియో సభ్యులుగా, పలువురు టీడీపీ కూటమి, వైసీపీ కార్పొరేటర్లు హాజరయ్యారు. మొత్తం 36అంశాలను సాధారణ సమావేశంలో చర్చకు తీసుకురాగా అనంతరం నిర్వహించిన అత్యవసర సమావేశంలో మరో రెండు అంశాలను చర్చకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన పలు అభివృద్ధి పనులు నిధులు లేక, పనులు చేపట్టకపోవడంతో నిలిచిపోయిన పనులు రద్దు చేస్తూ తీర్మానం చేశారు. అలాగే కొత్తగా టెండర్లు పిలిచి వాటి ప్రాధాన్యత ప్రకారం పనులు చేయాలని తీర్మానించారు. ఇక గత ప్రభుత్వ హయాంలో చినమల్లేశ్వరపురం, చినఅగ్రహారం వద్ద పేదల ఇళ్ళ పట్టాల మంజూరుకు ముందస్తుగా చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు మంజూరుకు అజెండాలో పొందుపరిచారు. గత సమావేశంలో ఇదే అంశాన్ని వాయిదా వేయగా మరోసారి చర్చకు తీసుకువచ్చారు. ఆ అంశం కోర్టులో ఉన్నందున ప్రస్తుతానికి బిల్లులు చెల్లింపు విషయాన్ని వాయిదా వేయాలని టీడీపీ కార్పొరేటర్లు డిమాండ్ చేశారు. ఇదే అంశంపై ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ పేదల ఇళ్ళపట్టాల పేరుతో జరిగిన పనులపై విజిజిలెన్స్ విచారణ కోరుతామని తెలిపారు. అలాగే నగరంలో నీటి ట్యాంకర్ల బిల్లులు చెల్లించక పోవడంతో యజమానులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

అలాగే కార్పొరేషన్‌లో అసిస్టెంట్ కమిషనర్ పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాటిబండ్ల ఆంజనేయులను ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియామకం అంశాన్ని చర్చకు తీసుకురాగా డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు అభ్యంతరం తెలియజేశారు. అయితే పరిపాలన సౌలభ్యం కోసం నియామకం అవసరం ఉందని వెంకటరమణయ్య ఆమోదించారు. అలాగే నగరంలో ఇంటి పన్నులు మదింపు, కుదింపుల్లో ఇబ్బందులు ఉన్నాయన్న అంశం ప్రస్తావనకు రాగా, దానిని పరిశీలిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా షాదీఖానా అద్దె విషయమై రూ.4లక్షలు అత్యధికంగా ఉందని, దానిని తగ్గించాల్సిన అంశాన్ని టీడీపీ కార్పొరేటర్లు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అయితే అద్దె నిర్ణయించే వరకు అంశాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి మాట్లాడుతూ నగరంలో ప్రతిపాదించిన అభివృద్ధి పనులు కేటాయింపు అన్ని డివిజన్లకు సమానంగా ఉండాలని కోరారు. కొన్ని డివిజన్లలలోనే పనులు జరుగుతున్నాయని, మరికొన్ని చోట్ల ఇబ్బందులు ఉన్నాయంటూ పనుల్లో ప్రాధాన్యత జరగడం లేదని చెప్పారు. దాంతో ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు జరగాలని అధికారులను ఆదేశించారు. మొదటగా ఒక్కో డివిజన్‌కు రూ.కోటి చొప్పున పనులు ప్రతిపాదించాలని తెలిపారు. నగరంలో వార్డుకో వారం కార్యక్రమం జరుగుతుండగా, కార్యక్రమంలో అవసరమైన పనులు గుర్తించాలని సూచించారు. కార్పొరేషన్‌ను నూతన భవన నిర్మాణం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు దామచర్ల తెలిపారు. ఎంపీ మాగుంట మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం అవసరమైన నిధులు రాబడతానని వెల్లడించారు. ఇప్పటికే ఒంగోలు పరిధిలో విమానాశ్రయం తీసుకు వచ్చేందుకు చర్యలు మొదలైనట్లు తెలిపారు. అలాగే అగ్రహారం వైపు రైల్వే గేటు వద్ద అండర్ పాస్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఎంఈ చంద్రయ్య పాల్గొన్నారు.

నీడనిచ్చే వేదిక లేక.. వీధి కుక్కలను ఆపలేక!

- కొండపి గురుకులంలో పరిస్థితి ఇదీ
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలోనూ ఇబ్బందులు

కొండపి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కొండపిలోని గురుకులంలో నెలకొన్న సమస్యలు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం సందర్భంగా మరోసారి బహిర్గతమయ్యాయి. ఇక్కడ చిన్నపాటి సమావేశం నిర్వహించుకునేందుకు వేదిక కరువైంది. మరోవైపు వీధి కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. గురుకులంలో దాదాపు 400 మందికిపైగా బాలికలు ఉన్నారు. శనివారం సమావేశానికి వారి తల్లిదండ్రులను ఆహ్వానించారు. నీడనిచ్చే వేదిక లేకపోవడంతో వారి కోసం టెంట్లు ఏర్పాటు చేశారు. అవి సరిపోకపోవడంతో పలువురు అధికారులు, తల్లిదండ్రులు ఎండలోనే కూర్చొని అవస్థ పడ్డారు. ఒక సమయంలో మంత్రి స్వయంగా అధికారులను, తల్లులను నీడలోకి జరిగి కూర్చోవాలని సూచించారు. స్కూల్‌లో పలు కార్యక్రమాలు పదేపదే నిర్వహించే అవకాశం ఉన్నందున నీడనిచ్చే శాశ్వత వేదిక ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా నెల క్రితం గురుకుల పాఠశాలను మంత్రి స్వామి ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో స్కూల్‌లోకి కుక్కలు వస్తున్నాయని, భయంగా ఉందని విద్యార్థులు తెలిపారు. దీంతో ప్రిన్సిపాల్‌పై మంత్రి సీరియస్ అయ్యారు. కుక్కలు లోపలికి రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే శనివారం మెగా సమావేశానికి మంత్రి, కలెక్టర్.. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తుండగా విద్యార్థుల మధ్యలో నుంచి వేదిక వరకూ వీధి కుక్క తిరగడం ఆశ్చర్యం కలిగించింది.


మంత్రి, కలెక్టర్, అధికారులు జ్యోతి ప్రజ్వలన చేస్తుండగా వెళ్తున్న కుక్క

అదానీ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి



ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రజలపై భారాలు మోపే అదానీ విద్యుత్ ఒప్పందాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెంటనే రద్దు చేయాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీవీ.సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం ఒంగోలులోని మల్లయ్యలింగం భవన్‌లో సీపీఐ, ఇతర వామపక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్.వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ కాలంలో అప్పటి సీఎం జగన్మోహన్‌రెడ్డి ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై ఏడు సార్లు భారం మోపారని విమర్శించారు. ఈ విషయాన్ని నాడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రజలపై బాదుడే బాదుడు అంటూ ప్రభుత్వ తీరును ఎండగట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు సీఎం అయ్యాక విద్యుత్ బాదుడును కొనసాగిస్తున్నారని ఆరోపించారు. అదానీ సంస్థ సౌర విద్యుత్ ఒప్పందం పేరుతో దేశంలో రూ.2,200కోట్లు లంచాలు ఇచ్చిందని, అందులో భాగంగా నాటి సీఎం జగన్‌కు రూ.750 కోట్లు లంచం ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు అక్కడి కోర్టులో దావాలు చేశాయని పేర్కొన్నారు. అందువల్ల చంద్రబాబు ప్రజలకు అదనపు విద్యుత్ భారాలు పడే సెకీ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో తాము భాగస్వాములవుతామని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తుల కోసం పనిచేస్తున్నాయే తప్ప ప్రజల కోసం కాదన్నారు. కార్యక్రమంలో నాయకులు జి.రమేష్, ఎస్.లలితకుమారి, చుండూరి రంగారావు, చావలి సుధాకరరావు, కె.వీరారెడ్డి, వడ్డే హనుమారెడ్డి, శ్రీరామ్ శ్రీనివాసరావు, సలార్, మోహన్, కోటేశ్వరరావు, దాసరి సుందరం, ఎం.విజయ, ఆర్.లక్ష్మి, పెండ్యాల హనుమంతరావు, నల్లూరి మురళి, గద్దల బాలకోటయ్య, ప్రభాకర్, రవి, లెనిన్, ఎం.అంజయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


దెబ్బతిన్న అమ్మనబ్రోలు రోడ్డు

అధ్వానంగా అమ్మనబ్రోలు రోడ్డు

- గుంతలమయంగా మారిన వైనం
- ఇబ్బందిపడుతున్న వాహనదారులు

నాగులుప్పలపాడు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పటి పాలకులు రోడ్ల అభివృద్ధిపై శ్రద్ధ చూపలేదు. దీంతో మండల పరిధిలోని పలు రోడ్లు ఇప్పటికీ గుంతలమయంగా మారి ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. చీర్వానుప్పలపాడు నుంచి అమ్మనబ్రోలు వెళ్లే రోడ్డు సుమారు 4 కిలోమీటర్ల తారురోడ్డు ఛిద్రమై గుంతలమయంగా మారింది. కనపర్తి, వినోదరాయునిపాలెం, చింతాయిగారిపాలెం, దేవరంపాడు, అమ్మనబ్రోలు తదితర గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రం ఒంగోలుకు వెళ్లాలంటే తక్కువ దూర ప్రయాణం కలిగిన చీర్వానుప్పలపాడు రోడ్డును ఉపయోగిస్తుంటారు. దాంతో పాటు అమ్మనబ్రోలులో రిజిస్ట్రార్ కార్యాలయం, జడ్పీ హైస్కూలు, బ్యాంక్ ఉండటంతో ప్రతి నిత్యం ఆ రోడ్డులో పాఠశాలల బస్సులు, విద్యార్థులు వెళ్లే ఆటోలు, పలు గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. గతంలో ఆర్టీసీ బస్సు ఒంగోలు నుంచి చదలవాడ, చీర్వానుప్పలపాడు, అమ్మనబ్రోలు మీదుగా చింతాయిగారిపాలెంకు నడిచేది. ఆ బస్సు సౌకర్యంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు, సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగంగా ఉంది. రోడ్డు దెబ్బతినడంతో ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసు కూడా నిలిపివేశారు. దాంతో అమ్మనబ్రోలులోని ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పాటుగా ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో రోడ్డు గుంతల్లో నీరు నిలిచి వాహనదారులు ప్రమాదాల బారిన పడిన సంఘటనలు అనేకం. ఆటోలకు సైతం అదే పరిస్థితి ఎదురవుతుంది. సంబంధిత అధికారులు స్పందించి చీర్వానుప్పలపాడు-అమ్మనబ్రోలు వరకు రోడ్డు పునరుద్ధరించి వెతలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

మిర్చి రైతుకు ధరాఘాతం

- దగా చేస్తున్న వ్యాపారులు
- ముందస్తు పెట్టుబడులతో కట్టడి
- నష్టపోతున్న అన్నదాతలు


మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన మిర్చి బస్తాలు

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): పచ్చి మిర్చి రైతులు ఏటా దగా పడుతూనే ఉన్నారు. పెట్టుబడుల కోసం వారు స్థానికంగా ఉండే ఎరువుల దుకాణల వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వారు అడిగిన ధరలకే ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో అత్యధిక శాతం చిన్న, సన్నకారు రైతులు కావటంతో పెట్టుబడులు కోసం స్థానిక వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దిగుబడులు వచ్చిన తరువాత పచ్చిమిర్చి స్థానిక వ్యాపారులకే విక్రయించే ఒప్పందంతో రైతులకు ముందస్తు పెట్టుబడులు పెడుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న వ్యాపారులు ధరలను ఇష్టానుసారం తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.

బయట మార్కెట్‌లో ఉన్న ధరలను పరిగణనలోకి తీసుకోకుండా స్థానిక వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలను మరింత తగ్గిస్తున్నారు. బయట వ్యాపారులను రాకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కష్టించి పండించిన పచ్చి మిర్చి దళారులు అడిగిన ధరకే ఇవ్వక తప్పని పరిస్థితి. ఒక్కో క్వింటాకు మూడు నుంచి నాలుగు వేల రూపాయల వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలో పచ్చి మిర్చి సాగు చేసే రైతులు ఏటా ఆందోళన చేయడం మామూలైంది. అయినప్పటికీ వ్యాపారులు, దళారులలో మార్పు మాత్రం రావటం లేదు. ధరలు తగ్గిస్తుండటంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కూడా కొమ్మాలపాడులో రైతులు నామ్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. తాము తీవ్రంగా నష్టపోతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి స్పందన ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌యార్డు ఆధ్వర్యంలో పచ్చి మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అదే సమయంలో దళారులు ఇష్టానుసారం ధరలు తగ్గించకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, సాగు పెట్టుబడులకు బ్యాంక్‌లు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

సందిరెడ్డికి సేవారత్న పురస్కారం

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సామాజికవేత్తల దినోత్సవం సందర్భంగా పాన్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని హోటల్ ఐలాపురంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అద్దంకికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటీసీ, టీడీపీ నేత సందిరెడ్డి శ్రీనివాసరావుకు సేవారత్న పురస్కారం అందజేసి సత్కరించారు. ఉభయతెలుగురాష్ట్రాల నుంచి 20 మంది సామాజిక వేత్తలకు సేవారత్న పురస్కారాలు అందజేయగా అందులో అద్దంకికి చెందిన సందిరెడ్డి శ్రీనివాసరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చప్పిడి రాజశేఖర్, వెన్నం శ్రావణి, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్ పాల్గొన్నారు.

వైభవంగా వల్లీ సుబ్రహ్మణ్య కల్యాణం


ఉప్పుగుండూరులో

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సుబ్రహ్మణ్య షష్ఠి సందర్భంగా శనివారం రాత్రి ఒంగోలు నగరం సీతారాంపురంలోని శ్రీ వరాల నాగేంద్రస్వామి దేవస్థానంలో ఏర్పాటుచేసిన వల్లీ దేవసేనా సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలకు వివిధ రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. అనంతరం కల్యాణ క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. దేవస్థాన అధ్యక్షులు ముదివర్తి రాఘవరావు, వంశపారంపర్య ధర్మకర్త పెళ్లూరి ప్రసాద్, వంకాయలపాటి సాయికృష్ణ పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో..

నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరులోని ఊర చెరువులో వెలిసిన శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి వారి కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. టీడీపీ బీసీసెల్ నాయకుడు కుంచాల నాగరాజు ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి అభిషేకాలను నిర్వహించారు. ఉభయదాతలుగా బీమా మోహనరావు, ఫణికుమార్ వ్యవహరించారు. అనంతరం శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వరస్వామి వార్ల కల్యాణ క్రతువును అర్చకులు రాఘవరావు, రంగాచార్యులు, శ్రీనివాసాచార్యులు వేద మంత్రోచ్చరణలతో అశేష భక్త జనం మధ్య వైభవంగా నిర్వహించారు. అన్నసంతర్పణ చేశారు. సాయంత్రం స్వామి వార్ల గ్రామోత్సవం జరిగింది. కార్యక్రమంలో ఈవో రామకృష్ణారావు, ఎంపీటీసీ మున్నంగి వెంకటరావు, కనగాల శ్రీను, మోటుమర్రి నాగేశ్వరరావు, బెల్లం శ్రీనివాసరావు, విశ్రాంత వైద్యులు సత్యనారాయణ పాల్గొన్నారు.

పి.గుడిపాడులో..

సంతనూతలపాడు: మండలంలో పి.గుడిపాడులో శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం శనివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసారు. సంతనూతలపాడులోని శ్రీనాగేంద్రస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు ఎ.సాయిశర్మ అభిషేకాలు నిర్వహించారు.


శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి


ఒంగోలులో కల్యాణంలో పాల్గొన్న దంపతులు


ఎన్‌ఎస్‌పాడు నాగేంద్రస్వామి ఆలయంలో విశేష అలంకరణ


పచ్చని పైరుపై హిమం సోయగాలు


రహదారిని కప్పేస్తున్న మంచు తెరలు



గిద్దలూరు రైల్వేస్టేషన్‌లో మంచు దుప్పటి

చలి పులి వణికిస్తోంది. వేకువజాము నుంచే జిల్లాను మంచు దుప్పటి కప్పేస్తోంది. శనివారం ఒంగోలు నగరమంతా మంచు తెరలు కమ్ముకున్నాయి. ఉదయం ఏడుగంటలు దాటినా పొగమంచు తొలగిపోలేదు. ఎత్తయిన ప్రదేశాల నుంచి వీక్షిస్తే నగర అందాలు మరింత మురిపించాయి. ఆ తర్వాత సూర్య కిరణాలు నెమ్మదిగా మంచు తెరలను చీల్చుకుంటూ రావడంతో ఆ దృశ్యాలు మరింత అందంగా కనిపించాయి. జాతీయ రహదారులపై వాహనదారులు మంచులో ఎదురుగా వచ్చే వాహనాన్ని గుర్తించేలోపు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రజలు పొగ మంచు నుంచి ఎదురయ్యే ప్రమాదల పట్ల జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

- ఒంగోలు కార్పొరేషన్, ఆంధ్రజ్యోతి


బల్లికురవలో గ్రానైట్-ఫ్యాక్టరీల వద్ద వ్యర్థ రాళ్లను పాతుడు రాళ్లు కొడుతున్న కూలీలు


గ్రామాలకు తరలిస్తున్న కూలీలు

పాతుడు రాళ్లకు బల్లికురవ మండలం కేరాఫ్‌గా మారింది. దీనితోపాటు సమీప మండలాలైన మార్టూరు, సంతమాగులూరు ప్రాంతాల్లోనూ గ్రానైట్ ఫ్యాక్టరీలు అధికంగా ఉండటంతో రాళ్లు విరివిగా లభ్యమవుతున్నాయి. రోజువారీ కూలీలకు ఉపాధి దొరుకుతోంది. పొలాలకు, వెంచర్లకు, స్థలాలకు కంచె వేయడానికి ఇవి ఉపయోగపడుతున్నాయి. అందువల్లే ఈ రాళ్లకు మంచి డిమాండ్ ఉంది. తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు కూడా ఇక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి.

పాతుడు రాళ్లు కేరాఫ్ బల్లికురవ

- గ్రానైట్ ఫ్యాక్టరీల వద్దపనికిరాని రాళ్లను పాతుడు రాళ్లగా మలుస్తున్న కూలీలు
- పొలాలకు, వెంచర్లకు వినియోగం
- రోజుకు 3 లారీల లోడు విక్రయం
- తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు తరలింపు
- నిత్యం 500 మందికి ఉపాధి

బల్లికురవ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఫ్యాక్టరీల వద్ద పాలిషింగ్‌కు పనికిరాని బండ రాళ్లను సన్నటి ముక్క రాళ్లగా విడగొడుతున్నారు. ప్రతిరోజూ సరాసరిన ఒక్కో కూలి నాలుగు నుంచి అయిదు రాళ్ల వరకు తయారు చేస్తున్నారు. రోజువారీగా కూలి రూ.500కు తగ్గకుండా వస్తుందని వారు తెలిపారు. బల్లికురవ, మార్టురు, సంతమాగులూరు మండలాల పరిధిలో సుమారు అయిదు వందల గ్రానైట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. వీటిల్లో రోజూ పనికిరాని వ్యర్థ రాయి వస్తుంటుంది. ఈ రాయిని ముక్కలుగా చేసి పొలాలకు రక్షణకు ఏర్పాటు చేసే పాతుడు రాయిగా కూలీలు తయారు చేస్తున్నారు. ఆరు అడుగుల సైజు ఉండే రాయి రూ.150కు అమ్ముతున్నారు. కూలీలకు కూడా రోజు వారీ కూలి గిట్టుబాటు అవుతుంది. వల్లాపల్లి, నాగరాజుపల్లి, మార్టురు, చిమ్మిరిబండ, ఏల్చూరు, పల్నాడు జిల్లా తురకపాలెం తదితర గ్రామాలకు చెందిన 500 మంది కూలీలు ఈ రాళ్ల కొడుతూ జీవనం సాగిస్తున్నారు. కొందరు వ్యాపారులు అయితే రాళ్లను కూలీల వద్ద కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేస్తున్నారు. రోజూ అయిదు లారీల్లో ఈ రాళ్ల మన రాష్ట్రంలోని పలు జిల్లాలకు, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు తరలి వెళుతున్నాయి. భూమి


గ్రానైట్ ఫ్యాక్టరీలో పనికి రాకుండా వదిలేసిన వ్యర్థ రాయి

అమ్మకాల వెంచర్ వేసేవారు కూడా చుట్టూ రాళ్లను పాతేందుకు అర్డర్‌లు ఇచ్చి మరీ వీటిని తీసుకువెళుతున్నారు. కూలీలకు ఉపాధి దొరకటంతో పాటు రైతులకు పాతుడు రాళ్ల ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులు తమకు అడ్డు లేకుండా వ్యర్థ రాయి పోతుందని అందుకే కూలీలకు ఇస్తున్నామని తెలిపారు.

వ్యర్థ రాళ్లే మాకు కూడు పెడుతున్నాయి



తాము మెదటి నుంచి మెటల్ క్వారీల్లో రాళ్ల కొట్టి జీవనం చేయటమే అలవాటు. క్రమేణా క్వారీల్లో పనులు మందగించాయి. గ్రానైట్ ఫ్యాక్టరీల్లో వ్యర్థ రాళ్లే ఇప్పుడు మాకు కూడు పెడుతున్నాయి. మాకు వేరే పనులు చేయటం చేతకాదు. రోజూ సరాసరిన అయిదు రాళ్ల తయారు చేస్తాను. ఆరు అడుగుల రాళ్ల ఆరు కొడితే రూ.900 వస్తాయి.

- షేక్ దరియావలి, వల్లాపల్లి


డ్రోన్‌తో పొగతోటకు పిచికారీ చేస్తున్న పైలెట్ జస్నీబాబు, (ఇన్‌సెట్‌లో) డ్రోన్ పిచికారి

పిచికారీలో డ్రోన్

- సాగులో అక్కరకు వస్తున్న ఆధునిక సాంకేతికత
- భారీ వర్షాలతో పొగతోటల్లో డ్రోన్‌తో పిచికారీ చేస్తున్నరైతులు

కొండపి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆపత్కాలంలో డ్రోన్‌ల ద్వారా పురుగు మందుల పిచికారీ రైతులకు ఎంతో ఉపకరిస్తోంది. భారీ వర్షాలతో మరో వారం రోజులు పొగాకు, శనగ, ఇతర చేలల్లోకి రైతులు గాని, కూలీలు గాని దిగలేని పరిస్థితి నెలకొంది. ఈ స్థితిలో పంటలపై పురుగు ఉధృతి పెరుగుతోంది. డ్రోన్‌ల ద్వారా పురుగు మందుల పిచికారీ ఎంతగానో ఉపయోగపడుతోంది. రోజుకు 20 నుంచి 40 ఎకరాల వరకు డ్రోన్‌ల ద్వారా రైతులు పురుగుమందులు పిచికారీ చేసుకుంటున్నారు. రైతులకు ఉపయోగకరంగా కోరమాండల్ కంపెనీతోపాటు, ఐటీసీ కంపెనీ కూడా సేవలు అందిస్తోంది. ఎకరానికి అయ్యే ఖర్చులో కొంత సబ్సిడీని ఈ కంపెనీలు భరిస్తున్నాయి. కొండపి ప్రాంతంలో గడచిన వారం రోజులుగా డ్రోన్ సేవలు అందిస్తున్నాయి.

డ్రోన్‌ల ద్వారా మెరుగైన సేవలు...

రైతులకు డ్రోన్‌ల ద్వారా మెరుగైన సేవలు అందిస్తున్నామని డ్రోన్ పైలెట్ జస్నీబాబు తెలిపారు. ఎకరాకు కేవలం 10 నుంచి 11 లీటర్ల నీటితో 6 నుంచి 7 నిమిషాల్లో పురుగుమందు పిచికారీ చేయొచ్చని చెప్పారు. రైతులు తమ పొలం హద్దులు చూపిస్తే ఫోన్ ద్వారా బౌండరీ ఫిక్స్‌చేసి మందును ఆ రైతు చేలోనే పిచికారీ చేయవచ్చన్నారు. ఎకరం పొగాకుకి రైతు రూ.350 చెల్లించాల్సి ఉంటుందని, మరో రూ.150 ఐటీసీ చెల్లిస్తుందని తెలిపారు. డ్రోన్ సేవలు అవసరమైన రైతులు తన ఫోన్ నంబరు 94926 30374ను సంప్రదించొచ్చని చెప్పారు.

డ్రోన్లతో పురుగు ఉధృతి అదుపులో



నేను 20 ఎకరాలు పొగాకు వేశాను. వర్షంతో చేలల్లోకి దిగే పరిస్థితి లేదు. వారం రోజులు ఆగితే పురుగు పెరిగిపోయి పంట నాశనం అవుతుంది. రకరకాల పురుగులు ఆకులను నాశనం చేసే పరిస్థితి ఉంది. దీంతో డ్రోన్ ద్వారా ఒక్క రోజులో మొత్తం పంటకు మందు కొట్టించాను. మందు పిచికారీ చేసే కూలీలకు ఎకరానికి కనీసం రూ.500 ఇవ్వాలి. ఇద్దరు కలిసి రోజుకు రెండు ఎకరాలు మాత్రమే మందు పిచికారీ చేస్తారు. బురదలో మనుషులు తిరిగితే మొక్కలు కూడా దెబ్బతింటాయి. డ్రోన్ ద్వారా పిచికారీ చేయడంతో మందు మొక్కపై భాగంలో, ఆకు మధ్యలో పడుతోంది. పురుగుల నివారణ బాగుంది. రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంది.

- వాకా వెంకట్రామిరెడ్డి, పొగాకు రైతు, కె.ఉప్పలపాడు







హోరాహోరీగా కబడ్డీ

- పోటీల్లో తొలిరోజు విజేతలు వీరే..

సంతనూతలపాడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): సంతనూతలపాడులో స్థానిక జెడ్పీహైస్కూల్లో క్రీడామైదానంలో ఫ్లడ్‌లైట్ల వెలుతురులో శనివారం రాత్రి జరిగిన 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు, మహిళల కబడ్డీ చాంపియన్ షిప్ పోటీల్లో మొదటిరోజు విజేతల వివరాలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్రా భాస్కరరావు తెలిపారు. మొదటి రోజు మ్యాచ్‌లో పురుషుల విభాగంలో కర్నూల్ జిల్లా క్రీడాకారులతో ప్రకాశం జిల్లా క్రీడాకారులు తలపడగా 24 పాయింట్లతో ప్రకాశం, నెల్లూరు జిల్లాతో చిత్తూరు జిల్లా తలపడగా 4 పాయింట్లతో నెల్లూరు, గుంటూరు జిల్లాతో కడప జిల్లా తలపడగా 16 పాయింట్లతో గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాతో అనంతపురం జిల్లా తలపడగా 24 పాయింట్లతో పశ్చిమగోదావరి జిల్లా విజేతలుగా నిలిచారు.

మహిళల విభాగంలో కృష్ణాజిల్లాతో కడప జిల్లా తలపడగా 35 పాయింట్లతో కృష్ణాజిల్లా, ప్రకాశం జిల్లాతో పశ్చిమగోదావరి జిల్లా తలపడగా 8 పాయింట్లతో పశ్చిమగోదావరి క్రీడాకారులు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ యలమంచిలి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అర్జున్‌రావు, ట్రెజరర్ సుబ్బరాజు, ఆయా జిల్లాల అసోసియేషన్ సెక్రటరీలు, టెక్నికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.





కొడుకు మోసం.. తల్లి పోరాటం

- భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకున్నాడని ఆరోపణ
- న్యాయం చేయాలని డిమాండ్



ఈ చిత్రంలో ఉన్న వృద్ధురాలు మద్దిపూడి మండలం రావిళ్లవారిపాలెంనకు చెందిన పాలెపు రాగమ్మ. వయసు 90 సంవత్సరాలు. ఉన్న ఆస్తిని కుమారులు ముగ్గురికీ పంచి ఇచ్చింది. భుక్తి కోసం తన పేరుతో 43 సెంట్ల భూమిని ఉంచుకుంది. కాటికి కాలుచాపిన వయసులో ఉన్న ఆమెను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కొడుకుల్లో ఒకరు మోసం చేశాడు. ఆమె భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకొని కాజేశాడు. దీంతో కడుపు మండిన ఆ వృద్ధురాలు జువ్విగుంట సచివాలయం వద్ద శనివారం నిరసనకు దిగింది. తనకు న్యాయం చేసే వరకూ కదిలేది లేదని భీష్మించింది. ఆమె కథనం మేరకు..

రాగమ్మ భర్త 40 ఏళ్ల క్రితమే చనిపోయాడు. ముగ్గురు కుమారులు ఉండగా వారికి ఆస్తిని పంచి ఇచ్చింది. 43 సెంట్లను తన పేరుతో ఉంచుకుంది. పెద్ద కుమారుడు రమణయ్య గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆమె పేరుతో ఉన్న 43 సెంట్ల భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయించుకొన్నాడు. అనంతరం అతని కొడుకు తిరుపతిరావుకు రిజిస్టర్ చేశాడు. న్యాయం చేయాలని రాగమ్మ రెవెన్యూ అధికారులు, పోలీసులకు మొరపెట్టుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో శనివారం జువ్విగుంట సచివాలయం ఎదుట టెంట్ వేసుకొని నిరసనకు దిగింది. సచివాలయ సిబ్బంది సర్దిచెప్పి పంపేందుకు ప్రయత్నించినప్పటికీ ఆమె ససేమిరా అంది. న్యాయం చేసే వరకు ఆందోళన విరమించేది లేదని స్పష్టం చేసింది. భూమి లేకపోవడంతో తాను అడుక్కొని తినాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయింది. కార్యాలయం పని వేళలు ముగియడంతో సిబ్బంది తాళాలు వేసుకొని వెళ్లిపోయారు. అయినప్పటికీ ఆమె రాత్రి వరకూ నిరసన కొనసాగించి ఆతర్వాత ఇంటికి వెళ్లిపోయింది.

- మద్దిపూడి, ఆంధ్రజ్యోతి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.

జన్మదిన శుభాకాంక్షలు | వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు | లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మెదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.

ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్ర॥ 9985411484

AJ ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

HOME LOANS

ఒంగోలు పరిసర ప్రాంతాలలో హోటల్స్, బిల్డింగ్‌లకు, లాడ్జిలకు, స్కూల్, కాలేజీ, కమర్షియల్ కాంప్లెక్స్ షాపులకు, ఖాళీ స్థలాల మీద బ్యాంకు ద్వారా అతిస్వల్పవడ్డీకి లోన్స్ సదుపాయం కలదు. సంప్ర॥ సెల్: 9502466253, 9246460762.

AJO-200339

WANTED

Situation vacant - Receptionist : Degree with good Spoken English & Experience (Male/Female), Pharmacist with billing Exp, Maintenance supervisor Con : 9491666047, 9948548180.

AJO

HOUSE FOR SALE

ఒంగోలు కర్నూలు రోడ్డు మహాలక్ష్మీ కళ్యాణ మండపం ఎదురు రోడ్‌లో శ్రీ కృష్ణనగర్‌లో దక్షిణం ఫేస్ 2019లో నిర్మించిన 20 గదుల పార్కింగ్ వసతిగల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9703998899, 7569476242

AJO-200347

WANTED

NV జ్యూయలరీస్, ఒంగోలులో పనిచేయుటకు అనుభవం గల యువతీ యువకులు కావలెను. ఆసక్తి గల వారు వివరాలకు సంప్ర॥ 99302 45678

AJO-200174

PLOT FOR SALE

ఒంగోలుకు అతి దగ్గరలో ఇల్లు కట్టుకునే వారికి ప్లాట్లు కలవు. ప్లాటు కేవలం రూ.6,00,000/- మరియు 10,00,000/- లక్షలకు మాత్రమే కలవు సంప్ర॥ 7729858191

AJO-200342

HOUSING LOANS

హౌసింగ్ లోన్, మార్టిగేజ్ లోన్స్, బిజినెస్, టేకోవర్, రేకులషెడ్లు, పర్సనల్, సింగిల్ డాక్యుమెంట్స్ పై లోన్స్ Individual CIBIL & Company CMR Rank Improvement care & CRISIL Rating Improvement, R.R అసోసియేట్స్ లోన్స్ & కన్సల్టెన్సీ, ఒంగోలు. సెల్ : 94912 95153, 94408 73153

AJO-210946

PLOT FOR SALE

ఒంగోలు, కర్నూలు రోడ్ ఫేస్, పాల కేంద్రం దగ్గర దక్షిణ ముఖం, 42 గదుల ఖాళీ స్థలం అమ్మకమునకు కలదు. వెంటనే సంప్ర॥ 9491666047, 9948548180.

AJO

WANTED

Looking for 1-4 yrs Sales and Marketing Experience Profiles in Paints Industry. Working across AP & TS, VG Paintings Industry Contact : 9494998833.

AJL-229319

PLOT FOR SALE

చీరాల - ఉడ్ నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. ☏ 98489 11566

AJB -194375

HOUSE FOR SALE

కొండపి (మం), కె.ఉప్పలపాడు గ్రామంలోని 6 సెంట్లలో కన్‌స్ట్రక్షన్ జరిగిన డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. Price : కోటి 10 లక్షలు, నెగోషబుల్ కలదు, సెల్: 99590 53803.

AJO-190384

రియల్ ఎస్టేట్

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా, మరెక్కడైన ఆ॥కొ॥ జనచైతన్య మా ప్రత్యేకత. సంప్ర॥ 73823 96677.

AJG-45

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు,చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

పాఠశాలల్లో సమస్యలన్నీ పరిష్కరిస్తాం : మంత్రి స్వామి ● సింగరాయకొండలో జరిగిన సమావేశంలో కలెక్టర్ అన్సారియాతో కలిసి పాల్గొన్న మంత్రి

ఉత్సాహంగా పేరెంట్స్- టీచర్స్ సమావేశాలు ● ఒంగోలులో ఎంపీ మాగుంట, కొత్తపట్నంలో ఎమ్మెల్యే దామచర్ల, అమ్మనబ్రోలులో ఎమ్మెల్యే బీఎన్ హాజరు



సింగరాయకొండలో ప్రోగ్రెస్‌కార్డును పరిశీలిస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా



చిర్రికూరపాడులో మాట్లాడుతున్న మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

సింగరాయకొండ, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నడూ లేనివిధంగా విద్యార్థుల తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఒకే వేదికపై తీసుకొచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పాల్గొన్నారు. తొలుత తరగతి గదులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపునకు ప్రభుత్వం కృషిచేస్తున్నదని తెలిపారు. హైస్కూల్‌కు క్రీడా స్థలాన్ని కేటాయించడానికి కృషి చేస్తానని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో విలీనం పేరుతో సుందర్‌నగర్‌లోని పాఠశాలను మూసివేసి గిరిజన విద్యార్థులకు విద్యను దూరం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాగానే చొరవ తీసుకొని పాఠశాలను పునఃప్రారంభించామని తెలిపారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మెగా పేరెంట్స్, టీచర్స్ ఆత్మీయ సమావేశం ద్వారా ప్రభుత్వం దృష్టికి వచ్చిన అంశాలన్నింటినీ పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం సుందర్ నగర్‌లోని పాఠశాలను మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా పరిశీలించారు. కార్యక్రమంలో డీఈవో కిరణ్‌కుమార్, తహసీల్దార్ రవి, ఎంపీడీవో జయమణి, హెచ్‌ఎం మహాలక్ష్మి పాల్గొన్నారు,

విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తాం

కొండపి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను కల్పిస్తామని మంత్రి స్వామి తెలిపారు. స్థానిక డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా బంగారు బాల్యం పాటకు విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించారు. సమావేశంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, సాంఘిక సంక్షేమశాఖ జిల్లా అధికారి లక్ష్మానాయక్, గురుకులాల డీసీఎస్ జయ, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో పద్మజ, సీఐ సోమశేఖర్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

జరుగుమల్లిలో..

జరుగుమల్లి: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. మండలంలోని చిర్రికూరపాడు జడ్పీ స్కూల్‌లో శనివారం నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు పోకూరి రవీంద్రబాబు, నాయకులు గుండపనేని వెంకటేశ్వర్లు, చదలవాడ బ్రహ్మేంద్రం, కొమ్మాలపాటి కృష్ణ, రావి నాగేశ్వరరావు, ఎంఈవో జీలా శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నలదల రామారావు, విద్యా కమిటీ చైర్మన్ కె.ప్రభావతి, వైస్ చైర్మన్ లాబాను పాల్గొన్నారు. కామేపల్లిలోని జడ్పీ స్కూల్‌లో తల్లులకు ముగ్గులు, పురుషులకు తాడు లాగుడు పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం ఎల్.అనూరాధ, ఎంఈవో నాగేంద్రవదన్, నాయకులు పోటు శ్రీనివాసమురళి (పెదబాబు), మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ పూర్ణచంద్రరావు, మెడికల్ ఆఫీసర్ రేష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆలకూరపాడులో..

టంగుటూరు: మండలంలోని ఆలకూరపాడు జడ్పీ హైస్కూలులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. తొలుత విద్యార్థులంతా తల్లిదండ్రులకు బ్యాండు మేళంతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 1989-90 బ్యాచ్‌కి చెందిన పూర్వవిద్యార్థులు పాఠశాల ఉన్నతికి రూ.



బ్యాండు మేళాలతో తల్లిదండ్రులను ఆహ్వానిస్తున్న విద్యార్థులు

లక్ష హెచ్‌ఎం వెంకటేశ్వర్లుకు అందించారు. ఆలకూరపాడుకే చెందిన పూర్వ విద్యార్థిని పమిడి ప్రవల్లిక మరో లక్ష ఇచ్చారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పున్నయ్యచౌదరి, ఎంఈవో చెంచుపున్నయ్య, ఎస్సై నాగమల్లేశ్వరరావు, విద్యాదాతలు ఆలం రామారావు, బడుగు వేణు పాల్గొన్నారు. మండలంలోని ఎం.నిడమలూరు క్రిస్టియన్‌పాలెంలో జరిగిన సమావేశంలో టీడీపీ గ్రామ అధ్యక్షుడు కాకుమాని శ్రీకాంత్ హాజరయ్యారు. ఎం.నిడమలూరు పాఠశాలలో జరిగిన సమావేశంలో విద్యాకమిటీ చైర్మన్ సురేష్, శ్రీకాంత్, హెచ్‌ఎం కళ్యాణి పాల్గొన్నారు.

మర్రిపూడిలో..

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో జగదీష్, సర్పంచ్ కదిరి భాస్కర్, ఎస్ఎంసీ చైర్మన్ ఉప్పు సాయిబాబు, మాజీ సర్పంచ్ మర్రిపూడి శ్రీనివాసులు, టీడీపీ నాయకులు యర్రమోతు శ్రీనివాసులు, గురిజాల రాజేష్, చేరెడ్డి నర్సారెడ్డి, తుళ్ళూరి నరసింహారావ్, గొంటు హనుమారెడ్డి, కొణిదెన మోహన్‌రావ్, సారెడ్డి యోగిరెడ్డి, బోయపాటి కృష్ణారెడ్డి, రమణారెడ్డి, బీఎల్ఎన్ శాస్త్రి పాల్గొన్నారు. కాకర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో బీడి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ఈవీ రంగయ్య పాల్గొన్నారు. అన్ని పాఠశాలల్లో సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే బీఎన్

నాగులుప్పలపాడు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల ద్వారానే నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. అమ్మనబ్రోలు జడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం సత్యవతి అధ్యక్షతన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీఎన్ మాట్లాడుతూ త్వరలోనే అమ్మనబ్రోలులో బాలికల వసతిగృహాన్ని ఏర్పాటు చేసేలా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.ప్రవీణ్‌కుమార్, ఎంఈవో టి.రవి, మాజీ జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు, మాజీ ఎంపీపీ ముప్పవరపు వీరయ్యచౌదరి, విద్యాకమిటీ చైర్మన్ శ్రీవల్లి, పీడీ కృష్ణయ్య పాల్గొన్నారు. ఇక నాగులుప్పలపాడులో జరిగిన సమావేశంలో జేడీఏ జేబీ రాణి, రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు, ఎస్ఐ బి.శ్రీకాంత్ పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ స్కూళ్లలో మెగా ఆత్మీయ సమావేశాలను పండుగ వాతావరణంలో జరిగాయి.

ప్రతి విద్యార్థికి ఉన్నత లక్ష్యం ఉండాలి : జేసీ

సంతనూతలపాడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని కష్టపడి చదవాలని జేసీ ఆర్.గోపాలక్రిష్ణ పేర్కొన్నారు. శనివారం పేర్నమిట్ట జడ్పీహైస్కూల్‌లో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌కు ఆయన హాజరై మాట్లాడారు. నేడు విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలు అవుతున్నారని, ఇది చదువులకు అవరోధం కలిగిస్తుందని, తల్లిదండ్రులు ఈ విషయంలో కఠినంగా ఉండాలని సూచించారు. అనంతరం ఎన్‌సీసీ పెరేడ్ జరిగింది. కార్యక్రమంలో జనసేన పార్టీ సమన్వయకర్త కందుకూరిబాబు, నాయకులు వివరంగోవిందు, హెచ్‌ఎం నారాయణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇక సంతనూతలపాడు జడ్పీహైస్కూల్లో జరిగిన పేరెంట్స్ మీటింగ్‌లో తొలుత విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. అనంతరం బహుమతులను అందజేశారు. విద్యార్థినులు తమ తల్లులతో కలిసి ముగ్గులను వేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రమోద, ఎంపీపీ బి.విజయ, జడ్పీటీసీ డి.రమణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆత్మీయ సమావేశాలు

ఒంగోలు(రూరల్), డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండలంలోని ప్రభుత్వ స్కూళ్లలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు ఉత్సాహంగా సాగాయి. కరవది జడ్పీ హైస్కూలులో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో శేషబాబు హాజరయ్యారు. ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. కరవది జడ్పీ హైస్కూలులో జరిగిన కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ చిక్కాల శారద, హెచ్‌ఎం రవికుమార్, పోలవరపు వెంకట్రామయ్య, సర్పంచ్ దేవరపల్లి కోటేశ్వరరావు, ఏడీ వరప్రసాద్, చుండూరి కోటేశ్వరరావు, డాక్టర్ వాణి, పాల్గొన్నారు. ఇక త్రోవగుంటలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాఠశాల దాత ఆలపాటి శ్రీరామ్, విద్యాకమిటి చైర్మన్ చిరంజీవి, హెచ్‌ఎం చల్లా బ్రహ్మయ్య, దేవబత్తిన అంజయ్య, కోటపూరి ప్రభుదాసు, యర్రంనేని వేణు పాల్గొన్నారు.

పి.నాయుడుపాలెంలో..

చీమకుర్తి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు మెగా స్పందన లభించింది. ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి విజజేతతలకు బహుమతులు అందజేశారు. పి.నాయుడుపాలెం హైస్కూలులలో సమావేశానికి హజరైన తల్లులచే వారి పిల్లలు సంప్రదాయబద్ధంగా పాదాలకు నమస్కరించి దీవెనెలు అందజేసే కార్యక్రమాన్ని జరిపారు.



పేర్నమిట్టలో జేసీ గోపాలక్రిష్ణను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



ఎస్ఎన్‌పాడులో తమ పిల్లలతో కలిసి ముగ్గులు వేస్తున్న తల్లులు



పి.నాయుడుపాలెంలో తమ పిల్లలను దీవిస్తున్న మాతృమూర్తులు

స్కూళ్ల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి

● ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్



ప్రకాశంకాలనీలో ల్యాప్‌టాప్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు నగరం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): స్కూళ్ల అభివృద్ధిలో తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. శనివారం కొత్తపట్నం జడ్పీ హైస్కూలులో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తానని చెప్పారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు రియాజ్, తహసీల్దార్ మధుసూదనరావు, ఎంపీడీవో శ్రీకృష్ణ, సర్పంచ్ వెంకటశ్రావణి, ఎంపీటీసీ నరసింహారావు, టీడీపీ నాయకులు గేనం సుబ్బారావు, మూగపోలు రాజు, బొమ్మిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఒంగోలులోని ప్రకాశంకాలనీలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఎమ్మెల్యే దామచర పాల్గొని ప్రసంగించారు.

విద్యతోనే ఉన్నత స్థానాలు : ఎంపీ మాగుంట



విద్యార్థినులతో కలిసి సందడి చేస్తున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యతోనే ఉన్నత స్థానాలు సాధించవచ్చని ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం ఒంగోలులోని పీవీఆర్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన పేరెంట్స్- టీచర్స్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, పాఠశాలల్లో కంప్యూటర్లు, సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని, వాటిని వెంటనే సమకూర్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో ఇంటర్ విద్య కూడా అందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారని, ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళతానని మాగుంట తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో సరస్వతి, హెచ్‌ఎం లక్ష్మీప్రసన్న, స్కూలు కమిటీ చైర్మన్ జ్యోతి, వైస్ చైర్మన్ హేమలత, ఉపాధ్యాయులు ఆరిగ ప్రతాప్, పూర్వ విద్యార్థులు టీవీ.శ్రీరామమూర్తి, పీవీ.సుబ్బారావు, ఆత్మకూరి బ్రహ్మయ్య, శ్రీనివాసరావు, తాతా ప్రసాద్, శీనారెడ్డి, అయినాబత్తిన ఘనశ్యాం పాల్గొన్నారు. అనంతరం పీవీఆర్ బాలుర హైస్కూలులో జరిగిన సమావేశానికి ఎంపీ మాగుంట హాజరయ్యారు. కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు శాండిల్య, బేతంశెట్టి శైలజ, హెచ్‌ఎం రాధిక పాల్గొన్నారు.

విద్య తరగని నిధి : ఎమ్మెల్యే బీఎన్



విద్యార్థులతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్, అధికారులు

మద్దిపాడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్య ఎప్పటికీ తరగని నిధి అని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కారుమూడివారిపాలెం జడ్పీ హైస్కూలులో శనివారం మెగా పేరెంట్స్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హెచ్‌ఎం మండవ ప్రభాకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రతి విద్యార్థి తెలుగుభాషతో పాటు ఇంగ్లీషులో కూడా పట్టుసాధించాలన్నారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి వసుంధర, తహసీల్దార్ సుజన్‌కుమార్, ఎంపీడీవో వి.జ్యోతి, ఎంఈవోలు అంజనేయులు, బి.శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఎస్ఎంసీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇక మద్దిపాడులోని కడియాల యానాదయ్య జడ్పీ హైస్కూలులో హెచ్‌ఎం పెద్దిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యత కల్పించేలా కృషి చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. మల్లవరంలో హెచ్‌ఎం రాధారాణి ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం జరిగింది. ఉపాధ్యాయుడు వెంకటేశ్వరరావు విద్యార్థులతో యోగాసనాలు వేయించారు.

విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు బాటలు

● ఎస్పీ దామోదర్

ఒంగోలు(క్రైం), డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎస్పీ దామోదర్ పిలుపునిచ్చారు. శనివారం ఒంగోలులోని డీఆర్ఆర్‌యం పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ ప్రసంగిస్తూ విద్యార్థులకు చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని హితవు పలికారు. ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని కోరారు. సెల్‌ఫోన్‌కు బానిసలు కావద్దని చెప్పారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు వెలికితీయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, సీఐలు నాగరాజు, శ్రీనివాసరావు, హెచ్‌ఎం వెంకటరావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ అప్పారావు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి నగరోత్సవం



పూజల్లో పాల్గొన్న శిద్దా రాఘవరావు కుటుంబసభ్యులు

చీమకుర్తి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి) : చీమకుర్తి పట్టణంలోని హరిహరక్షేత్రంలో గల అయ్యప్పస్వామి నగరోత్సవం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీపద్మావతి కుటుంబసభ్యులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని అంతరాలయంకు చేర్చి రాత్రికి అయ్యప్పస్వామి నగరోత్సవంగా కనులపండవగా నిర్వహించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తులతో జ్యోతిలను చేతబూని ఊరేగింపులో ఆకర్షణగా నిలిచారు. మహిళలు, సర్వదీక్షాస్వాములు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పోలీసుల డ్రిల్



పోలీసు సిబ్బందితో డ్రిల్ చేయిస్తున్న సీఐ

కొండపి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : కొండపి సర్కిల్ పరిధిలోని మర్రిపూడి, పొన్నలూరు, కొండపి స్టేషన్‌ల సిబ్బంది స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం ఉదయం డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆరోగ్యంపై సీఐ సోమశేఖర్ అవగాహన కల్పించారు. గ్రామాల్లో నిరంతర నిఘా ఉంచాల సూచించారు. ఎస్సైలు ప్రేమ్‌కుమార్, అనూక్, రమేష్ పాల్గొన్నారు.

స్టార్ హాస్పిటల్ సేవలు ఒంగోలులో ప్రారంభం

నిర్వాహకులకు ఎంపీ మాగుంట అభినందన



పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మాగుంట, నిర్వాహకులు

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ స్టార్ హాస్పిటల్ సేవలు ఇప్పుడు ఒంగోలులో కూడా ప్రారంభించినట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ మన్నెం గోపీచంద్ తెలిపారు. స్థానిక సుందరయ్య భవన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ ఇన్‌ఫర్మేషన్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌ను ఎస్పీ దామోదర్, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపీచంద్ మాట్లాడుతూ హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ కేంద్రంగా వైద్యరంగంలో విశేష సేవలు అందించిన స్టార్ట్ హాస్పిటల్ సేవలను విస్తృతపరిచినట్లు తెలిపారు. అందులో భాగంగా ఒంగోలునూ తమ వైద్యసేవలను అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సూపర్ స్పెషాలిటీ క్లినిక్‌లో ప్రతి వారం గుండె, కిడ్నీ, లివర్, క్యాన్సర్, మెదడు, నరాలు, వ్యాస్క్యులర్, ఇన్‌ట్రవెన్షనల్ పల మనాలజీ, వైద్యవిభాగాల సీనియర్ వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయా విభాగాలకు చెందిన వైద్యులు వారంలో ఒక్కో రోజు ఒకరు వైద్యసేవలు అందిస్తారని చెప్పారు. జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అత్యవసర వైద్య సేవల కోసం 9063443707 సెల్ నంబరు ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్, ఎంపీ మాగుంట, మారటోరియం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యలు స్టార్ వైద్యబృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ భాస్కర్‌రెడ్డి, డాక్టర్లు జ్యోత్స్న, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్, సీవీరావు, యూనిట్ హెడ్ డాక్టర్ హరికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం ముమ్మరం

● ఇప్పటికే 30శాతం పనుల పూర్తి



మండవవారిపాలెంలో సీసీరోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

ఒంగోలు(రూరల్), డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు మండంలో ఉపాధి హామీ పథకం ద్వారా పల్లె పండగ కార్యక్రమంలో గుర్తించిన సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. 14 గ్రామ పంచాయతీల్లో 73పనులకు రూ.6.75కోట్లతో 15.75 కి.మీ మేర సీసీరోడ్ల పనులు జరగాల్సి ఉంది. ఇప్పటి వరకు 3.5 కి.మీ. పనులు పూర్తి అయ్యాయి. దేవరంపాడు, బొద్దులూరివారిపాలెం గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణం పూర్తయింది. ఇక మేజర్ పంచాయతీ కరవదిలో 16కు గాను 9 సీసీరోడ్లు, .గుండాయపాలెంలో 27కు గాను8, యరజర్లలో 26పనులకు గాను 4 సీసీరోడ్ల నిర్మాణం జరిగింది. అదేవిధంగా అన్నిచోట్ల ఇతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే దశరాజుపల్లెలో మాత్రం గ్రామ రాజకీయాలతో పనులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఏఈ రామ్‌కుమార్ మాట్లాడుతూ ఈనెలాఖరుకు 80 శాతం పనులు పూర్తి చేస్తామని తెలిపారు. సంక్రాంతి పండగ నాటికి అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన చెప్పారు.



కొప్పోలురోడ్డులో నిలిచిన వర్షపునీరు

గోతులతో గందరగోళం

ఒంగోలు నగరం కొప్పోలురోడ్డు అధ్వానంగా మారింది. ఈ రోడ్డులో ఏర్పడిన గోతుల్లో వర్షపునీరు అలాగే నిలిచిపోవడం ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. వర్షం పడితే నీరు రోడ్డు నుంచి బయటకు పోయే పరిస్థితి లేదు. చిన్నపాటి వర్షానికి ఈ రోడ్డు జలమయం అవుతోంది. నీరురోజులు తరబడి ఉండటంతో తారురోడ్డు గుంతలమైంది. ఈ విషయం తెలియని వాహనదారులు గాయాలపాలవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- ఒంగోలు(రూరల్), ఆంధ్రజ్యోతి

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ మేస్త్రీలు, చెత్త సేకరణ ఆటో డ్రైవర్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హామీ ఇచ్చారు. మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన దామచర్లకు వారు వినతిపత్రం అందజేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

నేడు మల్లవరంలో వీహెచ్‌పీ సమావేశం

మద్దిపాడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కోసం జనవరి 27వ తేదీన జరిగే హైందవ శంఖారావం కార్యక్రమానికి సన్నాహకంగా ఆదివారం సమావేశం నిర్వహిస్తున్నట్లు విశ్వహిందూ పరిషత్ సభ్యులు శనివారం తెలిపారు. ఉదయం 10 గంటలకు మల్లవరంలోని గుండ్లకమ్మ డ్యాం వద్ద గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఈ సమావేశం జరుగుతుందని వారు పేర్కొన్నారు. మండలంలోని హిందువులు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రేపు సర్పంచ్‌ల సంఘం సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని పంచాయతీ సర్పంచ్‌ల సంఘం సమావేశం ఆదివారం ఉదయం పదిన్నర గంటలకు ఒంగోలులోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో జరుగుతుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు విశ్వబ్రాహ్మణ వన సమారాధన

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పాత బైపాస్ రోడ్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కళ్యాణ మండపం కమిటీ ప్రధాన కార్యదర్శి పాతకమూరి బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. శనివారం ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి కళ్యాణమండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కళ్యాణ మండప కార్యవర్గం ఘన స్వాగతాన్ని పలికి శాలువతో సత్కరించారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షులు చోడా శ్రీనివాసులు, మంచ బాబు, గోనుగుంట బ్రహ్మానందశర్మ, టౌన్ అధ్యక్షులు గోవిందయ్య, కందుకూరి దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

గ్రానైట్ లారీ సీజ్

చీమకుర్తి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రామతీర్థం సమీపంలో గ్రానైట్ డంపింగ్ నుంచి అక్రమంగా ముడిరాళ్లను తరలిస్తున్న లారీని శనివారం మైనింగ్‌శాఖ అధికారులు సీజ్ చేశారు. మైన్స్ డీడీ రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో అక్రమ రవాణా చేస్తున్న లారీ పట్టుబడింది. ఈ లారీని సీజ్ చేసి ఏపీఎండీసీ కార్యాలయానికి తరలించారు. నిబంధనలకు విరుద్ధంగా గ్రానైట్‌ను రవాణా చేసేవారిపై కఠినంగా చర్యలు చేపట్టటం జరుగుతుందని రాజశేఖర్ హెచ్చరించారు. ఈ తనిఖీల్లో రవివర్మ, రాజీ నాయుడు, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

విద్యుదాఘాతంతో మహిళ మృతి


మృతి చెందిన కాశమ్మ

బేస్తవారపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో మహిళ మృతిచెందిన ఘటన మండలంలోని పెద్దఓబినేని పల్లె పంచాయతీ మోటు పల్లె గ్రామంలో చోటు చేసుకొంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన కాటుబోయిన కాశమ్మ (35) స్వగ్రామం మోటుపల్లె పంచాయతీ. వివాహ అనంతరం భర్తతో కలిసి ఖమ్మం జిల్లాలో నివాసం ఉంటోంది. గ్రామంలో ఓ వేడుక ఉండడంతో శుక్రవారం స్వగ్రామం వచ్చారు. స్నానం చేసేందుకు ఆమె బాత్‌రూంలోని వెళ్లారు. అయితే అక్కడ విద్యుత్ తీగలు షార్ట్ సర్క్యూట్ ఉండడంతో అక్కడే విద్యుదాఘాతానికి గురయ్యారు. గమనించిన బంధువులు చేసే సరికే ఆమె మృతిచెందారు. ఆమెకు భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బెల్టుషాపు నిర్వాహకులపై కేసు నమోదు

- రూ.2లక్షల అపరాధం విధింపు


అధికారుల అదుపులో ఉన్న నిందితులు

కంభం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అర్థవీడు మండలం దొనకొండ, మొహిద్దీన్‌పురం గ్రామాలలో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు అదుపులోనికి తీసుకున్నారు. వీరికి రూ.2 లక్షల చొప్పున జరిమానా విధించినట్లు ఎక్సైజ్ సీఐ కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కొండారెడ్డి మాట్లాడుతూ నాటుసారా తయారు చేసినా, బెల్టుషాపులు నిర్వహించినా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

అర్బన్‌కాలనీలో రెండు దుకాణాలలో చోరీ

కంభం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కంభం అర్బన్‌కాలనీ, కందులాపురం కూడళ్లలో రెండు దుకాణాల్లో శుక్రవారం రాత్రి దొంగలు చోరీలకు పాల్పడ్డారు. సుమారు రూ.40వేల నగదు, సెల్‌ఫోన్, సిగరెట్ బాక్సులు చోరీ చేసినట్లు ఎస్సై నరసింహారావు తెలిపారు. దొంగతనం జరిగిన దుకాణాలను పరిశీలించారు. కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గొర్రెల అపహరణ


గొర్రెల మంద

పొదిలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాది రెడ్డిపాలెం గ్రామంలో గుర్తు తెలియని దొంగలు 20 గొర్రెలను అపహరించారు. ఈ ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. గొర్రెల యజమాని నన్నెబోయిన వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం తనకు 100 గొర్రెలు ఉన్నాయన్నారు. వాటిని రోజులాగా ఇంటికి వెనుకవైపు తడికలు ఏర్పాటు చేసిన దొడ్డిలో ఉంచానన్నారు. నిద్రించే ముందుకూడా మందలో కలియ తిరిగినట్లు తెలిపారు. తాము నిద్రలోకి వెళ్లిన తరువాత దొంగలు బైట వైపు తాళం వేసి వెనుక ఉన్న దొడ్డిలో 20గొర్రెలను తీసుకెళ్లారని వెంకటేశ్వర్లు తెలిపారు. వాటి విలువ సుమారుగా రూ.3 లక్షలు ఉంటుందన్నారు. ఆ మేరకు పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్రమాదకరంగా గుంతలు


షరీఫ్ బజారులో పూడ్చకుండా వదిలేసిన గుంత

గిద్దలూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని షరాఫ్ బజారులో కేబుల్ కోసం తవ్విన గుంతలను సక్రమంగా పూడ్చకపోవడంతో వాహన చోదకులు, ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. నాలుగు రోజులుగా కురిసిన వర్షంతో మట్టి కుంగిపోయింది. ఆటోలు, ఇతరత్రా బరువైన వాహనాలు దానిపై నుంచి వెళ్లే సందర్భంలో మట్టికుంగి ఇరుక్కుపోతున్నాయి. పట్టణంలోని ఇంకా పలు ప్రాంతాలలో కేబుల్ కోసం తవ్వి మట్టితో పూడ్చిన గుంతల పరిస్థితి ఇలాగే ఉంది. అధికారులు స్పందించక పోవడంతో స్థానిక ప్రజలే ఆ గుంతపై జెండాలు పాతి వాహన చోదకులను అప్రమత్తం చేస్తుండడం గమనార్హం.

మధ్యవర్తిత్వం ద్వారా సయోధ్య కుదర్చండి


మాట్లాడుతున్న న్యాయాధికారి ఓంకార్

గిద్దలూరు టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులు ఇరుపక్షాల కక్షిదారుల మధ్య సయోధ్య కుదిరిచ్చేందుకు సహకరించాలని జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఓంకార్ అన్నారు. శనివారం గిద్దలూరు న్యాయవాదుల అసోసియేషన్ కార్యాలయంలో మధ్యవర్తిత్వంపై న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి ఓంకార్ మాట్లాడుతూ మధ్యవర్తిత్వానికి ప్రముఖపాత్ర ఉందన్నారు. కావున న్యాయవాదులందరూ ఈ అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మధ్యవర్తిగా వ్యవహరించే వారు ఇరుపార్టీల పట్ల తటస్థంగా వ్యవహరించాలన్నారు. వారు చెప్పిన అంశాలను సున్నితంగా పరిష్కరించాలన్నారు. తద్వారా ఇరువర్గాల మధ్య ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతుందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదుల అసోసియేషన్ అధ్యక్షులు పి.వి.శేషశైనారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ షేక్ ఉస్మాన్ షరీఫ్, సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ట్రెజరర్ ఎం.రంగారెడ్డి, న్యాయవాదులు అంజన్‌కుమార్, హిమశేఖర్‌రెడ్డి, రవిప్రకాశ్‌బాబు, భాస్కర్‌రావు, రాజశేఖర్ రెడ్డి, పోలయ్య, తిరుమల ప్రసాద్, ప్రకాశ్, పిచ్చయ్యయాదవ్, రైడర్‌బాబు, సంధ్యారాణి, అహల్య, సుధీర్‌కుమార్, రాజ్‌కుమార్‌నాయక్, జనార్ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత భావాలకు తల్లిదండ్రులే పునాదులు

- డీఎస్పీ నాగరాజు


మాట్లాడుతున్న డీఎస్పీ

మార్కాపురం రూరల్, డిసెంబర్7 (ఆంధ్రజ్యోతి). విద్యార్థుల ఉన్నత భావాలకు వారి తల్లిదండ్రులు పునాదులని డీఎస్పీ నాగరాజు పేర్కొన్నారు. మండలంలోని రాయవరం గ్రామ పరిధిలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో డీఎస్పీ నాగరాజు, సీఐ సుబ్బారావు, టౌన్ ఎస్‌ఐ సైదుబాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఆడపిల్లలను చాలా జాగ్రత్తగా ప్రేమగా వారి తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రస్తుత కాలంలో ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని దీనిపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సీఐ సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు సమాజంలో చెడు నడత కలిగిన వారితో జాగ్రత్తగా మెలగాలని మీకు ఎటువంటి హాని జరుగుతుందని గ్రహించినా వెంటనే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్ బ్యూలాదేవి, వైస్ ఛైర్మన్ కరుణమ్మ, ప్రిన్సిపల్ ఆశాలత, వైస్ ప్రిన్సిపల్ శ్రావణ లక్ష్మీ, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి, గిద్దలూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి విద్యార్థులతో కోలాటం ఆడుతున్న ఆడుతున్న తల్లులు

తల్లిదండ్రులతో ఆత్మీయ సమావేశం

- పాఠశాలలో మెగా. పేరెంట్స్, టీచర్స్ డే
- హాజరైన తల్లిదండ్రులు, అధికారులు
- పలు సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జెడ్పీ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌లో శనివారం ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం మెగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ యువనాయకుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఆలోచన అన్నారు. తాను పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలోనే చదివానని, ఈ పాఠశాల నుంచే అనేక మంది ఐఏఎస్‌లు, ఏపీఎస్‌లు, ఇంజనీర్లు, డాక్టర్లు అయ్యారన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులపై ఒత్తిడి పెంచవద్దని, వారికి ఇష్టమైన విద్యనే చదివించాలన్నారు. పాఠశాలల్లో టీచర్ల కొరత తీర్చేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,800 మందితో ఉపాధ్యాయులను భర్తీ చేస్తోందన్నారు. తాను ఇటీవల బాలికల ఎస్సీ వసతి గృహాన్ని సందర్శించినపుడు సరైన వసతులు లేవని బాధితులు తెలుపగా సంబంధిత మంత్రితో మాట్లాడి రూ.1.10 కోట్లు మంజూరు చేయించానన్నారు. పట్టణంలో త్వరలో ఒక బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ వెంకట నాగత్రివినాద్ మాట్లాడుతూ, విద్యార్థులు చక్కటి క్రియేటివిటీతో వినూత్నంగా ఆలోచిస్తూ సత్ఫలితాలు పొందాలన్నారు. పట్టణ ఎస్‌ఐ రాజా రామ్మోహన్ రావు విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చిరంజీవి, ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణ, ఎంఈవో రామ్‌దాస్‌నాయక్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీదేవి, టీడీపీ నాయకులు పఠాన్ నాగూర్‌ఖాన్, నాలి కొండయ్య, పఠాన్ హుస్సేన్ ఖాన్, వెంకటరెడ్డి, తాళ్లపల్లి సత్యనారాయణ, రామానుజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు : విద్యార్థులు పునాది నుంచే సత్ప్రవర్తనతో మెలగాలని, తహసీల్దార్ విజయ భాస్కర్ పేర్కొన్నారు. మెగా పేరెంట్స్‌డే సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కలుజువ్వలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌ఐ బ్రహ్మనాయుడు సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో దేవరకొండ సుజాత, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, నెహ్రూ యూత్ అధ్యక్షులు బి.పుల్లయ్య, హెచ్ఎం సుధాకర్, సీహెచ్ సత్యనారాయణ, మౌలాలి, ఎస్ఎంసీ ఛైర్మన్లు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాజారపు రామిరెడ్డి, బి.వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం : ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు, దాతలు, గ్రామస్థుల సహకారంతో మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే తల్లికి వందనం నగదును జమచేయాలన్నారు. గణపవరం గురుకుల పాఠశాలలో జరిగిన సమావేశం సందర్భంగా పాఠశాలలోని వసతులు, సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపల్ మోహనోరెడ్డిని నిలదీశారు. దీంతో సహనం కోల్పోయిన ప్రిన్సిపల్ అనుచిత వ్యాఖ్యలు చేయగా తల్లిదండ్రులు ప్రిన్సిపల్పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెస్‌లో, మరుగుదొడ్లు, పరిసరాల అపరిశుభ్రత, తదితర అంశాలపై సమాధానం చెప్పాలని నిలదీశారు. పోలీసులు సర్ది చెప్పడంతో సమావేశం సజావుగా నిర్వహించేలా చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఎంసీ ఛైర్మన్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


త్రిపురాంతకంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కంభం : పాఠశాలలో తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఎంఈవో మాల్యాద్రి అధ్యక్షతన నిర్వహించారు. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ చేగిరెడ్డి తులసమ్మ, తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో వీరభద్రాచారి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్, ఎస్సై నరసింహారావులు మాట్లాడారు. విద్యార్థుల ప్రగతిపత్రాలను పరిశీలించి సామర్థ్యాలను తల్లిదండ్రులతో చర్చించారు. కార్యక్రమం లో పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ కంచి రామారావు, తదితరులు పాల్గొన్నారు. జంగంగుంట్లలో హెచ్ఎం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.


దోర్నాలలో విద్యార్థినుల సందడి

పెద్దదోర్నాల : మండలంలోని చిన్నదోర్నాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షతన తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు తల్లిదండ్రులే తొలిగురువులన్నారు. వారి అభ్యున్నతికి ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ సుబ్బారావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పొదిలి : మండలంలోని అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. పట్టణంలోని బాలుర, బాలికల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొచ్చారు. ఉప్పలపాడు జిల్లా ఉన్నత పాఠశాలలో ఎంఈవో ఎం.శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నిర్వహించిన ముగ్గులపోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కరీమున్ బీబీ, ఎస్‌వీఎస్ కుమార్, డివి పద్మావతి, వై.వెంక ట్రావ్, ఎంపీడీవో శోభన్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సీఐ వెంకటేష్, ఎస్‌ఐ వేమన, పాఠశాల యాజమాన్య కమిటీ ఛైర్మన్ నీలోఫర్, వైస్ ఛైర్మన్ కొమ్ము సునీత, కోఆప్షన్ సభ్యురాల మీగడ ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు టౌన్ : విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలను ఉపాధ్యాయులు నేర్పించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ముండ్లపాడులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యావ్యవస్థను మెరుగుపరచాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ఆలోచన విధానాలతో రాష్ట్రంలో మోడల్ విద్యావ్యవస్థను ఏర్పాటు చేస్తున్నారన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లు ఉందన్నారు. సమాజంలో ఎవరు ఏ వృత్తి చేపట్టినా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించిందన్నారు. ఆరు నెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ అంజనేయరెడ్డి, ఎంఈవోలు కావడి వెంకటేశ్వర్లు, జింకా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షానేషావలి, హెచ్ఎంలు అనురాధ, లక్ష్మీదేవి, టీడీపీ నాయకులు కడియం శేషగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, విద్యాకమిటీ ఛైర్మన్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పేరెంట్స్, టీచర్ల ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయం, ఎంపీయూపీ పాఠశాల, కొత్తపల్లి, వీరభద్రాపురం, కొలుకుల, తమ్మడపల్లి, గంజివారిపల్లి తదితర గ్రామాలలోని పాఠశాలలో పేరెంట్స్, టీచర్ల ఆత్మీయ సమావేశం సందర్భంగా ముగ్గుల పోటీలు, కబడ్డీ, తాడు లాగుడు పలు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పేరెంట్స్, టీచర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు. ఎంఈఓ పి. ఆంజనేయులు, కేజీబీవీ ప్రత్యేకాధికారి తిరుమలదేవి, పిచ్చిరావు, పి.లాలజ్యోతి, జి.శ్రీనివాసులు, ఎం.నాగేశ్వరరావు, బాలునాయక్, సిబ్బంది, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎర్రగొండపాలెం రూరల్ : మంచివిద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరవచ్చునని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేరెంట్స్, టీచర్ల ఆత్మీయ సమావేశంతో వారి ఇరువురి మధ్య స్నేహం, ఆత్మీయ బంధం ఏర్పడుతుందన్నారు. ప్రస్తుత యువత వ్యసనాలను అలవాటు పడుతున్నారన్నారు. డ్రగ్స్ మత్తుపదార్థాలకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో అంజనేయులు, పాఠశాల హెచ్ఎం రమాదేవి, విద్యాకమిటీ ఛైర్మన్ రసూల్ ఖాన్, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

పెద్దారవీడు : మండలంలోని పెద్దారవీడు జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలలో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాలు శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు పాఠశాలలో బోధనతో పాటు నైతిక జీవనానికి అవసరమైన అంశాలను బోధించాలన్నారు. సమావేశాలకు హాజరైన తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు కనకదుర్గ, స్కూల్ కమిటీ ఛైర్మన్ గొట్టం శివశంకర్‌రెడ్డి, మూడమంచు ఆవులక్క, ఎంఈవోలు శ్రీనివాసులు, సుబ్రమణ్యం, మాజీఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు జి.రామనారాయణరెడ్డి, దూదేకుల ఖాశీం, జానపాటి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


పిడికిటిపల్లెలో సమావేశంలో పాల్గొన్న అధికారులు

పుల్లలచెరువు : మండలంలోని పుల్లలచెరువు, పిడికిటివారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీడీవో వసంతరావునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యుక్త వయస్సులో దారితప్పకుండా మంచి అలవాట్లను పాటిస్తూ బాగా చదువుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో ఇందిరాప్రసాద్, ఎస్‌ఐ సంపత్‌కుమార్, పాఠశాల ఏఎంసీ ఛైర్మన్ కిట్టయ్య, పాఠశాల హెచ్ఎంలు యల్లమందయ్య, వై శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు పయ్యావుల ప్రసాద్, కాకర్ల కోటయ్య, ఉప్పల హనుమంతు, గజ్వేల్లి భాస్కర్, పాఠశాల ఉపాధ్యాయులు షేక్ జానీబాషా,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జీఎంఆర్ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు అందుకుంటున్న మల్లికార్జునరెడ్డి

మార్కాపురం వన్‌టౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మార్కాపురం పట్టణంలోని జీఎంఆర్ హైస్కూల్‌కు స్కూల్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. హైదరాబాదుకు చెందిన బ్రెయిన్ స్పీడ్ సంస్థ దేశవ్యాప్తంగా ఉన్న పాఠ శాలలలో అత్యుత్తమ విద్య ను అందించే పాఠశాలకు అవార్డులు అందజే శారు. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో జరిగిన కార్యక్రమంలో జీఎంఆర్ హైస్కూల్ కరస్పాండెంట్ పి.మల్లికార్జునరెడ్డి ఈ అవార్డును అందుకున్నారు. ఈ విజయంలో నిరంతరం కృషి చేసిన అధ్యాపకుల కృషి ఎంతో ఉందన్నారు.

రాక్‌వెల్ స్కూల్‌కు ఎక్సలెన్స్ అవార్డు


అవార్డు అందుకుంటున్న నాగార్జునరెడ్డి

మార్కాపురంలోని రాక్ వెల్ పాఠశాలకు ఎక్సలెన్స్ అవార్డు లభించింది. పాఠశాలలో అత్యుత్తమ విద్యా, విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కృషి చేసిన సందర్భంగా ఈ అవార్డు అందించారు. పాఠశాల కరస్పాండెంట్, డైరెక్టర్ వెన్నా నాగార్జునరెడ్డి హైదరాబాదులో ఈ అవార్డు అందుకున్నారు.

నేడు విశ్వబ్రాహ్మణ వనసమారాధన

ఒంగోలు(కల్చరల్), డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని పాత బైపాస్ రోడ్‌లోని విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఆదివారం విశ్వబ్రాహ్మణ వన సమారాధన నిర్వహిస్తున్నట్లు కళ్యాణ మండపం కమిటీ ప్రధాన కార్యదర్శి పొతకమూరి బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. విశ్వబ్రాహ్మణులు సమారాధనను విజయవంతం చేయాలన్నారు. ఐక్యంగా సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలన్నారు.

శనివారం ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి కళ్యాణమండపాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు కళ్యాణ మండప కార్యవర్గం ఘన స్వాగతాన్ని పలికి శాలువతో సత్కరించారు. విశ్వబ్రాహ్మణుల అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో అధ్యక్షులు చోడా శ్రీనివాసు లు, మంచ బాబు, గోనుగుంట బ్రహ్మానందశర్మ, టౌన్ అధ్యక్షులు గోవిందయ్య, కందుకూరి దక్షిణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ఎంఈ సర్వేకు సహకరించాలి


దుకాణం యజమానికి వివరిస్తున్న కమిషనర్

మార్కాపురం, నవంబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేకు వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ బీవీఎస్ నారాయణరావు కోరారు. పట్టణంలోని నెహ్రూబజార్, మెయిన్ బజార్, సత్యనారాయణ స్వామి గుడివీధి, నాయుడువీధి తదితర ప్రాంతాల్లో శనివారం మున్సిపల్ అధికారులు, సచివాలయాల సిబ్బంది ఎమ్ఎస్ఎమ్ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో చిన్న దుకాణాలు మొదలుకొని పెద్దస్థాయి పరిశ్రమల వరకు వాటియెక్క వివరాలను ఎమ్ఎస్ఎమ్ఈ సర్వే అండ్ సపోర్ట్ యాప్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే ద్వారా అవసరమైన సంస్థలకు స్టాండప్ ఇండి యా, సీజీటీఎంఎస్ఈ, పీఎమ్ఈజీపీ, పీఎమ్ఎఫ్ ఎంఈ, ముద్ర, పీఎమ్ విశ్వకర్మ తదితర ప్రభుత్వ పథకాల కింద రుణాలు మంజూరు చేస్తారన్నారు. అవసరమైన సంస్థలకు జెడ్ఈడీ, ఐఎస్ఓ 9001, ఐఎస్ఐ మొదలైన నాణ్యత ప్రమాణాలకు సంబంధించిన ధృవపత్రాలు పొందడంలో సహాయపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాసన్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎరిక్షన్‌బాబు జన్మదినం

- పలుచోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలు అభిమానులు
- పాస్టర్లకు దుస్తుల అందజేత



కేకు కట్ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

ఎర్రగొండపాలెం రూరల్ డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నియోజవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి భారీగా, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. గజమాలతో ఆయనను సత్కరించి కెక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏరిక్షన్‌బాబు కుమార్తె చెల్సియా, కుమారుడు అజిత్, టీడీపీ మండల అధ్యక్షుడు చేకూరి సుబ్బారావు, నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, కందుల నారాయణరెడ్డి, పేరం రమణారెడ్డి, కొత్తమాసు అనంత వెంకట సుబ్రమణ్యం, తోట మహేష్ నాయుడు, పాలడుగు వెంకట కోటయ్య, వేగినాటి శ్రీను, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలీ (మ్యాక్స్), బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులు లేని చిన్నారికి సాయం

పెద్దదోర్నాల : తల్లి దండ్రులను కోల్పోయిన చిన్నారి మనస్వినికి టీడీపీ నాయకులు ఐనేని నాగమల్లికార్జున శనివారం రూ.10 వేల రూపాయలు అందజేశారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు జన్మ దినం సందర్భంగా మండలంలోని చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఐనేని నాగ మల్లికార్జున కొత్తూరు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి మనస్వినికి తల్లిదండ్రులు లేరు. ఆ చిన్నారి ప్రస్తుతం కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో 4వ తరగతి చదువుతోంది. తనవంతు సాయం అందిస్తున్నట్లు నాగమల్లికార్జున తెలిపారు. చిన్నారికి చదువుకు సహకరించను న్నట్లు తెలిపారు.

ఘనంగా సెమీక్రిస్మస్

ఎర్రగొండపాలెం రూరల్ : పట్టణంలోని మంజూనాథ ఫంక్షన్ హాలులో టీడీపీ ఇన్‌చార్జ్ ఏరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో శనివారం సెమిక్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. నియోజకవర్గ పరిధిలోని పాస్టర్ల కుటుంబ సభ్యులతో వేడుక నిర్వహించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు గీతాలను ఆలపిం చారు. క్రిస్మస్ ట్రీని విద్యుత్ కాంతు లతో వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆనంతరం 700 కుటుంబాలకు నూతన దుస్తులు అందజేశారు.

ఎరిక్షన్‌బాబుకు జన్మదిన శుభాకాంక్షలు

పుల్లలచెరువు : టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబుకు పుల్లలచెరువు మండలం టీడీపీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన కార్యాలయంలో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ మాజీ మండలాధ్యక్షుడు శనగా నారాయణరెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు కాకర్ల కోటయ్య, రెంటపల్లి సుబ్బారెడ్డి, గజ్వేల్లి భాస్కర్,పోట్ల గోవిందు, మేడికొండ లక్ష్మీనారాయణ, కే.కుమార్, ఎంపీటీసీ రాధకృష్ణ, మానేపల్లి సర్పంచి రమణారెడ్డి, యూత్ నాయకులు మేడికొండ అనిల్, శనగా వాసు, నారు వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మండలంలోని పనుకుమడుగు గిరిజన గ్రామంలో చెంచు గిరిజనులకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎరిక్షన్‌బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మాబు ఆధ్వర్యంలో 50 కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, తుమ్మలు, శాన్, సిధిక్, కడపరాజుపల్లె టీడీపీ నాయకులు పెమ్మసాని, మల్లయ్య, నాగరాజు, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.



ఎరిక్షన్‌బాబును సన్మానిస్తున్న పుల్లలచెరువు నేతలు, పాస్టర్లకు దుస్తులు అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

- టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి
- ఉత్సాహంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం
- ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



ముండ్లమూరు: శంకరాపురంలో మాట్లాడుతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని శంకరాపురం పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రత్యేక సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రత్యేకంగా ఆడ పిల్లలను తక్కువ చేసి చూడకుండా వారిని బాగా చదివించాలన్నారు.

కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్.శ్రీకాంత్, ఎంఈవో ఎం.సుబ్బారావు, ఎస్ఐ నాగరాజు, హెచ్ఎం అరుణకుమారి, సర్పంచ్ కూరపాటి మహేశ్వరి, నారాయణ స్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని కంభాలదిన్నె, వగ్గంపల్లి లక్ష్మీనరసాపురం, బొట్ల గూడూరు, చిలంకూరు, వీరభద్రాపురం జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పట్టణంలోని ఎర్రచేలులో గల మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ బూత్ ఇన్‌చార్జ్ పత్తు మస్తాన్ విద్యార్థులకు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాఠశాలల్లో మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈసందర్భంగా సాంస్కృతిక పోటీల్లో విజేతలైన తల్లిదండ్రులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, సీఐ వైరామారావు, ఎం ఈవో కె.రఘురామయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు శివకోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

ముండ్లమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. పూరిమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. సమాజాన్ని మార్చే శక్తి కేవలం విద్యార్థులకే ఉందన్న విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలన్నారు. ఈసందర్భంగా తాను పుట్టి పెరిగిన గ్రామమైన పూరిమెట్ల పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు నగదును పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ నిడికొండ వెంకటేశ్వర్లుకు ఆయన అందజేశారు.

విద్యా ప్రమాణాలపై దృష్టి సారించాలి

పామూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు కోసం ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సీఐ ఎం.భీమానాయక్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా సీఐ భీమానాయక్, ఎస్ఐ టి.కిశోర్‌కుమార్‌లు డ్రగ్స్‌కు నో చెప్పండి అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంఈవో కరణకుమారి, ప్రిన్సిపాల్ రాజశేఖర్, హెచ్ఎం ఎం.రామస్వామి, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, యారవ శ్రీనివాసులు, డాక్టర్ రుబియా, సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, ఎస్ఎంసీ చైర్మన్ గుత్తి కొండలరావు, తదితరులు



ముండ్లమూరు: పూరిమెట్ల పాఠశాల అభివృద్ధికి రూ.50వేలు సహాయాన్ని అందజేసిన మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



పామూరు: డ్రగ్స్‌కు నో చెప్పండి పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐ భీమానాయక్

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

దర్శి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. శనివారం స్థానిక మోడల్ స్కూల్లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

తాళ్లూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యతని జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. తాళ్లూరులోని కేజీబీవీలో జరిగిన సమావేశానికి పేరెంట్స్ కమిటీ చైర్మన్ పాపారావు అధ్యక్షత వహించారు. జడ్పీటీసీ మారం మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్నవారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నవారేనన్నారు. ఎంపీడీవో కె.సుందరరామయ్య మాట్లాడుతూ విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆయా పాఠశాలల్లో ప్రస్తుత, పూర్వ విద్యార్థులు కలిసిమెలిసి పలురకాల ఆటలు ఆడి ఆనందాన్ని పంచుకున్నారు. పలుపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కేజీబీవీలో విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ చార్లెస్ సర్జన్, ఎంఈవో జి.సుబ్బయ్య, ప్రిన్సిపాల్ సుజిత, సర్పంచ్ కాలేషావలి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్ రజనీకుమారి

నా పిల్లలకు న్యాయం చేయలేకపోయా!

- తహసీల్దార్ రజనీకుమారి ఆవేదన

కురిచేడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): నా ఇద్దరు పిల్లలకు న్యాయం చేయలేక పోయానని తహసీల్దార్ రజనీకుమారి ఆవేదన వ్యక్తం చేశారు. కురిచేడు వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇక్కడి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను చూస్తుంటే చాలా ఆనందంగా ఉందన్నారు. తానేమి కోల్పోయానో తెలుస్తున్నదన్నారు. తన పిల్లలు చదువుతున్న సమయంలో ఇలాగే పాఠశాలకు రమ్మని చాలాసార్లు అడిగినా పని ఒత్తిడితో వెళ్ళలేక పోయానని చెప్పారు. అపుడు నా పిల్లలు ఎంతో బాధపడి ఉంటారని అన్నారు. ఆనాటి క్షణాలను ఊహించుకుని ఒకింత ఉద్విగ్నానికి లోనై కంటతడి పెట్టారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నుసుం వెంకటనాగిరెడ్డి, ఎంఈవో వస్రాంనాయక్, ప్రధానోపాధ్యాయుడు సాయి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పేరెంట్స్‌డే ఏర్పాటుచేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో గ్రామ పెద్దలు, విద్యా కమిటీ సభ్యులు, సర్పంచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

పీసీపల్లి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాన్ని చేరేందుకు విద్యార్థులను ప్రోత్సహించాలని ఎంపీడీవో ప్రభాకరశర్మ అన్నారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించారు. పీసీపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా క్రమశిక్షణ ద్వారా విద్యను అభ్యసిస్తే అనుకున్న లక్ష్యాలను చేరుకుని ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఓవైపు.. అధికారులు, ఉపాధ్యాయులు మరోవైపు ఉండి తాడు లాగు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓలు సంజీవ్, ఆర్.శ్రీనివాసులు, ఎస్సై జి.కోటయ్య, వైద్యాధికారిణి మంజుల, తదితరులు పాల్గొన్నారు.



సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

వైభవంగా సుబ్రహ్మణ్య షష్టి

కురిచేడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేకనకొండ గ్రామంలో వెలసిన సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సుబ్రహ్మణ్య షష్టి కార్యక్రమం వైభవంగా జరిగింది. వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ప్రాతః కాలం నుంచి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచామృత స్నానం అనంతరం అలంకరణ చేశారు. మండలంలోని భక్తులు పెద్ద సంఖ్యలో కల్యాణం కార్యక్రమంలో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులను అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు.

ఆనంద ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

దొనకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆనంద ఆశ్రమంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి అవతరణ దినోత్సవ వేడుకలను ధర్మకర్త కాకర్ల భైరవానందస్వామి నేతృత్వంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు.

ఆటోను ఢీకొన్న కారు.. ఒకరికి తీవ్రగాయాలు

పామూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ముందు వెళుతున్న ఆటోను కారు ఢీకొన్న ప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. మండలంలోని సోమన్నపల్లి గ్రామానికి చెందిన గంధం దేవదానం ఆటోలో వెనుక కూర్చొని పామూరుకు వస్తున్నాడు. ఈక్రమంలో కనిగిరి వైపు నుంచి పామూరుకు వస్తున్న కారు ముందువెళుతున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడటంతో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్పగాయాలయ్యాయి. ఆటోలో వెనుక కూర్చొని ప్రయాణిస్తున్న దేవదానంకు తీవ్రగాయాలుకాగా 108 వాహనంలో కందుకూరుకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..

ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్నుల వసూలు

పామూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఇంటి పన్నులను ఇక నుంచి ఆన్‌లైన్ విధానం ద్వారా వసూలు చేయాలని ఈవోపీఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు సూచించారు. శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జి.రత్నకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం కార్యవర్గం

కురిచేడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండల వీఆర్వోల సంఘ కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అధ్యక్షులుగా కలువకొలను నాగరాజు, ఉపాధ్యక్షులుగా వి.సరోజని, ప్రధాన కార్యదర్శిగా ఎస్ఆర్ అంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా వి.హనుమంతరావు, కోశాధికారిగా చింతపల్లి రమాదేవి, గౌరవాధ్యక్షులుగా కె.ఖాశీంను ఎన్నుకున్నారు.

వైసీపీ పాలనలో విద్యా వ్యవస్థ నిర్వీర్యం

- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి
- చక్కదిద్దుతున్న కూటమి ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి



సమావేశానికి హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

కనిగిరి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని కంచర్లవారిపల్లి హైస్కూల్‌లో శనివారం జరిగిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో విద్య నేర్పించే ఉపాధ్యాయులను టాయిలెట్స్‌ల ఫొటోలు తీయడానికే పరిమితం చేశారని విమర్శించారు. దీంతో మానసిక ఒత్తిడి గురయ్యారన్నారు. కూటమి ప్రభుత్వంలో అలాంటి విధానాలను రద్దు చేసి మానసిక ప్రశాంతమైన వాతావరణంలో పాఠ్యాంశాల బోధన సాగించటం జరుగుతుందన్నారు. తరగతి గదులలో విద్యార్థి అభ్యాసం, వారి ఆసక్తి, లక్ష్యాలు, ప్రతిభపై కేవలం ఉపాధ్యాయులకే తెలుస్తుందన్నారు. పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీలను గత ప్రభుత్వం రాజకీయం చేసిందని చెప్పారు. ఈ కమిటీల ప్రాధాన్యత ఎలా ఉంటుందో తెలియచేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. తమ పిల్లల ప్రతిభను ఉపాధ్యాయుల నుంచి, విద్యార్థి ఇంటికి వెళ్ళిన తర్వాత తల్లిదండ్రులు ఇంటి వద్ద చదివించే తీరును తెలుసుకునేందుకు ఈ సమావేశాలు ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి విద్యార్థిలో ప్రతిభ దాగి ఉంటుందని చెప్పారు. ఆ ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సాహించినపుడే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు.

నియోజకవర్గంలో ప్రతి పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర తెలిపారు. మొదటి ఫేజ్ కింద నియోజకవర్గంలోని కొన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రెండవ ఫేజ్‌లో కంచర్లవారిపల్లి హైస్కూల్ ఉందన్నారు. ఆయా నిధులతో పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.

ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గత నెలలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. పాఠశాలలో మౌలిక వసతులలో భాగంగా డిజిటల్ లైబ్రరీ, డైనింగ్ హాలు ఏర్పాటుచేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో విడత ఫేజ్‌లో వచ్చే నిధులతో వాటిని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో ఎంపీడీవో హనుమంతరావు, ఎంఈవోలు సుబ్బారావు, నారాయణరెడ్డి, హెచ్ఎం విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నేతలు పిచ్చాల శ్రీనివాసులురెడ్డి, చెంచిరెడ్డి, పోతు కొండారెడ్డి, సీఐ ఖాజావలి, ఎస్ఐ శ్రీరాం, తదితరులు పాల్గొన్నారు.



గొట్టిపాటి నరసయ్యకు నివాళులర్పిస్తున్న దొనకొండ టీడీపీ నాయకులు

గొట్టిపాటి నరసయ్యకు నివాళి

దొనకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే, దివంగత గొట్టిపాటి నరసయ్యకు శనివారం టీడీపీ మండల నాయకులు నివాళులర్పించారు. యద్దనపూడిలో నిర్వహించిన నరసయ్య వర్ధంతి వేడుకల్లో కామేపల్లి చెంచయ్య, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, సింగమనేని హనుమంతు, వైకే చౌదరి, వల్లపునేని ఆదినారాయణ, బత్తుల గాలయ్య, చీరాల యోహాన్ తదితరులు పాల్గొన్నారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుమార్తె, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రజాసేవలో నిరంతరం శ్రమిస్తూ ముందుకు సాగుతున్నారని కామేపల్లి చెంచయ్య పేర్కొన్నారు.

దివ్యాంగుడికి వీల్‌చైర్ పంపిణీ

కనిగిరి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : దివ్యాంగుడికి మానవతా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కాస్మోపాలిటన్ క్లబ్ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు వీల్‌చైర్ పంపిణీ చేశారు. మండలంలోని కాశీపురం గ్రామంలో నివాసం ఉంటున్న వీరాంజనేయులు మానసిక దివ్యాంగుడు. పేద కుటుంబం కావటంతో వ్యక్తిగత అవసరాలకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈవిషయాన్ని గ్రామస్తులు మానవతా సంస్థ దృష్టికి తీసుకురావటంతో శ్రీనివాసులు వీల్‌చైర్‌ను కొనుగోలు చేసి దివ్యాంగుడికి అందజేశారు. కార్యక్రమంలో మానవతాసంస్థ నాయకులు వాగిచర్ల వెంకటేశ్వర్లు, బాబురావు, వాణి, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపీ నాయకులు నరాల శ్రీనివాసరెడి, వీఆర్‌కే మూర్తి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య కిశోర్‌కు సన్మానం




ఆదిత్యకిశోర్‌ను సన్మానిస్తున్న సెయింట్ మార్క్స్ ప్రిన్సిపాల్ జయకుమార్

పామూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : సెయింట్ మార్క్స్ స్కూల్‌కు చెందిన పూర్వపు విద్యార్థి ఎం.ఆదిత్యకిశోర్ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము సమక్షంలో ఒరిస్సా డిప్యూటీ సీఎం, వైస్‌చాన్సలర్ చేతులమీదుగా డాక్టర్ అందుకోవడం గర్వంగా ఉందని ప్రిన్సిపాల్ ఎం.జయకుమార్ అన్నారు. ఈసందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయనను ఘనంగా సత్కరించారు. జయకుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ఆదిత్యకిశోర్ చురుకుగా ఉండేవారన్నారు. ఏజీబీఎస్సీలో పీహెచ్‌డీ చేసి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయులు శాలువాతో ఆదిత్యకిశోర్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

దొనకొండలో చోరీ

దొనకొండ, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): దొనకొండ ప్రధాన రహదారిలోని రెండు దుకాణాల్లో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. అందిన సమాచారం మేరకు.. దొనకొండ-దర్శి ప్రధాన రహదారిలో దొనకొండకు చెందిన అహమ్మద్ ఫ్యాన్సీ షాప్, వెంకటాపురంకు చెందిన సత్యనారాయణ ఎలక్ట్రికల్ షాప్ నిర్వహించుకుంటున్నారు. దొంగలు రెండు షాపులకు చెందిన రేకులు కట్ చేసి చాకచక్యంగా లోపలకు ప్రవేశించారు. అహమ్మద్ షాప్‌లో రూ.5వేలు నగదు, సత్యనారాయణ షాప్‌లో రెండు పాత సెల్‌ఫోన్లు, రూ.500 చిల్లర అపహరించినట్టు సమాచారం. ఉదయం షాప్‌లు తీయగా రేకులు కట్ చేసి ఉండటం చూసి చోరీ జరిగినట్లు గుర్తించి ఆందోళనకు గురయ్యారు.

కల్యాణ మండపానికి నిధులు మంజూరు చేయించాలి



చంద్రబాబును కలిసిన చంద్రమౌళి

ముండ్లమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ముండ్లమూరు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో కల్యాణ మండపాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ సొసైటీ ఉద్యోగి బోడపాటి చంద్రమౌళి కోరారు. ఈమేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఉండవల్లిలోని తన నివాసంలో శనివారం కలిశారు. ముండ్లమూరులో ఎన్నో సంవత్సరాల నుంచి టీటీడీ కల్యాణ మండపం లేక అనేకమంది వివాహాలు చేసుకోవటానికి సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి వస్తుంది. కల్యాణ మండపం అవసరమని సీఎం దృష్టికి ఆయన తీసుకెళ్లారు.

డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి త్వరలో నిధుల మంజూరు



డిగ్రీ కళాశాల నిర్మాణం స్థలాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాల నిర్మాణానికి త్వరలో ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. దర్శి-కురిచేడు రోడ్డులోని సాయినగర్ వద్ద 152 సర్వే నెంబర్‌లో ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని డిగ్రీ కళాశాల కోసం కేటాయించిన విషయం తెలిసిందే. మూడేళ్ళ క్రితం ఏర్పాటైన కళాశాలను ప్రస్తుతం ఇంటర్మీడియట్ కాలేజీ భవనాల్లో నడుపుతున్నారు. శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని ఇటీవల విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు కలిసి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన పూర్తి నివేదికలతో రావాలని సూచించారు. దీంతో శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన భూమిని పరిశీలించారు ఈసందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ త్వరలో నిధులు విడుదల చేయించి భవనాల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రావణ్‌కుమార్, ఆర్ఐ పరిటాల శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలను ఢీకొట్టిన లారీ

ముండ్లమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పులిపాడులో చెట్టును తప్పించబోయి రెండు విద్యుత్ స్తంభాలను లారీ ఢీకొన్న సంఘటన శనివారం రాత్రి జరిగింది. పొదిలి నుంచి విజయవాడ వైపు వెళ్తున్న బొగ్గు లారీ పులిపాడు సమీపంలో చెట్టును ఢీకొంది. ఈక్రమంలో అదుపుతప్పి పక్కనే ఉన్న రెండు విద్యుత్ స్తంభాలను ఢీకొనటంతో విరిగిపోయాయి. ఆసమయంలో విద్యుత్ సరఫరా ఉన్నా ఎటువంటి ప్రాణనష్టం జరగ లేదు. వెంటనే విద్యుత్ శాఖ అధికారులు గ్రామానికి చేరుకొని లైన్‌లు తప్పించారు. చెట్టు కొమ్మలు రోడ్డుపై పడటంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది.

ఈసమయంలో ఆమార్గంలో వెళుతున్న టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆగి సంబంధిత అధికారులతో చర్చించి ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అయ్యేంతవరకు అక్కడే ఉండి పర్యవేక్షించారు. విద్యుత్‌ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నారు.

బస్సు సౌకర్యానికి నోచుకోని గ్రామాలు

- ప్రమాదకరంగా ఆటోల్లో ప్రయాణం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పామూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలుగ్రామాలు బస్సు సౌకర్యానికి నోచుకోలేదు. విధిలేని పరిస్థితిలో ఆటోలను ఆశ్రయిస్తున్నారు. కొన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుపుతున్నప్పటికీ ప్రజలు సక్రమంగా వినియోగించకోకపోవడంతో నష్టాలు భరించలేక సర్వీసులను అధికారులు నిలిపివేస్తున్నారు. తూర్పుకట్టకిందపల్లి, కోడిగుడ్లపాడు, తాతాయిపల్లి, నర్రమారెళ్ల, తదితర గ్రామాలకు బస్సులు వెళ్లిన దాఖలాలులేవు. ఆయాగ్రామాల నుంచి పామూరులోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలకు విద్యార్థులు వస్తుంటారు. తప్పనిసరి పరిస్థితిలో విద్యార్థులు ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది.

గత ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పేరుతో ఉన్న రోడ్లను ఇరువైపులా తవ్వారు. చప్టాలను తొలగించి నిర్మాణ పనులను అర్థంతరంగా వదిలివేశారు. దాంతో రోడ్డు సక్రమంగా లేదంటూ ఆర్టీసీ బస్సు సర్వీసులను అధికారులు నిలిపివేశారు. రెండు సంవత్సరాలపాటు అక్కంపేట, కంభాలదిన్నె, బోడవాడకు సర్వీసులు నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర చొరవతో అక్కంపేట, కంభాలదిన్నె, బోడవాడ, రేణిమడుగు, గ్రామాలకు బస్సు సర్వీసులు పునరుద్ధరించారు. మరికొన్ని కొన్ని గ్రామాలకు ఎప్పటినుంచో రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆదాయం రావడం లేదని సర్వీసులను నడపడం లేదు.

గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపే విషయంలో అధికారులు శ్రద్ధ వహించడం లేదనే విమర్శలు ఉన్నాయి. బస్సు రూట్లు ఉన్న గ్రామాలకు ఉదయం, సాయంత్రం మాత్రమే సర్వీసులు నడపడం వల్ల ఎలాంటి ప్రయోజనంలేదని గ్రామీణులు పేర్కొంటున్నారు. నిరంతరం అందుబాటులో ఉండే ఆటోలలో ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ అధికారులు గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉంది. ఆర్టీసీ అధికారులు ప్రణాళికబద్ధంగా వ్యవహరించి అన్ని గ్రామాలకు బస్సులు నడపాల్సిన అవసరం ఉంది. ఆదిశగా పాలకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





బాపట్ల క్రీడా వికాస కేంద్రంలో టగ్గాఫ్ వార్ పోటీలను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు



చంద్రబాబుతో మంత్రి లోకేశ్

సర్...సర్ అంటూ లోకేశ్

లోకేశ్ తండ్రి చంద్రబాబు. కానీ ప్రభుత్వ కార్యక్రమంలో చంద్రబాబును తండ్రిలా కాకుండా ముఖ్యమంత్రిలాగానే లోకేశ్ గౌరవించారు. పలు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ శాఖ మంత్రి అయిన లోకేశ్‌ను వివరాలు అడగడం.. వాటికి లోకేశ్ సర్.. సర్.. అంటూ సమాధానాలు చెప్పారు. వేదికపై కూడా సీఎం పలు సూచనలను మంత్రికి ఇవ్వడం ఆయన వినమ్రంగా అలాగే సర్ అనడంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆసక్తిగా గమనించారు. విద్యా సంబంధమైనది కార్యక్రమం కావడం సదరు శాఖ మంత్రిగా లోకేశ్ ఆహ్వానం మేరకు హాజరుకాగా, ప్రభుత్వ పెద్దగా ముఖ్యమంత్రి ఈ మీట్‌లో పాల్గొన్నారు.



పేరెంట్-టీచర్ మీట్‌కు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులు

నిరాడంబరంగా.. బడి సంబరం

- బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వేదికగా చదువుల పండుగ
- హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి లోకేశ్
- బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో పెండింగ్‌లోని నిర్మాణాలకు హామీ
- డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం అంటూ ముఖ్యమంత్రి పిలుపు
- అందరూ బాధ్యతతో ఉంటే విద్యార్థుల భవిష్యత్ బంగారు బాటేనన్న బాబు



విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న చంద్రబాబు, లోకేశ్



ముగ్గులను పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎంపీ కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే నరేంద్రవర్మ తదితరులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

బడి పండుగ. నిరాడంబరంగా, ఆసక్తికరంగా, విద్యార్థుల ను ఉత్సాహపరుస్తూ, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సూచనల మధ్య సాగింది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన మెగా పేరెంట్-టీచర్స్ మీటింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బాపట్ల మున్సిపల్ హైస్కూల్ వేదికగా శ్రీకారం చుట్టారు. నేతల హడావుడి లేకుండా.. హంగు ఆర్భాటాలకు తావులేకుండా.. అధికరదర్పం కాన రాకుండా.. కేవలం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థుల భవిష్యత్ బంగారుబాట కావాలంటే అందరూ బాధ్యత గా ఉంటేనే సాధ్యపడుతుందని ఈ మీట్ ద్వారా సందే శమిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రి లోకేశ్ దాదాపు మూడు గంటలపాటు విద్యార్థులు, తల్లి దండ్రులు, టీచర్ల మధ్య గడిపారు. విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు సవరించుకోవడం కోసం అర్థవంతమైన చర్చకు ఈ సమావేశం ఆస్కారమిచ్చింది. హైస్కూల్ లోని తరగతి గదుల్లోకి వెళ్లి నేరుగా విద్యార్థులను వారి తల్లిదండ్రులతో మాట్లాడిన ముఖ్యమంత్రి వారి లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను కూడా వివిధ అంశాలపై ప్రశ్నించారు. ఆ తర్వాత ముగ్గుల పోటీలను స్వయంగా లోకేశ్‌తో కలిసి పరిశీలించారు. ముగ్గులు బాగున్నాయంటూ మహిళలను ప్రశంసించారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో ఉన్న ముగ్గును పరిశీలించిన లోకేశ్ ఇదిముఖ్యమని వ్యాఖ్యా నించడంతో అక్కడ నవ్వులు విరబూశాయి. అనంతరం వేదిక వద్దకు వచ్చిన ముఖ్యమంత్రి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ముఖాముఖి నిర్వహించారు. డ్రగ్స్ వద్దు బ్రో అంటూ ఓ విద్యార్థి ఇచ్చిన సందేశం ముఖ్యమంత్రి చేత చప్పట్లు కొట్టించడంతో పాటు అందరూ డ్రగ్స్ వద్దు బ్రో అంటూ శృతి కలిపారు. సైబర్ మోసాల గురించి ఓ విద్యార్థిని చేసిన ప్రసంగం కూడా ఆలోచింప చేసింది. విద్యార్థులతో కలిసి చంద్రబాబు, లోకేశ్ నేలపైనే కూర్చొని సహపంక్తి భోజనాలు చేశారు.

పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్‌పై యుద్ధం

రాష్ట్రంలో డ్రగ్స్ అనే మాటే ఎక్కడా వినపడకూడదని చంద్రబాబు అన్నారు. పాఠశాల స్థాయి నుంచే డ్రగ్స్ మీద యుద్ధం ప్రారంభం కావాలన్నారు. గంజాయిని కొంతమంది పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశామని ఆ వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలిస్తామని తెలిపారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందంజలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల్లో హెల్త్ కార్డులు, ప్రోగ్రెస్ కార్డులతో పాటు విద్యార్థుల అటెండెన్స్ సమాచారాన్ని ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తామన్నారు. పిల్లలు స్మార్ట్ ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలని వీటి విషయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ కీలకమన్నారు. బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అన్ని వసతులతో తీర్చిదిద్దుతామని సీఎం హామీ ఇచ్చారు

చంద్రబాబు సూచనలు

- పిల్లల భవిష్యత్ బంగారు మయం కావాలంటే తల్లిదండ్రుల పాత్ర కీలకం. ఇందులో తల్లి పాత్ర మరింత ఎక్కువ. చిన్నప్పుడు నాకు చదువు చెప్పిన టీచర్‌ను ఇప్పటికీ గుర్తు పెట్టుకుంటాను. ఇదే మన సంస్కృతి గొప్పదనం.
- పిల్లల చదువునే తల్లిదండ్రులు ఆస్తిగా భావించాలి. పిల్లల భవిష్యత్ గురించి తల్లిదండ్రులు కలిసి కూర్చొని మాట్లాడుకుంటూ ఉండాలి.
- పిల్లలు విచ్చలవిడిగా సెల్‌ఫోన్ వాడకం శ్రేయస్కరం కాదు. ఈ విషయంలో తల్లిదండ్రులు ఎక్కువగా బాధ్యత తీసుకోవాలి.
- డ్రగ్ కోరల్లో నుంచి పిల్లలను కాపాడుకోవాలి. స్కూల్‌లో టీచర్లు, ఇంటి దగ్గర తల్లిదండ్రులు పిల్లల కదలికలను డేగకన్నుతో గమనిస్తూ ఉండాలి. అప్పుడే వారికి భద్రమైన భవిష్యత్ అందించగలం.
- పిల్లలు ఎవరు ఏదీ చెబితే దానని నమ్ముతారు. వారిని అనునిత్యం కాపాడుకుంటూ ఉండాలి.



తరగతి గదిలో చంద్రబాబు, లోకేశ్, ఎంపీ తెన్నేటి



ప్రోగ్రెస్ కార్డు పరిశీలిస్తూ విద్యార్థిని, తండ్రితో మాట్లాడుతున్న చంద్రబాబు

పేరెంట్ టీచర్ మీట్ ఓ చరిత్ర..

పేరెంట్ టీచర్ మీటింగ్‌లు ఓ చరిత్రగా నిలిచిపోతాయని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలలో ఉన్న సమస్యలు తెలుస్తాయని, పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందన్నారు. తమ ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదని, తాను మంత్రిని అయిన వెంటనే రంగులు తీసేయమని ఆదేశాలను జారీ చేశానని గుర్తు చేశారు. స్కూల్స్ లో జాబ్ మేళాలు తప్ప మరే ఇతర సంబంధం లేని కార్యక్రమాలు నిర్వహించకుండా చర్యలు చేపడతామన్నారు. 1 నుంచి 12 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.944 కోట్లతో సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్‌ను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం కింద లక్షలాది మంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలని ఇతర పనులు వేటికీ వారిని వినియోగించరాదని తెలిపారు.

ఉత్సాహ పర్చేవిధంగా పోటీలు...

విద్యార్థుల తల్లిదండ్రులను ఉత్సాహ పర్చేవిధంగా హైస్కూల్‌లో పోటీలు నిర్వహించారు. చంద్రబాబు, లోకేశ్ అధికారులతో కలిసి పోటీలను తిలకించారు. క్రీడా వికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన టగ్గాఫ్ వార్ పోటీలను ముఖ్యమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థుల తండ్రులు, అధికారులతో కలిసి ముఖ్యమంత్రి, లోకేశ్‌లు తాడు లాగారు. కార్యక్రమంలో ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, విద్యాశాఖ చీఫ్ సెక్రటరి కోన శశిధర్, కలెక్టర్ జె.వెంకటమురళి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయంగా.. ఆరా

- విద్యార్థులతో సరదాగా సీఎం చంద్రబాబు
- ప్రతి అంశంపై స్పందించి పరిష్కారంపై స్పష్టత
- విద్యార్థులు ఆడుతూ పాడుతూ చదువుకోవాలని సూచన
- విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మమేకం
- బాపట్ల మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి ముఖాముఖి

బాపట్ల, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల లక్ష్య మేంటో అడిగారు.. తండ్రుల ఆర్థిక పరిస్థితి తెలుసు కున్నారు.. విద్యార్థులకు వచ్చిన మార్కులపై ఆరా తీశా రు.. పిల్లల చదువునే ఆస్తిగా భావించాలని తల్లిదండ్రు లకు సూచన.. విద్యార్థుల భవిష్యత్తు మీ చేతిలోనే ఉందంటూ టీచర్లకు దిశానిర్దేశం.. బాపట్ల ఉన్నత పాఠశా లలో శనివారం జరిగిన మెగా పేరెంట్-టీచర్ మీటింగ్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో ముఖ్య మంత్రి చంద్రబాబు అధికార దర్పం లేకుండా ఆత్మీ యంగా కలిసిపోయి వివిధ అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులతో సీఎం మెలి గిన తీరు ఇంటి పెద్దను తలపించడంతో పాటు సొంత మనిషి తమ దగ్గరకు వచ్చి ఇబ్బందులు



వింటున్నారన్న అభిప్రాయం వారిలో కనిపిం చింది. సెల్‌ఫోన్, డ్రగ్స్‌కు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించడంతో పాటు వాటి నుంచి పిల్లల్ని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని సీఎం తెలిపారు. మొత్తంమీద ఆసక్తికరంగా.. దిశానిర్దేశం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,మంత్రి నారా లోకేశ్‌లు విద్యార్థులు, వారి తల్లులతో ముఖాముఖీగా మాట్లాడారు. డ్రగ్స్‌కు దూరంగా ఉందాం బ్రో... అంటూ విద్యార్థి జాన్‌ప్రకాష్ మాట్లాడిన తీరుకు ముఖ్యమంత్రి విశేషంగా స్పందించారు. ఇలా విద్యార్థులు చెప్పిన ప్రతి మాటకు ఎంతో ఓర్పుతో స్పందించి స్పష్టమైన హామీ ఇచ్చారు.

పూర్వవిద్యార్థి, విశ్రాంత ఆచార్యులు డాక్టర్ పీవీ కృష్ణయ్య: బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌లో అనేక మంది ప్రముఖులు విద్యనభ్యసించారు. ఇక్కడ చదివి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ డీన్‌గా పనిచేశాను.

ముఖ్యమంత్రి: అనేకమంది ఉన్నత స్థాయికి ఎదగడానికి విలువలతో కూడిన విద్యను అందుకోవడమే ప్రధానం. పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాను.

విద్యార్థిని షేక్.భాను: మా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ లేవు. వాటిని ఏర్పాటు చేయాలి.

ముఖ్యమంత్రి: హైస్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్‌లు, లైబ్రరీ ఏర్పాటుకు ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కృషి చేస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పాఠశాలలో వీటిని ఏర్పాటు చేసే బాధ్యత మంత్రి నారా లోకేశ్ తీసుకుంటారు.

విద్యార్థి పి.సంతోష్: పాఠశాలలో క్రీడలకు సంబంధించిన గ్రౌండ్ అభివృద్ధి చేసి ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుకునే అవకాశం కల్పించాలి. క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలి.

ముఖ్యమంత్రి: పాఠశాలలో క్రీడా ప్రాంగణం అభివృద్ధి చేస్తాం. విద్యార్థులు ఆడుతూ పాడుతూ చదువుకునే విధంగా చేస్తాం. కేవలం చదువులకే పరిమితం కాకుండా ఆటలతో కూడిన చదువు వల్ల విద్యార్థులు ఆనందంగా, ఇష్టంగా చదువుకుంటారు.

స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఎన్.హేమమాలిని: పాఠశాలలో ఏడేళ్ల క్రితం భవనం నిర్మించి పూర్తి చేయకుండా వదిలేశారు. భవనాన్ని పూర్తి చేయించి ప్రారంభించేలా ముఖ్యమంత్రి చొరవ చూపాలి. ఇక్కడ చదువుకునే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలి.

ముఖ్యమంత్రి: వచ్చే జూన్ నాటికి భవనం నిర్మాణం పూర్తి చేసి కొత్త భవనంలోనే తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటాం.

ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు: నానాటికి మానవ సంబంధాలు తరిగిపోతున్నాయి. విద్యార్థులు తోటి విద్యార్థులు, ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న విధానం సరిగాలేదు. పాఠ్యాంశాలలో నైతిక విలువలు పెంపొందించే పాఠాలు ఏర్పాటు చేయాలి.

ముఖ్యమంత్రి: నైతిక విలువలు చాలా ముఖ్యం. వీటిని పెంచేందుకు ప్రభుత్వం తరపున కౌన్సెలింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తాం. వారసత్వ సంపద భవిష్యత్ తరాలకు అందించేలా కృషి చేస్తాం. కెరీర్ గైడెన్స్‌పై చాగంటి కోటేశ్వరరావు ద్వారా కార్యక్రమాలు నిర్వహిస్తాం.

సెల్‌ఫోన్‌తో నష్టం



విద్యార్థిని పి.జోత్స్న : సెల్‌ఫోన్ల వినియోగం వల్ల విద్యార్థులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. దీనివల్ల చదువులో వెనుకబడిపోతున్నారు. సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. ప్రతి విద్యార్థి సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌ట్యాప్‌లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధపెడితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు.

సీఎం చంద్రబాబు : నేడు సమాజంలో సైబర్ నేరాలు పెద్ద సవాల్‌గా మారాయి. దీనిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం.విద్యార్థులు సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్లు, ల్యాప్‌ట్యాప్‌ల వినియోగాన్ని తగ్గించాలి. దీనికి తల్లిదండ్రుల సహకారం కూడా అవసరం.


డ్రగ్స్ వద్దు బ్రో..



విద్యార్థి జాన్‌ప్రకాష్: డ్రగ్స్‌కు దూరంగా ఉందాం బ్రో. నానాటికి మత్తుపదార్థాలు వినియోగిస్తూ విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చెడు స్నేహాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

సీఎం: ఇళ్ల దగ్గరే గంజాయి మొక్కలు పెంచే పరిస్థితి వచ్చింది. దీనిని సమూలంగా అరికట్టేందుకు ఈగల్ పేరుతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ తీసుకువచ్చాం. తనిఖీలు చేపట్టి మత్తుపదార్థాలు వినియోగించకుండా, విక్రయించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. తల్లిదండ్రులు కూడా పిల్లలు చేసే పనులను గమనిస్తూ ఉండాలి. ఎప్పటికప్పుడు వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వ్యసనాలకు దూరంగా ఉంచి భవిష్యత్‌కు ఉపయోగపడే కార్యక్రమాలు నేర్పించాలి. పిల్లల పనితీరుపై డేగకన్ను వేయాలి. లేకుంటే వారు నిజమైన తల్లిదండ్రులు కాదు. అన్ని జాగ్రత్తలు తీసుకుంటే తద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధ్యమౌతుంది. అదే నా ఆకాంక్ష.

ఉపాధి కోర్సులు కావాలి



విద్యార్థి అఖిల్ తల్లి కూచిపూడి ఝాన్సీరాణి: పాఠశాలలో ఉపాధి అవకాశాలు కల్పించే కోర్సులు ఏర్పాటు చేయాలి. కెరీర్ గైడెన్స్ ఇవ్వడం వల్ల వారికి మంచి భవిష్యత్ ఉంటుంది. పాఠశాలలో అలాంటి కార్యక్రమాలు నిర్వహించాలి.

ముఖ్యమంత్రి: ప్రతి ఇంటిలో ఒక పారిశ్రామికవేత్త రావాలి అలాంటి ఆలోచనలు ప్రతి ఒక్కరికి కలగాలనేది నా ఆకాంక్ష. ఆ దిశగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తాం. విద్యార్థులతో తల్లిదండ్రులు ప్రతిరోజు మాట్లాడి వారు ఏమి చదవాలి, గోల్ ఏమిటి అనేది తెలుసుకోవాలి.

10 డిజైన్ల ఓటింగ్‌లో పాల్గొన్న 9756 మంది

ఆప్షన్ - 4 డిజైన్‌కు ఓటు వేసిన వారు 3354 మంది

రెండో స్థానంలో నిలిచిన ఆప్షన్ - 10, మూడో స్థానంలో ఆప్షన్ - 8



సీఆర్‌డీఏ ఆఫీసుకు ఆప్షన్ నెంబర్ 4

తుళ్లూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): అమరావతిలో ఏపీసీఆర్‌డీఏ ప్రాజెక్టు బిల్డింగ్ డిజైన్లకు నిర్వహించిన పోలింగ్‌కు అనూహ్య స్పందన వచ్చింది. 10 డిజైన్లను ఇటీవలే వెబ్‌సైట్‌లో ఉంచి నచ్చిన డిజైన్‌ను ఎంపిక చేయాల్సిందిగా సీఆర్‌డీఏ అధికారులు ప్రజాభిప్రాయాన్ని కోరిన సంగతి తెలిసిందే. దీనికి వారం రోజులు గడువు నిర్దేశించారు. గడువు పూర్తి కావటంతో ప్రజాభిప్రాయాన్ని సీఆర్‌డీఏ అధికారులు శనివారం వెల్లడించారు. మొత్తం 9756 మంది డిజైన్ల ఎంపికలో పాల్గొన్నారు. అత్యధికంగా ఆప్షన్ - 4 డిజైన్‌కు ప్రజలు ఓటు వేశారు. ఆప్షన్ - 4 కు అత్యధికంగా 3,354 మంది ఓటు వేశారు. పోలైన మొత్తం ఓట్లలో 34.36 శాతం మేర ఆప్షన్ - 4 కే మొగ్గు చూపటం విశేషం. ఆప్షన్ - 10 డిజైన్ రెండో స్థానంలో నిలిచింది. ఆప్షన్ - 10 డిజైన్‌కు 3,279 ఓట్లు వచ్చాయి. ఆప్షన్ - 10కి కూడా దగ్గర దగ్గరగా 33.61 శాతం మేర ఓట్లు పడటం విశేషం. ఈ రెండు డిజైన్ల మధ్యన చాలా దగ్గర పోటీ నెలకొంది. ఆప్షన్ - 8 డిజైన్‌కు 1669 ఓట్లు వచ్చాయి. ఆప్షన్ - 8 మూడవ స్థానంలో నిలిచింది. ఇక వరుసగా చూస్తే నాల్గవ స్థానంలో ఆప్షన్ - 3, ఐదవ స్థానంలో ఆప్షన్ - 6, ఆరవ స్థానంలో ఆప్షన్ - 1, ఏడవ స్థానంలో ఆప్షన్ నెంబర్ - 7, ఎనిమిదవ స్థానంలో ఆప్షన్ - 9, తొమ్మిదవ స్థానంలో ఆప్షన్ - 2, పదవ స్థానంలో ఆప్షన్ - 5లు నిలిచాయి.

తెలుగు నాటకరంగ శిల్పి కేఎస్‌టీ శాయి

ఏపీ నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ

బాపట్ల, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తెలుగు నాటక రంగ చరిత్రలో సువర్ణ అధ్యాయాలు లిఖించిన నాటకరంగ నిర్మాణ శిల్పి కేఎస్‌టీ శాయి అని ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి చైర్మన్ కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ తెలిపారు. చరిత్ర పరిశోధకుడు మన్నె శ్రీనివాసరావు రచించిన నవరస నాట్య కళానిధి కేఎస్‌టీ శాయి అనే గ్రంథాన్ని బాపట్ల రోటరీ కల్యాణ మండపంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుమ్మడి మాట్లాడుతూ శాయి జీవిత చరిత్రను విశ్లేషణాత్మకంగా, పరిశోధనాత్మకంగా రచించడం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఏఎస్పీ విఠలేశ్వర్ మాట్లాడుతూ మహనీయుల చరిత్ర సామాజికులకు దిశ, నిర్దేశం చేసే దీపస్తంభంలాంటిదన్నారు. చైతన్య విద్యాసంస్థల ఏజీఎమ్ ఈమని దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి లలితకళలు, నాటకకళ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారుడు యార్లగడ్డ సత్యనారాయణ, సినీ రచయత బుర్రా సాయిమాధవ్, కొత్తపల్లి శ్రీనివాసరావు, వంకాయలపాటి హరిబాబు, డాక్టర్ రావూరి వీరరాఘవయ్య, మట్టా రాజా, వెంకటరామప్రసాద్, ఆకురాతి మురళీకృష్ణ, వై.ఎస్.కృష్ణేశ్వరరావు, అంబటి మురళీకృష్ణ, సంకా వెంకటరామ్‌కుమార్, భాగి కృష్ణమూర్తి, బందాబాబు పాల్గొన్నారు.



పుస్తకావిష్కరణ చేస్తున్న ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు



పంగులూరు మండలం చందలూరు గ్రామంలో ప్రభుత్వ కార్యాలయ భవనాలను ప్రారంభిస్తున్న మంత్రి గొట్టిపాటి

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి గొట్టిపాటి రవికుమార్

పంగులూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన పంచాయ కార్యాలయం, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, రైతు సేవా కేంద్ర నూతన భవనాలతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 30 లక్షలతో నిర్మించిన పలు సీసీ రోడ్లను మంత్రి రవికుమార్ శనివారం ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేసిందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ. స్వరూపారాణి, మాజీ జడ్‌పీటీసీ సభ్యులు కె.వి. సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పెంట్యాల కృష్ణారావు, ఎంపీటీసీ వాసవి. వైద్యాధికారి డాక్టర్ శివచెన్నయ్య, పీఆర్ ఏఈ హనుమంతరావు, ఈవోఆర్డీ, సుమంత్, ఏపీవో సంతోషం, టీడీపీ మండల అధ్యక్షులు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు, గ్రామ నేతలు పాల్గొన్నారు.

అంకిత భావంతో సేవలు అందించాలి

పంగులూరు, : నూతనంగా ఉద్యోగం పొందిన అంగన్‌వాడీ హెల్పర్లు కేంద్రాలలో సేవా భావంతో పని చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచించారు. మండలంలోని చందలూరు గ్రామంలో కొరిశపాడు, సంతమాగులూరు ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో జిల్లా కమిటీ ద్వారా ఎంపికయిన ఆరుగురు మహిళలకు శనివారం మంత్రి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. అద్దంకి, కొరిశపాడు మండలాలకు చెందిన కోండ్రు నవోమి, తన్నీరు అంజలి, పెసలా భారతి, సంతమాగులూరు ప్రాజెక్ట్ పరిధిలో డి.పావని, ఇండ్ల అంజలి, వి.మాధవిలకు నియామక పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవోలు ఎ.కృష్ణకుమారి, సుధ, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పాఠశాలల్లో పండుగ

● కోలాహలంగా సాగిన పీటీఎంలు

● ఉత్సాహంగా పాల్గొన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

● కొండపి, సింగరాయకొండ మండలాల్లో మంత్రి డాక్టర్ స్వామి

● ఇతర చోట్ల ఎమ్మెల్యేలు హాజరు

● ఆటపాటలతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమాలు

ఒంగోలు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం సందడి నెలకొంది. కూటమి ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. విద్యాలయాల్లో పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ పేరిట సరికొత్త కార్యక్రమాన్ని చేపట్టింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఆయా పాఠశాలల్లో పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆడిపాడారు. ఆటల పోటీలలో పాల్గొన్నారు. అలాగే పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల భవిష్యత్, విద్యాబోధన తదితర అంశాలపై సమావేశాలను నిర్వహించారు. మధ్యాహ్నం అందరూ కలిసి సహపక్తి భోజనాలు చేశారు. అదేసమయంలో మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నిరోధంపై పలు ప్రాంతాల్లో పోలీస్ అధికారులు పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆదేశాలతో వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు తమ ప్రాంతంలోని పాఠశాలల్లో జరిగిన



సింగరాయకొండ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న మంత్రి స్వామి, కలెక్టర్ అన్సారియా

ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి, అనంతరం విద్యార్థుల భవిష్యత్, ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు ఇస్తున్న ప్రాధాన్యత, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. స్థానికంగా తల్లిదండ్రులు, గ్రామస్థాయి భాగస్వామ్యంపై పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేశారు.

మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు హాజరు

ఇందులోభాగంగా జిల్లాకు చెందిన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తన నియోజకవర్గ పరిధిలోని సింగరాయకొండలోని జడ్పీ హైస్కూలు, కొండపిలోని గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమాల్లో మంత్రితో పాటు కలెక్టర్ తమీమ్ అన్సారియా కూడా హాజరయ్యారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ఒంగోలులోని పీవీఆర్ బాలికల హైస్కూలులో పాల్గొనగా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని ప్రకాశం కాలనీలోని ప్రాథమిక పాఠశాల, అలాగే కొత్తపట్నంలోని జడ్పీ హైస్కూలులో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్. విజయకుమార్ మద్దిపాడు మండలం గుండ్లాపల్లి, నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు హైస్కూలులో పాల్గొనగా ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య జరుగుమల్లి మండలం చిరికూరపాడు హైస్కూలులో పాల్గొన్నారు.

విద్యార్థులే దేశ సంపద

తలిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో ఎమ్మెల్యే కొండయ్య

చీరాలటౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నేటి విద్యార్థులే రేపటి దేశ సంపద అని వారిని చెడు మార్గాలకు వెళ్లకుండా సన్మార్గంలో నడుపుదామని చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అన్నారు. స్థానిక ఎస్ఆర్అండ్‌పీఎం, ఈపూరుపాలెం బాలుర ఉన్నత పాఠశాల, ఏపీ మోడల్ స్కూళ్లల్లో శనివారం ఏర్పాటు చేసిన తలిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తొలుత అన్ని పాఠశాలల్లో ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్ కోసం చక్కనైన ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఆర్వో ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అలాగే వెలుగు కార్యాలయంలో ఏపీఎం మధుబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్‌చేశారు. అలాగే పేరాల ఏఆర్ఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లిడ్‌క్యాప్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట చేనేత సహకార సంఘాల సమైక్య చైర్మన్ సజ్జా హేమలత, టీడీపీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.



కోటా శ్రీనివాసరావు,ప్రసన్న దంపతులను సత్కరిస్తున్న విద్యార్థులు

పర్చూరులో..

పర్చూరు,డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): విద్యాలయాలు దేవాలయాలని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశం నిర్వహించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఆయా కార్యక్రమాల్లో పాల్గొన్న నేతలు ఆకాంక్షించారు. స్థానిక ఎస్టీ గురుకుల పాఠశాలలో కోటా శ్రీనివాసరావు, ప్రసన్న దంపతులను విద్యార్థులు శాలు వా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాలలో విద్యాకమిటీ చైర్మన్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

39 పాఠశాలల్లో సమావేశం

ఇంకొల్లు :మండలంలోని మొత్తం 39 పాఠశాలల్లో శనివారం పేరెంట్,టీచర్స్ సమావేశం జరిగింది.ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశానికి మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మండల ప్రతేకాధికారి రమేష్,ఎంపీడీవో శ్రీనివాసరావు,ఉపాధ్యాయసిబ్బంది,పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొండయ్యకు ఘన స్వాగతం పలుకుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయికి..

మార్టూరు : చదువుతోపాటు క్రమశిక్షణతో విద్యార్థులు మెలిగినపుడు వారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుతారని ఎంఈవో వస్రాం నాయక్ అన్నారు. మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశం సందర్భంగా శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత, జడ్పీ హైస్కూళ్లలో ఉపాధ్యాయులు ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని రాజుగారిపాలెం, యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, జడ్‌పి హైస్కూళ్లలో కార్యక్రమాలను నిర్వహించారు.



మార్టూరు మండలం రాజుగారిపాలెం ప్రాథమిక పాఠశాలలో మాట్లాడుతున్న ఎంఈవో వస్రాంనాయక్



దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న ఏలూరి, విజయ్‌కుమార్

వ్యక్తులుగా సాధించలేనిది

సంఘంగా సాధించవచ్చు

చినగంజాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి) : వ్యక్తులుగా సాధించలేనిది సంఘంగా సాధించవచ్చుని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. మండల కార్యాలయాల అవరణలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని విభిన్న ప్రతిభావంతుల గ్రూపు సభ్యులకు శనివారం జరిగిన రుణాలు, ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీఎం గద్దె సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి, మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్‌కుమార్‌తో కలిసి 22 దివ్యాంగుల గ్రూపులకు రూ.30లక్షల రూపాయల చెక్కులు, 11 మంది దివ్యాంగులకు రూ.50 వేల రూపాయిల విలువ చేసే ఎలక్ట్రికల్ ట్రై సైకిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కూటమి టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సంఘం నిధులొచ్చాయ్!

● జిల్లాకు రూ.40.84 కోట్లు కేటాయింపు

● కునారిల్లుతున్న పంచాయతీలకు ఊరట

● వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీలు నిర్వీర్యం

● రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మెరుగు

● గ్రామాల్లో వివిధ పనులకు వినియోగించుకునేందుకు అవకాశం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలను ఆర్థికంగా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. అందులో భాగంగా వరుసగా ఆర్థిక సంఘం నిధులను ఠంచన్‌గా విడుదల చేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు నిధులు ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ లాగేసుకోవడంతో పంచాయతీల్లో నిధులు లేక ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడింది. వైసీపీ ప్రభుత్వంలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగడంతో 80శాతం మంది ఆ పార్టీ సానుభూతిపరులే సర్పంచ్‌లుగా గెలుపొందారు. అప్పటికే పంచాయతీల్లో ఉన్న నిధులను రాష్ట్రప్రభుత్వం లాగేసుకోవడంతో పాలకవర్గాలు దిష్టిబొమ్మల్లా మారాయి. ఇంకోక వైపు కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్ చార్జీలు, పారిశుధ్య కార్మికుల జీతాల పేరుతో వాడేసుకుంది. ఇంకోకవైపు గ్రామాల్లో తమ పట్టును నిలుపుకొనేందుకు పాలకవర్గాలు పలురకాల అభివృద్ధి పనులు చేసి డబ్బులు రాక అప్పుల పాలయ్యారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పంచాయతీలను బలోపేతం చేసేందుకు శ్రీకారం చుట్టింది.

నేరుగా పంచాయతీలకే నిధులు

కేంద్రప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను కూటమి ప్రభుత్వం నేరుగా పంచాయతీ బ్యాంకు అకౌంట్లకు జమచేస్తోంది. అందులోభాగంగా జిల్లాలోని 729 గ్రామపంచాయతీలకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి త్రైమాసికం కింద జిల్లాకు రూ.40.84కోట్లు మంజూరు చేసింది. ఆ నిధులను జనాభా ప్రతిపాదికన పంచాయతీలకు కేటాయించారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.50వేల నుంచి రూ.5లక్షల వరకు అకౌంట్లలో పడ్డాయి. దీంతో ఇప్పటివరకు ఎలాంటి నిధులు లేక కునారిల్లుతున్న గ్రామపంచాయతీలకు ఊరట కలిగింది. ఈ నిధులతో గ్రామాల్లో పారిశుధ్యంతోపాటు అత్యవసర పనులకు వినియోగించుకునేందుకు అవకాశం ఏర్పడింది. జిల్లాకు బేసిక్ గ్రాంటు రూ.16.33 కోట్లు, టైడ్ గ్రాంటు కింద రూ.24.50 కోట్లు మంజూరయ్యాయి.

కూటమి ప్రభుత్వం వచ్చాక రెండోసారి..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు నెలలకు గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడో త్రైమాసిక ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాగా ఇప్పుడు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొదటి విడత నిధులు మంజూరు చేశారు. టైడ్ నిధులను ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగునీటి సరఫరా, రహదారులు వంటి పనులకు ఖర్చుచేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. అయితే ఈ నిధులను నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే అన్‌టైడ్ నిధుల నుంచి పదిశాతం విద్యుత్ బకాయిలను ఖచ్చితంగా చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణ, కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు, ఇతర సామగ్రి కొనుగోలు, ప్రభుత్వ పాఠశాలల భవనాల మరమ్మతులు, ఆట స్థలాల అభివృద్ధి పనులను చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

కార్మికుల సమస్య పరిష్కారానికి కృషి

ఒంగోలు కార్పొరేషన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ మేస్త్రీలు, చెత్త సేకరణ ఆటో డ్రైవర్ల సమస్యలను రెండు రోజుల్లో పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హామీ ఇచ్చారు. మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణంలో ధర్నా నిర్వహించారు. అనంతరం కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశానికి విచ్చేసిన దామచర్లకు వారు వినతిపత్రం అందజేశారు.

రేపు సర్పంచ్‌ల సంఘం సమావేశం

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ని పంచాయతీ సర్పంచ్‌ల సంఘం సమావేశం ఆదివారం ఉదయం పదిన్నరగంటలకు ఒంగోలులోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో జరుగుతుందని సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.



మంచు దుప్పట్లో చీరాల రైల్వేస్టేషన్



మంచు తెరలను చీల్చుకుంటూ వచ్చిన పాసింజర్ రైలు



జాతీయ రహదారిపై లైట్లు వేసుకొని వస్తున్న వాహనాలు

చీరాలను కమ్మేసిన పొగమంచు

● రాకపోకలకు ఇబ్బందులు పడిన వాహన దారులు

చీరాలటౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చీరాల ప్రాంతాన్ని శనివారం పొగమంచు కమ్మేసింది. శీతాకాలం కావడంతో చలి తీవ్రతకూడా అధికంగానే ఉంది. పొగ మంచు కారణంగా జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న వాహనాలు సైతం కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ఉదయం 8 గంటల వరకు మంచు తీవ్రత అధికంగానే కనిపించింది.

క్రీడాకారులుగా కష్టపడండి

● కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

● హాజరైన మాజీ ఎంపీ మురళీమోహన్, ఎంపీ మాగుంట

సంతనూతలపాడు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): 'క్రీడాకారులుగా కష్టపడి ఆడండి. దేశం పేరు నిలబెట్టే స్థాయిలో విజయం సాధించేందుకు కృషిచేయండి. మిమ్మల్ని ప్రోత్సహించే బాధ్యత మాది. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, నేను అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తాము' అని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యునికేషన్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం రాత్రి ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో సూదనగుంట కోటయ్యచౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ 71వ ఆంధ్ర సీనియర్ పురుషులు, మహిళల కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తొలుత 25 జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు జెండాలతో మార్చ్‌ఫాస్ట్ చేసి తమని తాము పరిచయం చేసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కేంద్రమంత్రి మాట్లాడుతూ సూదనగుంట కోటయ్యచౌదరి, ఆదిలక్ష్మి మెమోరియల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎన్ఆర్ఐ డాక్టర్ సూదనగుంట రాఘవేంద్రప్రసాద్ తెలుగు జాతి కీర్తిని ఖండాంతరాలకు తీసుకువెళ్లారన్నారు. సాహిత్యం, సంస్కృతి, వివాహబంధాల ప్రాముఖ్యతను ప్రేమాక్షరాలతో ముడివేసిన కవిగా కూడా ఆయన పేరు తెచ్చుకున్నారని తెలిపారు. విదేశాల్లో ఉన్నప్పుడే ఆయన గురించి ప్రత్యక్షంగా చూశానన్నారు. అటువంటి వ్యక్తి కబడ్డీ పోటీలను ఏర్పాటు చేసి రాష్ట్రస్థాయిలో ప్రతిభచూపిన క్రీడాకారులను సంతనూతలపాడుకు తీసుకు రావడం అభినందనీయమన్నారు. తన సొంత నిధులతో పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు.

గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

అనంతరం సినీ నటుడు మురళీమోహన్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించేందుకు సూదనగుంట కుటుంబం కృషిచేయడం అభినందనీయమని తెలిపారు. చిన్నపుడు తాను చెడుగుడు అంటూ ఆడేవారిమని, అదే ఇపుడు కబడ్డీ అయిందన్నారు. రాఘవేంద్రప్రసాద్ తనకు మంచి ఆత్మీయుడని, ఆయన గ్రామీణ క్రీడలను పోత్సహించడం మంచి పరిణామని తెలిపారు. ఇలాంటి పోటీలతో మంచి క్రీడాకారులను తయారుచేసేందుకు అవకాశముందన్నారు.

ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తే దేశం గర్వించదగ్గ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. అనంతరం కేంద్రమంత్రి పెమ్మసాని, సినీనటుడు మురళీమోహన్‌లు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలను ప్రారంభించారు.



ప్రకాశం, కర్నూలు జిల్లాల జట్ల మధ్య కబడ్డీ మ్యాచ్‌ను తిలకిస్తున్న కేంద్ర మంత్రి పెమ్మసాని, మాజీ ఎంపీ మురళీమోహన్

అనంతరం తొలి పోటీగా బరిలోకి దిగిన ప్రకాశం, కర్నూలు జట్ల మధ్యన జరిగిన పోటీలను ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి వీక్షించారు. పోటీలకు ముందు కేంద్ర మంత్రి పెమ్మసాని, సినీనటుడు మురళీమోహన్ సరదాగా క్రీడాకారుల ముందు తొడకొట్టి సందడి చేశారు. కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు బీఎన్.విజయ్‌కుమార్, ఉగ్రనరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, ఎస్పీ ఏఆర్.దామోదర్, జేసీ గోపాలకృష్ణ, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, తహసీల్దార్ ఆదిలక్ష్మి, రాష్ట్ర క్రీడల నిర్వాహకులు సూదనగుంట క్రిష్ణమూర్తి, మందాడి వెంకటేశ్వర్లు, ముప్పరాజుశ్రీనివాసరావు, పావులూరి నారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు.



రెండు రోజుల క్రితం పోలీసులు పట్టుకున్న గ్రానైట్ లారీలు (ఫైల్)

గ్రానైట్ అక్రమ తరలింపుపై పోలీసు నిఘా

● రెండు రోజులుగా ముమ్మర తనిఖీలు ● రూ.9.50 లక్షలు జరిమానా వసూలు

ఒంగోలు క్రైం, డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): గ్రానైట్ పలకలు అక్రమ తరలింపులో మరో దందా వెలుగుచూసింది. బిల్లులు మాటున పరిమితికి మించి కంటైనర్లలో సరుకును తరలిస్తున్నారు. ఈ తరహా వ్యవహారం ఏళ్లతరబడి జరుగుతున్నా.. ఇటీవల పోలీసు తనిఖీలలో అక్రమాలు బట్టబయలయ్యాయి. గురు, శుక్రవారాలలో అనుమానంతో పోలీసులు తనిఖీలు చేసి సంతనూతలపాడులో 15, చీమకుర్తిలో 11 గ్రానైట్ కంటైనర్లను నిలిపివేశారు. ఎస్ఎన్‌పాడులో నిలిపివేసిన 15 కంటైనర్ల నుంచి రూ.9.4లక్షల జరిమానా వసూలు చేశారు. అంటే బిల్లులు ఉన్నప్పటికీ పరిమితికి మించి గ్రానైట్ పలకలు రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు. రోజుకు సరాసరి 25 కంటైనర్లు వెళితే.. వాటిలో పరిమితికి మించి సుమారుగా 20 వేల చదరపు అడుగుల స్లాబులను అక్రమంగా తరలిస్తున్నారు. అంటే నెలకు 6 లక్షల చదరపు అడుగులు అక్రమంగా తరలిపోతోంది. అంటే సుమారుగా రూ.50లక్షలు నెలకు, ఏడాదికి రూ.6 కోట్ల మేర ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది.

అక్రమ రవాణా ఇలా...

కంటైనర్లలో గ్రానైట్ పలకలు తరలిస్తుంటారు. ఒక్కో కంటైనర్‌లో 4,200 చదరపు అడుగులు అంటే 12 క్యూబిక్ మీటర్లు గ్రానైటు తరలించేందుకు అనుమతులు తీసుకొని ప్రతి లారీలో అదనంగా సరుకును తరలించడం పరిపాటిగా మారింది. అయితే నిబంధనల ప్రకారం 10శాతం అదనంగా ఉంటే ఎలాంటి జరిమానా వేయారు. బిల్లు ప్రకారం 4,200, అదనంగా 420 చదరపు అడుగుల వరకు అనుమతి ఇస్తారు. ఆపైన ఒక్క శాతం ఉన్నా మొత్తానికి జరిమానా విధించవచ్చు. అయితే కొందరు వే బిల్లులు తీసుకుని రాయల్టీ చెల్లించినా పరిమితికి మించి అక్రమంగా రవాణా చేస్తున్నారు.

రూ.9.40 లక్షల జరిమానా వసూలు

సంతనూతలపాడులో నిలిపిన కంటైనర్లకు రూ.9.40లక్షలు జరిమానాను మైనింగ్ శాఖ అధికారులు వేశారని ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్ తెలిపారు. తాము నిలిపివేసిన కంటైనర్ల బిల్లులను పరిశీలన నిమిత్తం మైనింగ్ అధికారులకు పంపిచామన్నారు. పరిమితికి మించి అక్రమంగా గ్రానైట్ తరలిపోతున్నట్లు గుర్తించిన మైనింగ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు అందుకు సంబంధించి జరిమానా విధించారన్నారు.

చీమకుర్తిలో 11 కంటైనర్లు నిలిపివేత

చీమకుర్తిలో పోలీసులు శుక్రవారం రాత్రి 11 కంటైనర్ లారీలను నిలిపివేసి పరిశీలిస్తున్నారు. అందుకు సంబంధించి మైనింగ్ అధికారులు కంటైనర్లలో ఉన్న సరుకు కొలతలు తీశారు. బిల్లులో ఉన్న పరిమాణం కంటే అధికంగా ఉన్నట్లు గుర్తించారు. వాటికీ జరిమానా విధిస్తున్నారు.

సైనికుల త్యాగాలు వెలకట్టలేనివి

● కలెక్టర్ తమీమ్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సైనికుల త్యాగాలు వెలకట్ట లేనివని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. వారి సంక్షేమానికి అందరూ కలిసికట్టుగా కృషిచేయాలన్నారు. సైనిక దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం కలెక్టరేట్‌లో పతాక నిధికి విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైనిక పతాక నిధికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారాన్ని అందించాలన్నారు. సైనిక సంక్షేమశాఖ అధికారి ఎం. రజనీకుమారి మాట్లాడుతూ ప్రతి ఏటా మాజీ సైనికుల సంక్షేమం కోసం పతాక నిధి పేరుతో విరాళాలు సేకరిస్తామన్నారు. మాజీ సైనికుల సంఘం ప్రతినిధి వేణుగోపాల్ మాట్లాడుతూ మాజీ సైనికులు, పింఛన్ అందని సైనికుల సంక్షేమం కోసం పతాక నిధి ద్వారా విరాళాలు సేకరిస్తామన్నారు. అంతకు ముందు కలెక్టర్ మాజీ సైనికులకు మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో లెఫ్టినెంట్ కల్నల్ కృపావల్లి, కెప్టెన్ పార్వతమ్మ, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు నెప్పల్లి నాగేశ్వరరావు, కేసీహెచ్ పుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



జ్ఞాపికలు అందుకున్న మాజీ సైనికులతో కలెక్టర్ అన్సారియా

అవీ..ఇవీ



రెవెన్యూ సదస్సులో పాల్గొన్న తహసీల్దార్ గోపీకృష్ణ, అధికారులు

అర్జీలకు తక్షణ పరిష్కారం

- తహసీల్దార్ గోపీకృష్ణ

చీరాలటౌన్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : గ్రామ రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను తక్షణమే విచారణ జరిపి పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని చీరాల మండల తహసీల్దార్ గోపీకృష్ణ అన్నారు. శనివారం కావూరివారి పాలెం, దేవినూతల గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. ఈసందర్భంగా కావూరివారి పాలెం 31, దేవినూతల 15 అర్జీలను స్వీకరించారు. వీటిపై విచారణ జరిపి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ బ్రమణయ్య, ఆర్‌ఐ నాగకుమార్, ఏవో సుమతి, ఎండోమెంట్ ఏసీ సూర్యప్రకాశరావు, ఈవో శివనాగదాసు, వీఆర్వోలు సోమయ్య, రాంబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.



స్వామి వార్ల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

వైభవంగా స్వామి వార్ల కల్యాణం

- భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు

పర్చూరు,డిసెంబరు7(ఆంధ్రజ్యోతి):మండలంలోనిపర్చూరు,ఉప్పుటూరు,నాగులపాలెం గ్రామాల పొలిమేరల్లో ఉన్న శ్రీసుబ్రమణ్యేశ్వరస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల కల్యాణం శనివారం కమిటీ సభ్యులు వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో మహిళలు విచ్చేశారు. తొలుత నాగేంద్రస్వామి పుట్టలో మహిళలు పాలు పోసి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారి కల్యాణాన్ని భక్తులు తిలకించారు. కార్యక్రమం అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.



ఎమ్మెల్యే ఏలూరికి వినతిపత్రం అందజేస్తున్న 104 ఉద్యోగులు

104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

చినగంజాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి) : ప్రతి నెలా వేతనాలు సక్రమంగా చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని 104 డీఈవో పొదిలి రాఘవ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన బడి పండుగ కార్యక్రమానికి వచ్చిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావుకు ఆయన 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. 2020 తరువాత విధుల్లో చేరిన డ్రైవర్, డీఈవోలకు ఉద్యోగ భద్రత కల్పించి జీవో నెంబరు 7 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు.



ఇరుముడులతో అయ్యప్పలు

శబరిమలకు అయ్యప్పలు

మార్టూరు,డిసెంబరు7(ఆంధ్రజ్యోతి):స్థానికంగా పడమర బజారున శ్రీరుక్మాబాయి సమేత పాండురంగ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం నుంచి శనివారం 60 మంది అయ్యప్ప స్వాములు గురుస్వామి తిరుమల శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇరుముడులు కట్టుకొని శబరిమలకు బయలుదేరివెళ్లారు. దేవస్థాన కమిటీ చైర్మన్ సకల ఆంజనేయులు పర్యవేక్షణలో దేవస్థానంలో స్వాములకు రోజూ సద్దిపూజా కార్యక్రమాలను నిర్వహించారు.

నేడు అయ్యప్ప స్వామి అఖండ పడి పూజ

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం అద్దంకిలోని కన్యకాపరమేశ్వరి దేవస్థానం వద్ద అఖండ పడి పూజా కార్యక్రమం జరుగుతుందని వాసు గురుస్వామి తెలిపారు. ఉదయం 6.05 గంటలకు కాషాయ ధ్వజారోహణ, స్వదేశీ గోపూజ, 8.05 గణపతిపూజ, పుణ్యాహావాచన, 9.05 గంటలకు స్వామి వారికి గుండికా నది స్నానం, 10.05 గంటలకు నగరోత్సవము, 12.05 గంటలకు ఏకాదశ అభిషేకములు, సాయంత్రం 6.35 గంటలకు సత్సంగం, 8.35 నుంచి పుష్పార్చన, పడి పూజ, భజన కార్యక్రమాలు జరుగుతాయని వాసు గురుస్వామి తెలిపారు.

కంటి అద్దాల పంపిణీ

పంగులూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : స్థానిక రోటరీ భవన్‌లో ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులకు కంటి అద్దాలు అందజేశారు. శంకర్ నేత్రాలయ పెదకాకానికి చెందిన నేత్ర వైద్యులు డాక్టర్ మేఘన శస్త్ర చికిత్స చేయించుకున్న రోగులకు ముందుగా కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి కంటి అద్దాలు అందించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ క్యాంప్ చైర్మన్ వీరరాఘవయ్య, క్లబ్ కార్యదర్శి డాక్టర్ వీరనారాయణ, వైద్యశాల సిబ్బంది, క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

మిర్చి రైతుకు ధరాఘాతం

- దగా చేస్తున్న వ్యాపారులు
- ముందస్తు పెట్టుబడులతో కట్టడి
- నష్టపోతున్న అన్నదాతలు

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): పచ్చి మిర్చి రైతులు ఏటా దగా పడుతూనే ఉన్నారు. పెట్టుబడుల కోసం వారు స్థానికంగా ఉండే ఎరువుల దుకాణాల వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. దీంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వారు అడిగిన ధరలకే ఇవ్వాల్సిన పరిస్థితి నెలకొంది. సంతమాగులూరు మండలం కొమ్మాలపాడులో అత్యధిక శాతం చిన్న, సన్నకారు రైతులు కావటంతో పెట్టుబడులు కోసం స్థానిక వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. దిగుబడులు వచ్చిన తరువాత పచ్చిమిర్చి స్థానిక వ్యాపారులకే విక్రయించే ఒప్పందంతో రైతులకు ముందస్తు పెట్టుబడులు పెడుతున్నారు. రైతుల అవసరాన్ని ఆసరాగా తీసుకున్న వ్యాపారులు ధరలను ఇష్టానుసారం తగ్గించి కొనుగోలు చేస్తున్నారు.

బయట మార్కెట్‌లో ఉన్న ధరలను పరిగణనలోకి తీసుకోకుండా స్థానిక వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలను మరింత తగ్గిస్తున్నారు. బయట వ్యాపారులను రాకుండా అడ్డుకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కష్టించి పండించిన పచ్చిమిర్చి దళారులు అడిగిన ధరకే ఇవ్వక తప్పని పరిస్థితి. ఒక్కో క్వింటాకు మూడు నుంచి నాలుగు వేల రూపాయల వ్యత్యాసం ఉంటోంది. ఈ క్రమంలో పచ్చి మిర్చి సాగు చేసే రైతులు ఏటా ఆందోళన చేయడం మామూలైంది. అయినప్పటికీ వ్యాపారులు, దళారులలో మార్పు మాత్రం రావటం లేదు. ధరలు తగ్గిస్తుండటంతో పెట్టిన పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం కూడా కొమ్మాలపాడులో రైతులు నామ్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. తాము తీవ్రంగా నష్టపోతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధుల నుంచి స్పందన ఉండటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్‌యార్డు ఆధ్వర్యంలో పచ్చి మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అదే సమయంలో దళారులు ఇష్టానుసారం ధరలు తగ్గించకుండా అధికారులు చర్యలు చేపట్టాలని, సాగు పెట్టుబడులకు బ్యాంకులు రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



మార్కెట్‌కు తరలించేందుకు సిద్ధంగా ఉంచిన మిర్చి బస్తాలు



కొమ్మాలపాడులో నామ్ రోడ్డు పై రాస్తారోకో చేస్తున్న రైతులు

విద్యతోనే సమ సమాజం

- ప్రభుత్వం, దాతలు కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలి
- ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంలో మంత్రి గొట్టిపాటి

పంగులూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) :విద్య ద్వారానే సమ సమాజం సాధ్యమవుతుం దని, విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన శ్రద్ధ చూపాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం గిరిజ అధ్యక్షతన శనివారం జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో మంత్రి పాల్గొని పాఠశాల అవసరాలను, సాధించిన ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో రెండు నియోజకవర్గాల పరిధిలోని మూడు మండలాలకు చెందిన 13 గ్రామాలకు చెందిన 436 మంది విద్యార్థులు చదువుతున్నారని, 12 సెక్షన్లు నిర్వహిస్తున్న పాఠశాలలో తరగతి గదుల కొరత ఉందని, విద్యార్థులకు భోజనశాల ఏర్పాటుతో పాటు, క్రీడా ప్రాంగణం అభివృద్ధి, సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయాలని హెచ్‌ఎం గిరిజ మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పదో తరగతిలో సాధించిన ఫలితాలను అడిగి తెలుసుకున్న మంత్రి రవికుమార్ ప్రతి పాఠశాలలో 70 శాతం మార్కులతో నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు, విద్యాధికారులు కృషి చేయాలన్నారు. నూజెళ్ళపల్లి చందలూరు విద్యార్థులు ప్రధాన కూడలి నుంచి పాఠశాలకు చేరుకునేందుకు కాలినడకన ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు కోరగా ఆర్టీసీ డీఎంతో మాట్లాడిన మంత్రి పాఠశాల సమయంలో బస్సులో విద్యార్థులను చేరవేసేలా ఏర్పాటు చేశారు. స్టడీ అవర్ పూర్తయిన తర్వాత పాఠశాల నుంచి చీకటిలో వెళ్లలేక పిల్లలు ఇబ్బంది పడుతున్న విషయంపై మంత్రి స్పందిస్తూ ఆ మార్గంలో విద్యుత్ స్తంభాకు వీధిలైట్ల ఏర్పాటుకు చర్యలు చేపపట్టాలని ఆశాఖ అధికారులు, పంచాయతీ సిబ్బందికి ఆదేశాలిచ్చారు.





ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ (ఇన్‌సెట్లో) జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతున్న విద్యార్థి తండ్రి శ్రీనివాసరావు

జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

పదవతరగతి పూర్తయిన తర్వాత తమ పిల్లలను బయటకు పంపి కార్పొరేట్ కళాశాలల్లో చదివించే స్థోమత తమకు లేదని, రైతువారీగా అనేక ఇబ్బందులు పడుతున్న తమ పిల్లలను చదివించుకునేందుకు ప్రభుత్వమే జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి ఆదుకోవాలని పాఠశాల విద్యార్థి తండ్రి శ్రీనివాసరావు మంత్రిని కోరారు. ఈ విషయమై చర్చిం చి తగు నిర్ణయం తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. చందలూరు ఉన్నత పాఠశాల ఏర్పాటులో తన పెదనాన్న, కీర్తిశేషులు గొట్టిపాటి హనుమంతరావు కృషిని గుర్తు చేసుకుంటూ దాతల చిత్ర పటాలకు నివాళులర్పించారు. పాఠశాల బాలికలు ప్రదర్శించిన యోగాసన కార్యక్రమాలను మంత్రి ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో పాటు గ్రామనాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

- శ్రీనివాసరావు, విద్యార్థి తండ్రి కొణికి

విద్యావ్యవస్థలో నూతన అధ్యాయానికి నాంది

పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు

చినగంజాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం విద్యావ్యవస్థ చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికిందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం డి.రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ భవిష్యత్ పాఠశాల గదుల్లోనే రూపుదిద్దుకుంటుందన్నారు. తల్లిదండ్రులు గర్వపడేలా, పాఠశాలకు మంచి పేరు వచ్చేలా విద్యార్థులు పేరుప్రఖ్యాతలు సాధించేలా ఎదగాలని ఆకాంక్షించారు. నియోజవర్గంలో పాఠశాలలను అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు తెలిపారు. చినగంజాం జడ్పీ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. హెచ్‌ఎం మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. చినగంజాం గ్రామ పంచాయతీ నిధులు రూ.5లక్షల రూపాయిలతో నెల రోజుల లోపే మరుగుదొడ్లు నిర్మించాలని గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావుకి ఎమ్మెల్యే సూచించారు. పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో ప్రత్యేకంగా ఎమ్మెల్యే భేటీ అయి విద్యార్థుల సమస్యలు, చదువుల్లో పురోగతి తదితర అంశాలపై చర్చించారు. విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనపథకం అమలు తీరును పరిశీలించి భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం, ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ఏలూరిని ఘనంగా సన్మానించారు. పాఠశాలలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తొలుత ఎస్‌సీసీ విద్యార్థులు ఎమ్మెల్యే ఏలూరికి ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో బి.అజయ్‌బాబు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సాయిని సాజన్య, టీడీపీ మండల అధ్యక్షులు పొద వీరయ్య, పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

పండుగలా ఆత్మీయ సమావేశాలు

అద్దంకిటౌన్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రుల సహకారం, భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం మెగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసిందని ఎంఈవోలు డి. గంగాధరరావు, బి. సుధాకరరావులు అన్నారు. శనివారం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆత్మీయసమావేశాలు పండుగలా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల నడిచే విధానం, తీసుకునే చర్యలు, సాధించిన ప్రగతిని గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశాలలో వివరించారు. పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను ప్రధాన రహదారి నుంచి ర్యాలీగా పాఠశాలలోకి ఆహ్వానించారు. విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.



గురుకుల పాఠశాలలోకి ర్యాలీగా తల్లిదండ్రులను తీసుకెళుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

బల్లికురవలో..

బల్లికురవ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాలు శనివారం పండుగలా జరిగాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా పాఠశాలలను ప్రత్యేకంగా ముస్తాబు చేసి విద్యార్థులకు అందుతున్న వసతులపై ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు జరిగాయి. అనంతరం విద్యార్థులు ఈప్రత్యేక నాటకాలు, నృత్యాలు ప్రదర్శించారు ఈ కార్యక్రమాలలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



బల్లికురవ మండలం కొప్పెరపాడు ఉన్నత పాఠశాలలో నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థులు

పంగులూరులో..

పంగులూరు : మండలంలో గ్రామ గ్రామాన పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు నిర్వహించారు. ఎస్ఎంసీ చైర్మన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో నిర్వహించిన ఈ ఆత్మీయ సమావేశాలలో పాఠశాలల ప్రగతి నివేదికలను తెలియ చేశారు. సమస్యల గురించి చర్చించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంతమాగులూరులో

సంతమాగులూరు : మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం పేరెంట్స్ టీచర్ ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశాలు ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఎస్ఎంసి చైర్మన్‌ల తో పాటుమండల విద్యాధికారి వేమవరపు కోటేశ్వరరావు పాల్గొన్నారు.



మేదరమెట్ల హైస్కూల్‌లో తాడులాగుడు పోటీలలో పాల్గొన్న తల్లిదండ్రులు

మేదరమెట్లలో..

మేదరమెట్ల: తల్లిదండ్రులు ప్రతి నెలా ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల పురోగతిని గురించి తెలుసుకోవాలని ఎంఈవో ఎల్.పున్నయ్య అన్నారు. శనివారం అన్ని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించారు. అనంతరం అన్ని పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి భోజనాలు చేశారు.



నిరసన తెలుపుతున్న సీపీఎం నేతలు

పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలి

- అద్దంకి బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం నిరసన

అద్దంకిటౌన్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని సీపీఎం అద్దంకి పట్టణ కమిటీ కార్యదర్శి తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం అద్దంకి బస్టాండ్ సెంటర్‌లోని ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలో వ్యాపార సంస్థలకు, ప్రభుత్వ కార్యాలయాలకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను విద్యుత్ అధికారులు బిగించే కార్యక్రమాన్ని చేపట్టారని వ్యాపారులు దీనిని గమనించి వ్యతిరేకించి మీటర్లను తొలగించేలా చూసుకోవాలన్నారు. గత ప్రభుత్వం తీసుకోచ్చిన విధానాలను వ్యతిరేకించిన టీడీపీ దానినే అ మలు చేయాలని చూస్తోందని, దీని వలన ప్రజలపై కోట్ల రూపాయలు భారాలు పడతాయన్నారు. ఇప్పటికే ట్రూ అప్ చార్జీల పేరుతో అదనంగా కరెంటు బిల్లులు వసూలు చేస్తున్నారని, స్మార్ట్ మీటర్ల విధానం మరింత ప్రమాదకరమని ప్రజలు దీనిని వ్యతిరేకించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సభ్యులు రావులపల్లి కోటేశ్వరరావు, తోట వెంకటేశ్వర్లు, డి. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



సందిరెడ్డి శ్రీనివాసరావుకు సేవారత్న పురస్కారం అందజేసి సత్కరిస్తున్న పాన్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు

సందిరెడ్డికి సేవారత్న పురస్కారం

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ సామాజికవేత్తల దినోత్సవం సందర్భంగా పాన్ ఇండియా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ లోని హోటల్ ఐలాపురంలో శనివారం జరిగిన కార్యక్రమంలో అద్దంకికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ జడ్పీటీసీ, టీడీపీ నేత సందిరెడ్డి శ్రీనివాసరావుకు సేవారత్న పురస్కారం అందజేసి సత్కరించారు. ఉభయతెలుగురాష్ట్రాల నుంచి 20 మంది సామాజిక వేత్తలకు సేవారత్న పురస్కారాలు అందజేయగా అందులో అద్దంకికి చెందిన సందిరెడ్డి శ్రీనివాసరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చప్పిడి రాజశేఖర్, వెన్నం శ్రావణి, ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ పూర్వ కార్యదర్శి బాలగంగాధర్ తిలక్, సుశీలకుమార్ తదితరులు పాల్గొన్నారు.

షద్రక్‌కు సేవారత్న అవార్డ్

పంగులూరు : పంగులూరులో వృద్ధుల ఆశ్రమం నిర్వహిస్తున్న సీకేఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షద్రక్‌కు సేవారత్న అవార్డ్ లభించింది. అంతర్జాతీయ సామాజికవేత్తల దినోత్సవం సందర్భంగా పాన్ ఇండియన్ కల్చర ల్ అసోసియేషన్ షద్రక్‌ను ఈ అవార్డ్‌కు ఎంపిక చేసింది. విజయవాడలో శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో పాన్ ఇండియా అసోసియేషన్ ప్రతినిధులు షద్రక్‌ను సత్కరించి అవార్డ్ అందజేశారు.



షద్రక్‌ను సత్కరిస్తున్న పాన్ ఇండియా ప్రతినిధులు

స్కూల్‌కు ఫర్నిచర్ బహూకరణ

తోటవారిపాలెం(చీరాలటౌన్), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని తోటవారిపాలెం ఎలిమెంటరీ స్కూల్‌లో మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తామని ఎన్ఆర్అండ్‌పీఎం హైస్కూల్ 1982 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు అన్నారు. ఎలిమెంటరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ కోరిక మేరకు స్కూల్‌కు రూ.30 వేలు విలువగల బీరువా, ఇనుప ర్యాక్, విద్యాభ్యాసన టేబుల్‌ను బహూకరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శివప్రసాద్, మాణిక్యరావు, సత్యన్నారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలకు పరికరాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు

సంక్షిప్తంగా..

చికిత్స పొందుతూ మహిళా కూలీ మృతి

చినగంజాం, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి) : జాతీయ రహదారిపై ఈ నెల 4వ తేదీ రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వైద్యశాలలో చికిత్స పొందుతున్న మహిళా కూలి మృతి చెందింది. ఎస్‌ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం చినగంజాం ఇస్లాంపేటకు చెందిన షేక్ మస్తానీ(35) వేటపాలెం మండలం పొట్టి సుబ్బయ్యపాలెం లోని రొయ్యల ఫ్యాక్టరీలో కూలీ పనులకు వెళ్లింది. తిరిగి ఆటోలో ఇంటికి వస్తుండగా చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని పూలవారిపాలెం గ్రామ సమీపంలోని 216వ నెంబరు జాతీయ రహదారిపై ఒంగోలు వైపు నుంచి వస్తున్న లారీ ఆటోని ఢీ కొంది. ఈ ఘటనలో మస్తానీ ఎడమ చెయ్యి తెగి ఘటనా స్థలంలోనే పడగా, తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన మస్తానీకి చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు. వైద్యశాలలో చికిత్స పొందుతూ మస్తానీ శనివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. మస్తానీకి భర్త మౌలాలి, 10 సంవత్సరాల కుమార్తె, 8 సంవత్సరాల కుమారుడు ఉన్నారు.

రెండు ప్రమాదాలలో ఇద్దరికి గాయాలు

అద్దంకి, డిసెంబరు7(ఆంధ్రజ్యోతి): రెండు ప్రమాదాలలో ఇద్దరికి గాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు అద్దంకి పట్టణంలోని నంబూరివారిపాలెంకు చెందిన ఎస్. శ్రీను వంటపాత్రలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం కలవకూరు వైపు నుంచి మోటార్‌సైకిల్ పై వస్తూ అద్దంకి పట్టణంలోని వైఎస్ఆర్ అపార్ట్‌మెంట్ సమీపంలో ఎదురుగా వస్తున్న కారు ఢీకొన్నాయి. గాయపడ్డ శ్రీనును 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పట్టణంలోని మధురానగర్ వద్ద మోటార్‌సైకిలిస్టు గేదె ను ఢీకొని పడిపోయాడు. గాయాలు కావటంతో వైద్యశాలకు తరలించారు.



పంట నష్ట పరిహారం చెల్లింపునకు ఉత్తర్వులు

ఉదయగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): ఫెంగల్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ చెన్నారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33 శాతం పంట నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాలను తయారుచేయడం జరుగుతుందన్నారు. వీఆర్వో, సర్వేయరు, వీఏఏల ఆధ్వర్యంలో దెబ్బతిన్న పంటలను సందర్శించి నివేదికలను తయారు చేస్తామన్నారు. ఇటీవల విత్తిన శనగ పంట నష్టపోయిన రైతులకు తిరిగి విత్తు కొనేందుకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేస్తామన్నారు. పంట నష్టపోయిన రైతుల జాబితాలను రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు.

స్వాగతం.. సుస్వాగతం...



అనంతసాగరంలో పేరెంట్స్‌కు పువ్వులు ఇచ్చి ఆహ్వానిస్తున్న విద్యార్థులు



గట్టిగా లాగు..
సంగంలో విద్యార్థుల తండ్రులకు టగ్ ఆఫ్ వార్..



మనుబోలులో తల్లులకు కుర్చీలాట

బడి బాగుందా!?



ఉలవపాడులో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

ప్రధాన ముఖద్వారాలకు కట్టిన అరటి చెట్లు... మామిడి తోరణాలు.. వివిధ రకాల పూలతో అలంకరణ.. ఎంతో అందంగా రూపుదిద్దుకున్న వేదికలు.. షామియానాల కింద కుర్చీలు అచ్చం కల్యాణమండపాల్లా ప్రభుత్వ విద్యాసంస్థలు శోభిల్లాయి. శనివారం పేరెంట్స్-టీచర్స్ మీటింగ్స్ (పీటీఎం) జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో పండుగ వాతావరణంలా సాగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు తరలివచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. విద్యా బోధన మెరుగుదల, పాఠశాలల అభివృద్ధిపై సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి, పిల్లల ప్రగతి నివేదికలను తల్లిదండ్రులకు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ రకాల వంటకాలతో సహపంక్తి భోజనాలతో పీటీఎంలను ఉత్సాహంగా ముగించారు.

అంబరాన్నంటిన సంబరం

- ప్రభుత్వ బడుల్లో పండగ వాతావరణం
- అభివృద్ధిలో తల్లిదండ్రుల భాగస్వామ్యం
- మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ విజయవంతం

నెల్లూరు(విద్య), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచడంతోపాటు సహృద్భావ వాతావరణం కల్పించేందుకు పాఠశాల విద్యాశాఖ పాఠశాలల్లో శనివారం నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాలల్లో ఉత్తమ విద్య అందించేందుకు, అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను కలిపి కలిపి ఒకే వేదికపైకి చేర్చడంతో ప్రభుత్వ బడుల్లో పండగ వాతావరణం నెలకొంది. ప్రజాప్రతినిధులు, అధికారుల కలిసి తల్లిదండ్రులతో విద్యాపరమైన అంశాలను చర్చించడంతో పాటు ఆటపాటలు, శుభతిధి పేరుతో సహపంక్తి భోజనాలు చేసి పిల్లల ప్రగతి నివేదికలు అందచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుభతిధి పేరుతో శనివారం జిల్లాలోని 2,601 ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి.

● రాష్ట్ర చరిత్రలో గర్వకారణం : మంత్రి నారాయణ

రాష్ట్ర చరిత్రతలో ఒకేరోజున, ఒకే సమయంలో ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం గర్వకారణమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నగరంలోని నవాబుపేట బీవీఎస్ బాలికోన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమష్టి ప్రోత్సాహంతోనే విద్యార్థుల శక్తియుక్తులు ద్విగుణీకృతమవుతాయన్నారు. విద్యార్థులకు మార్కులు ప్రామాణికం కాదని, ఎక్కువ వచ్చిన వారిని పొగడటం, తక్కువ వచ్చిన వారిని దండించడం సరికాదన్నారు. ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థుల బలహీనతలను గుర్తించి ప్రోత్సహిస్తే ఉన్నతంగా ఎదుగుతారన్నారు. అనంతరం సౌత్‌ఏషియన్ ఆట్యాపాట్యా పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారిణి పూజితను సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో డీఈఓ బాలాజీరావు, హెచ్ఎం విజయజ్యోతి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

● సంతోషంగా ఉంది : ఎంపీ వేమిరెడ్డి

పార్లమెంట్‌లో ఎంపీలతో ఉండటం కంటే విద్యార్థులతో గడపడం తనకెంతో సంతోషం కలిగిస్తోందని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నగరంలోని కేవీఎస్‌ఆర్ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్, టీచర్స్ సమావేశంలో ఎంపీ పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు, ఇంటివద్ద తల్లిదండ్రులు పిల్లల చదువు బాధ్యతను తీసుకుంటే ఉన్నతంగా ఎదుగుతారన్నారు. తాము కూడా పాఠశాల అభివృద్ధికి పూర్తి సహాయ, సహకారాలు అందచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



నెల్లూరులో విద్యార్థులతో మంత్రి నారాయణ



నెల్లూరు : విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తదితరులు



నెల్లూరు : సరస్వతి విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ ఆనంద్

● సమన్వయంతోనే అభివృద్ధి: కలెక్టర్

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతోనే పాఠశాలల అభివృద్ధి, విద్యాభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. నగరంలోని దర్గామిట్ట జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరినీ గమనించడం సాధ్యం కాదని, ఇంటి వద్ద తల్లిదండ్రులు కూడా ప్రతిరోజు కొద్దిసేపు పిల్లలతో ముచ్చటించి విద్యాపరమైన అంశాలతోపాటు ఇతర అంశాలను కూడా చర్చించాలన్నారు. అనంతరం తల్లిదండ్రులు సమావేశమైన తరగతి గదుల్లోకి వెళ్లి కొద్దిసేపు ముచ్చటించారు. అలాగే స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్‌పర్సన్ భార్గవితో పాఠశాల అవసరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బాలాజీరావు, ఎంఈఓ మురళీధర్, హెచ్ఎం కృష్ణారెడ్డి, పూర్వ విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

● తల్లిదండ్రులు బాధ్యతగా ఉండాలి : ఆర్ఐవో

తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉంటూ పిల్లల విద్య, ప్రవర్తనపై దృష్టి సారించాలని ఆర్ఐఓ డాక్టర్ ఎ.శ్రీనివాసులు అన్నారు. నగరంలోని డీకే ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను క్వశ్చన్ బ్యాంకు విధానం ద్వారా ఉత్తీర్ణులయ్యేలా చేస్తామన్నారు. అనంతరం పలు అంశాలపై తల్లిదండ్రులతో మాట్లాడి వారి సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కొండయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



సంగంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



విద్యార్థినితో మాట్లాడుతున్న మంత్రి ఆనం

గురుకుల పాఠశాలకు వరాలు

ఆత్మకూరు (ఆంధ్రజ్యోతి): బాలికల గురుకుల పాఠశాలకు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వరాలు కురిపించారు. శనివారం జరిగిన పీటీఎం సమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విన్నపాల పట్ల సానుకూలంగా స్పందించి పాఠశాలకు వరాలజల్లు కురిపించారు. తన హయాంలో ఏర్పాటైన ఆత్మకూరు గురుకుల పాఠశాలను ఇంటర్మీడియట్ వరకు స్థాయిని పెంచేందుకు కృషి చేస్తానని ప్రకటించారు. అదేవిధంగా ప్రహరీ గోడను వచ్చే ఏడాదిలోగా పూర్తి చేయిస్తానని, తాగునీటి సమస్య తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్‌ను దాతల సాయంతో ఏర్పాటు చేస్తామన్నారు. గురుకులంలో చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహం ఏర్పాటుతోపాటు 15 కంప్యూటర్లను అందిస్తానన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు వేచి ఉండేందుకు వెయిటింగ్ హాలు, టాయిలెట్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుంచి తరలించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనరును ఆదేశించారు.

జిల్లావ్యాప్తంగా జరిగిన పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అప్పట్లో తమకు ఎదురైన తీపి గుర్తులు, చేదు అనుభవాలను విద్యార్థుల తల్లిదండ్రులతో పంచుకున్నారు.

చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని..

ప్రభుత్వ బడిలోనే చదివా..

ప్రభుత్వ పాఠశాలలో చదివిన నేను ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను. మీరు కూడా బాగా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల కంటే నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల ద్వారానే లభిస్తుంది. ప్రైవేటు పాఠశాలల్లో ఇంటర్ చదివిన వారు కూడా పాఠాలు బోధిస్తున్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విధాలా క్వాలిఫైడ్ టీచర్లు ఉన్నారు.

- ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

టెన్త్ ఫెయిల్ అయినా..

'నేనూ తొలుత టెన్త్‌లో ఫెయిల్ అయ్యాను. ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయ్యా. ఉపాధ్యాయులు అందించిన ప్రోత్సాహంతోనే డిగ్రీ, పీజీలలో బంగారు పతకాలు సాధించాను. తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థి అధైర్యపడకుండా పట్టుదలతో ముున్ముందు విజయాలను సాధించవచ్చు.'

- నెల్లూరులో మంత్రి పొంగూరు నారాయణ

కష్టాలు పంచుకున్న బుచ్చి తహసీల్దారు

బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబల్లి హైస్కూల్లో జరిగిన సమావేశంలో బుచ్చి తహసీల్దారు అంబటి వెంకటేశ్వర్లు తన వ్యక్తిగత జీవితం గురించి వివరించారు. పేద కుటుంబంలో పుట్టడం, ఉన్నత చదువులకు వెళ్లలేకపోవడం, గేదెలు కాస్తూ.. వ్యవసాయం చేస్తూ ఉన్నత విద్య అభ్యసించినట్లు తెలిపారు. ఉత్తమ విద్యార్థిగా ఎదిగి ఉద్యోగం సాధించేవరకు తానుపడిన కష్టాలను విద్యార్థులతో పంచుకోవడం అందరికీ స్ఫూర్తినిచ్చింది.

పొదుపు మహిళల్లో అక్షర వెలుగులు

- 'ఉల్లాస్' కార్యక్రమం ద్వారా ఎనిమిది అంశాలపై బోధన
- తొలివిడతగా 24 వేల మంది ఎంపిక
- పది మందికి ఒక వలంటీరు నియామకం
- డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో రాత్రి పూట చదువు

నెల్లూరు (హరనాథపురం), డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : నిరక్షరాస్యులైన పొదుపు సంఘాల మహిళలను అక్షరాస్యు లుగా మార్చడానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ) కార్యక్రమం ద్వారా జిల్లాలో పొదుపు మహిళలకు సామాజిక, ఆర్థిక, డిజిటల్ తదితర అంశాలపై అక్షరాస్యతా తరగతులు నిర్వహించనున్నారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మూడేళ్లపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో ప్రతి ఆరు నెలలకు ఒక బృందానికి పాఠాలు బోధిస్తారు. ఆరు నెలల వ్యవధిలో 200 గంటలపాటు అభ్యసన తరగతులు ఉంటాయి. ప్రతి పది మందికి ఒక వలంటీరును ఎంపిక చేశారు. వీరిలో స్వచ్ఛందంగా బోధనకు వచ్చే నిరుద్యోగులతో పాటు పొదుపు సంఘాల్లో చదువుకున్న మహిళలు, వీఓఏలు ఉంటారు.

● 24 వేల మంది

జిల్లాలో 39,509 పొదుపు సంఘాలు ఉండగా, ఒక్కో గ్రూపులో 10 మంది సభ్యుల వంతున 3,95,090 మంది మహిళలు ఉన్నారు. వీరిలో తొలి విడత బోధనకు జిల్లాలో 24 వేల మందిని ఎంపిక చేశారు. ప్రతి 10 మందికి ఒక వలంటీర్ లెక్కన ఎంపిక చేసి చదువు చెప్పించను న్నారు. పొదుపు సంఘాల మహిళలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆయాలు, ప్రభుత్వ పాఠశాలు, మండల పరిషత్, జిల్లా పరిషత్‌లలో పనిచేస్తు న్న ఆయాలు, సహాయకులు, వంట పనివారు, వాచ్‌మెన్ తదితర నిరక్షరాస్యులను ఎంపిక చేసి తరగతులు ప్రాంభించనున్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు పాఠ్యాంశ బోధన ఉంటుంది. శిక్షణ అనంతరం వీరికి పరీక్షలు నిర్వహిస్తారు. .

ఎనిమిది అంశాలు

- మన ఆచార వ్యవహారాలు
- పరిశుభ్రత-ఆరోగ్యం
- ఎన్నికలు
- కుటుంబం ఇరుగు పొరుగు
- పిల్లల పెంపకం-మన బాధ్యత
- చట్టాలు తెలుసుకుందాం
- మా ఇంటి మహాలక్ష్మి, డిజిటల్ అక్షరాస్యత తదితర అంశాలపై తెలుగు భాష, గణితం పాఠ్యాంశాలు ఉంటాయి. దైనందిన వినియోగానికి సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించే ఉద్దేశంతో పాఠ్యపుస్తకాన్ని రూపొందించారు.

తెలుగు భాషపై పట్టు



ఉల్లాస్ కార్యక్రమం ద్వారా తెలుగుభాషపై మంచి పట్టు వచ్చేలా పొదుపు మహిళలకు పాఠ్యాంశ బోధన చేయిస్తాం. బ్యాంకులకు సంబంధించి డిజిటల్ లావాదేవీల గురించి బోధన ఉంటుంది. పొదుపు సంఘాల్లో మహిళలందరినీ అక్షరాస్యులుగా మార్చేందుకు అన్నీ చర్యలు చేపట్టాం. పాఠ్యపుస్తకాలు అందిన వెంటనే బోధనా తరగతులు ప్రారంభిస్తాం.

- నాగరాజకుమారి, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ



పొదపు సంఘం మహిళలు

'సోమశిల'లో 73.6 టీఎంసీల నీరు

అనంతసాగరం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): సోమశిల జలాశయానికి ఎగువ నుంచి 13,407 క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. దీంతో డ్యాంలో 73.644 టీఎంసీల నీరు నిల్వ ఉంది. కండలేరుకు 2,000, ఉత్తర కాలువకు 40, దక్షిణ కాలువకు 150, డెల్టాకు 2,450 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

రాళ్లపాడులో 19.10 అడుగులకు..

లింగసముద్రం (ఆంధ్రజ్యోతి) : రాళ్లపాడు ప్రాజెక్టులో నీటిమట్టం 19.10 అడుగులకు చేరింది. మరో 2 అంగుళాల మేర నీరు చేరితే ప్రాజెక్టులో పూర్తి నీటినిల్వ సామర్థ్యమైన 20 అడుగలకు చేరుతుందని ప్రాజెక్టు డీఈ ఎం వెంకటేశ్వర్లు చెప్పారు. ప్రస్తుతం 200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతోంది. ఒకవేళ ప్రాజెక్టు ఎగువన వర్షాలు కురిసి వరద వస్తే ప్రాజెక్టు వద్ద తనతో పాటు డీఈ మధుసూదనరావు, ఏఈలు, అప్రమత్తంగా ఉంటున్నట్లు పేర్కొన్నారు.

● 'గండిపాళెం'లో 19 అడుగులకు...

ఉదయగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): గండిపాళెం జలాశయ నీటిమట్టం 19 అడుగులకు చేరింది. పైతట్టు ప్రాంతాల నుంచి 600 క్యూసెక్కుల వరద డ్యాంలోకి వచ్చి చేరుతోంది.



రాళ్లపాడు ప్రాజెక్టు

'ఎగ్'బాకుతోంది!

● రూ.7లకు చేరిన గుడ్డు ధర

కోడి గుడ్డు ధర కొండెక్కింది. వేసవిలో ఎండ తీవ్రతతో ధరలు తగ్గినా.. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు పడటంతో రోజూవారి ఉత్పత్తి క్రమేణా తగ్గుతోంది. దీంతో డిమాండ్ పెరిగింది. ప్రస్తుతం హోల్‌సేల్‌గా గుడ్డు ధర రూ.6.20 ఉండగా, ప్రజలకు మాత్రం రూ.7లకు విక్రయిస్తున్నారు. ఇంతధర గతంలో ఎప్పుడూ నమోదు కాలేదని పౌల్ట్రీ రైతులు చెబుతున్నారు. గత వేసవిలో 20 శాతం వరకు ఉత్పత్తి పడిపోగా లక్షల కోళ్లు బడ్ ఫ్లూ లక్షణాలతో జిల్లాలో మృత్యువాతపడ్డాయి. ఇదిలా ఉంటే కోళ్ల మేతగా వినియోగించే మొక్కజొన్న టన్ను రూ.22వేల నుంచి 24వేలు, నూకలు రూ.18వేలు నుంచి 22వేల చొప్పున పెరిగాయి. ఇలా ఉత్పత్తి తగ్గడం, మేత ధరలు పెరగడం తదితర కారణాల దృష్ట్యా గుడ్ల ధర పెరిగినట్టు సమాచారం.

- పొదలకూరు, (ఆంధ్రజ్యోతి)





ఇందుకూరుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

ఎరుపెక్కిన ఇందుకూరుపేట


ఇందుకూరుపేటలో శనివారం సీపీఎం 25వ జిల్లా మహాసభలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి షాదీమంజిల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభావేదిక వరకు సీపీఎం నేతలు, ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీతో పట్టణమంతా ఎరుపెక్కింది. సీపీఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం తదతర ప్రముఖులు ఈ సభలో పాల్గొన్నారు. - వివరాలు 6లో

DOCUMENT MISSING

I, ARCHANA SUDHARSAN W/o. SUDHARSAN PONRAJ, R/o. 8-2-293/82/A/1270, Road No-36, JSP Jubilee Crown, Jubilee Hills, Hyd-500033 TS, I have lost my Original Sale Deed Doc. No.2259/2012, SRO-Nellore, Andhra Pradesh, while travelling from Kukatpally to Borabanda via Allapur On 10-11-2024, Lost my Cover Which Contains Original Sale Deed Document if anybody Found Pls Contact - 9959251199

ఉలవపాడులో లైట్ల వెలుగుల్లో వాహనాల రాకపోకలు





కావలిలో పొలాలను కమ్మేసిన పొగమంచు

ఈ దారిలో వెళ్లేదెలా...



అనంతసాగరం చెరువు మొదటి తూము పరిధిలోని కాలువ కల్వర్టు, రహదారి అధ్వానంగా మారింది. గత కొంత కాలంగా కల్వర్టుకు ఇరువైపులా గోడ నిర్మాణం చేయక వేసిన మట్టి కరిగిపోతూ కల్వర్టు మనగడ ప్రశ్నార్థకంగా తయారై, రోడ్డు అధ్వానంగా మారినట్లు రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం వరిసాగు పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే బురదగా ఉన్న రోడ్డులో వరినారు, ఎరువులు పొలాల్లోకి తీసుకెళ్లాలంటే నరకప్రాయంగా ఉందని ఇకనైన అధికారులు చొరవ చూపి పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


- అనంతసాగరం (ఆంధ్రజ్యోతి)

ఆదమరిస్తే అంతేసంగతులు...



ఉదయగిరి పట్టణంలోని నాగులబావి వీధిలో ఇటీవల కురిసిన వర్షాలకు సిమెంట్ రోడ్డు మార్జిన్ కోతకు గురైంది. దీంతోపాటు రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రమాదాలు సంభవించే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై గుంతలు పూడ్చి మార్జిన్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- ఉదయగిరి రూరల్, (ఆంధ్రజ్యోతి):



అధ్వానంగా పెరమన రహదారి

సంగం - ఆత్మకూరు రహదారి నుంచి పెరమన గ్రామానికి వెళ్లే రహదారి గుంతలమయమై అధ్వానంగా తయారైంది. గత వైసీపీ ప్రభుత్వంలో రహదారుల మరమ్మతులకు నిధులు విడుదల చేయకపోవడంతో వాహన రాకపోకలతో భారీ గుంతలు ఏర్పడి వాహన చోదకులకు ఇబ్బందిగా మారింది. సుమారు అరకిలోమీటరు దూరం ప్రయాణం నరకంగా మారింది. గుంతల్లో నీళ్లు నిలిచి ప్రమాదకరంగా మారిందని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- సంగం (ఆంధ్రజ్యోతి)

కమ్మేసిన మంచు



కావలి రైల్వేస్టేషనులో..

జిల్లాను పొగ మంచు కమ్మేసింది. ఉదయం 8 గంటల తర్వాత కూడా మంచు కురుస్తుండటంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ఇటీవల 'ఫెంగల్' తుపాన్ ప్రభావంతో వారం రోజుల పాటు భారీ వర్షాలు కురిశాయి. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా రెండురోజులుగా మంచు కురుస్తోంది. కావలి శివార్లలోని చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి పై దట్టమైన పొగమంచు కారణంగా వాహన రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. మంచు కారణంగా రోడ్డు కనిపించక పోవటంతో చాలాచోట్ల వాహనాలను మార్జిన్, దాబా హోటళ్లు, విశ్రాంతి ప్రదేశాలలో ఇండికేటర్లు వేసి ఆపేశారు. మరోవైపు పల్లెల్లో ఆహ్లాద వాతావరణం కనిపించింది. కొన్ని ప్రాంతాల్లో చలితీవ్రత ఉండటంతో వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడ్డారు.

- కావలి రూరల్ (ఆంధ్రజ్యోతి)



బుచ్చిరెడ్డిపాలెం: జొన్నవాడలో మంచు పరదా..

కమ్మని 'కర్రీస్'

ఏమండీ.. ఈరోజు నేను ఇంట్లో కూరేమి చేయలేను.. వచ్చేటప్పుడు బయట కర్రీస్ తీసుకురండి!

నాన్న రేపు మాకు సెలవు. కాబట్టి మొన్న తీసుకువచ్చావే ఆ కర్రీస్ పాయింట్లో నాకిష్టమైన చికెన్ ఫ్రై తీసుకురావా!?

స్వాతీ.. నేను ఫ్రెండ్స్‌తో ట్రిప్‌నకు వెళ్తున్నా సో.. కూరగాయలు తీసుకురాలేను ఈ నాలుగు రోజులు అన్నం వండేసుకుని బయట్నుంచి కర్రీస్ తెచ్చేసుకో!

రేయ్.. నాకు క్లాస్‌లేదు. రూమ్‌కు వెళ్లిపోతా. కరెంటు కుక్కర్‌లో రైస్ పెట్టేస్తాను. వచ్చేటప్పుడు కర్రీస్ తీసుకువచ్చేయ్.

ఇదండీ వరస. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగం చేస్తున్న రోజులివి. పొద్దున్నే ఆఫీస్‌కు వెళితే ఏ రాత్రికో తిరిగి ఇంటికి చేరుతారు. ఇంట్లో కనీసం వంట చేసుకునే సమయం కూడా ఉండదు. పల్లె ప్రాంతాల నుంచి నగరం, పట్టణాలకు వచ్చి అద్దె గదులలో ఉంటున్న విద్యార్థుల పరిస్థితీ అంతే. వీరందరి కోసమే అన్నట్టుగా కర్రీస్ పాయింట్లు వెలిశాయి. డిమాండ్ దృష్ట్యా కొన్నిచోట్ల హోటళ్ల నిర్వాహకులు కూడా కూరలను విక్రయిస్తున్నారు.

- నెల్లూరు రూరల్, (ఆంధ్రజ్యోతి)

- నగరం, పట్టణాలలో వెలుస్తున్న కేంద్రాలు
- ఉద్యోగులు, విద్యార్థులకు ఇవే ఆధారం
- అత్యవసర సమయంలో ఆకలి తీరుస్తున్న కర్రీస్ పాయింట్లు



చట్నీ, తాలింపుల దగ్గర నుంచి సాంబారు, పప్పు, రసం, వడపులుసు, ఇక నాన్‌వెజ్‌లో చికెన్ ఫ్రై, మటన్ ఫ్రై, తలకాయకూర, చేపల ఫ్రై, పులుసు, రొయ్యల ఫ్రై, పక్కీల (చిన్నచేపలు) పులుసు, బోటీ, వంటి రుచికరమైన వంటలు ఇప్పుడు సాధారణ కర్రీస్ పాయింట్లలోనూ లభ్యమవుతున్నాయి. ఒకప్పుడు పప్పు, సాంబారు, రసం మాత్రమే ఈ పాయింట్లలో దొరికేవి. కర్రీస్ పాయింట్లపై ప్రజల ఆదారణ పెరుగుతుండటంతో వాటి నిర్వాహకులు కూడా వెజ్, నాన్‌వెజ్‌లతోపాటు రాగిసంగటి వంటి ప్రత్యేక వంటకాలను అందుబాటులోకి తెస్తున్నారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కర్రీస్ దొరుకుతున్నాయి. నిరుపేదల నుంచి సంపన్న కుటుంబాల వరకు నేటి సమాజంలో కర్రీస్ పాయింట్లపై ఆధారపడాల్సిన స్థితి ఏర్పడింది. దినసరి కూలీలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు ఇలా అన్ని రంగాల ప్రజలు కర్రీస్‌లను బయట నుంచి తీసుకెళ్లి ఆకలి తీర్చుకుంటున్నారు. ఇంట్లో అన్నం వరకు వండుకుని కూరలను సెంటర్లలో పట్టుకెళ్తున్నారు.



ధరలూ అనుకూలమే

రెస్టారెంట్లు, హోటళ్లతో పోల్చితే కూడళ్లు, రహదారుల వెంట ఉండే కర్రీస్ పాయింట్లలో లభించే కూరలు సామాన్య ప్రజలకు అందుబాటులోనే ఉన్నాయి. ఇక్కడ ఏ రోజుకు ఆ రోజు తయారు చేసేవి కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ కర్రీస్ పాయింట్లకే ఇస్తున్నారు. కూరలు విడివిడిగా తీసుకుకొవచ్చు. అన్నీ కలిపి తీసుకునే వెసులుబాటూ ఉంటుంది.

మహిళే నిర్వహకులు

ఖాళీగా ఇంట్లో కూర్చోకుండా స్వశక్తితో సంపాదించాలన్న లక్ష్యంతో కొందరు మహిళలు కర్రీస్ పాయింట్లను నిర్వహిస్తున్నారు. మగవారు కూడా వారికి సహకరిస్తూ వంటకాలకు అవసరమైన సామగ్రిని తెచ్చిపెడుతున్నారు. బయట ఏర్పాటైన కూరల అమ్మకాల సెంటర్లు చాలా మంది మహిళలకు ఉపాధిగా మారాయి. ఇందులో నిర్వహకులు కొందరైతే పనిచేసే వారు మరికొందరు.

నెల్లూరులో ధరలు ఇవి..

వంట	ధర (రూ.లలో)
చట్నీ	20
పప్పు	30
సాంబారు	30
రసం	30
వడల పులుసు	30
చికెన్ ఫ్రై	120-180
చేపల ఫ్రై	50
చేపల పులుసు	70-100
రొయ్యల ఫ్రై	100
తలకాయ కూర	150-300
బోటీ ఫ్రై	100
పక్కిల పులుసు	70-100

పార్శిళ్లే ఎక్కువ



మా దగ్గరకు వచ్చే వాళ్లు ఎక్కువగా పార్శిళ్లు తీసుకెళ్తారు. అందులో కర్రీస్ ఉంటాయి. ఇక్కడే తినే వాళ్లు చాలా తక్కువ. కూరలు ఎన్ని చేసిన అమ్ముడవుతాయి. ఏ రోజుకు ఆరోజు కూరగాయలు తీసుకువచ్చి వండి, విక్రయిస్తున్నాము.

- పాదిలి సుజాత, నిర్వహకురాలు

మిగిలిపోయేంతగా వండము



మిగిలిపోయేంతగా కర్రీస్ వండము. మిగిలితే మాకే కదా నష్టం. వాటిని నిల్వ ఉంచేందుకు మా దగ్గర వసతి లేదు. అందుకనే తక్కువగా వండుతున్నాము. రోజు వారి అమ్మకాలు ఏ మాత్రము ఉంటాయే అంచనా ఉంటుంది. దానిని బట్టి తయారు చేస్తాము.

- సురేష్, నిర్వహకుడు

ఇంట్లో ఇబ్బందిగా ఉన్నప్పుడే



ఇంట్లో ఇబ్బందిగా ఉన్నప్పుడు బయట నుంచి కూరలు తీసుకెళ్తుంటాము. అన్నం ఎలాగూ ఇంట్లో వండేసుకుంటాము. కర్రీస్ వరకు తీసుకెళ్తే సరిపోతుంది. ఆ పూటకు ఇబ్బంది ఉండదు. ఇలాంటి కర్రీస్ పాయింట్ల వల్ల చాలా ఉపయోగం. కూరల కోసం పెద్దగా ఆలోచించాల్సిన పనుండదు.

- బీరం పవన్‌కుమార్‌రెడ్డి

తొలిరోజు ఒక అర్జీనే..

- కొరవడిన ముందస్తు సమాచారం
- రెవెన్యూ సదస్సులకు హాజరుకాని రైతులు
- రెండోరోజు పీటీఎం సమావేశాలతో వాయిదా

పొదలకూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. చెరువులు, వాగులు, వంకలు, కొండలు, పోరంబోకు భూములు.. ఇలా రైతులకు తెలియకుండానే ఆన్‌లైన్‌లో పేర్లు మార్చేశారు. రీసర్వే కూడా మరిన్ని సమస్యలు తీసుకొచ్చింది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టింది. . భూవివాదరహిత గ్రామాలే లక్ష్యంగా అడుగులు వేసింది. శుక్రవారం పొదలకూరు మండలం విరువూరు నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5గంటల వరకు రెవెన్యూ, అనుబంధ శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఆయా గ్రామాల్లో భూ సమస్యలు తెలుసుకోవాలి. వీలైతే క్షేత్రస్థాయికి వెళ్లి అక్కడికక్కడే కొన్నింటినైనా పరిష్కరించాలి. మొదటిరోజు రెవెన్యూ సదస్సుకు కేవలం ఒక అర్జీ మాత్రమే వచ్చిందని, పదిమంది రైతులు తమ పంట పొలాల్లో నీరు బయటకు వెళ్లే దానికి కాలువ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు. మిగతా అంతా మొక్కుబడిగా సాగింది. ముందస్తు సమాచారం లేకోవడంతో చాలా చోట్ల సదస్సులు జరిగినా రైతులు రాక వెలవెలబోయాయి. శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు, టీచర్ల సమావేశాల సందర్భంగా మండలంలోని సూరాయపాలెం, మహమ్మదాపురంలో జరగాల్సిన రెవెన్యూ సదస్సులు వాయిదా పడ్డాయి.

బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలి

కావలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) పేదల బియ్యంను అక్రమ రవాణా చేసిన వారిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. పేర్కొన్నారు. స్థానిక జర్నలిస్ట్‌క్లబ్‌లో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో కావలి కేంద్రంగా కొందరు రైస్‌మిల్లర్లు ఇలా చేస్తున్నా అధికారులు వారిపై చర్యలు తీసుకోక పోవడం విచారకరం అన్నారు. ఈ అక్రమ వ్యాపారాన్ని నిరోధించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో చలంచర్ల లక్ష్మయ్య, జలదంకి మల్యాద్రి, జనార్ధన్, రామదాసు పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న మూలం రమేష్

పోరాటాల పురిటిగడ్డ నెల్లూరు

- సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్
- ఇందుకూరుపేటలో పార్టీ 25వ మహాసభ ప్రారంభం

ఇందుకూరుపేట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పోరాటాల పురిటిగడ్డ నెల్లూరు అని సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పేర్కొన్నారు. శనివారం ఇందుకూరుపేటలో ఆ పార్టీ జిల్లా మహాసభలు సభాధ్యక్షుడు టీవీవీ ప్రసాద్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీ శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పార్టీ జెండాని ఆవిష్కరించి, రెడ్ సెల్యూట్ చేశారు. అనంతరం సబ్‌రిజిస్టర్ కార్యాలయం నుంచి షాదీమంజిల్ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభాస్థలి వరకు సీపీఎం నేతలు, ఆటో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో రమేష్ మాట్లాడుతూ ఎంతోమంది ఉద్యమకారులు ఈ జిల్లాలో పుట్టారని, ఎన్నో పోరాటాల్లో పాల్గొని అసువులు బాసారని అన్నారు. ఇందుకూరుపేట మండలంలో ఇప్పుడున్న సీపీఎం కమిటీ పలు సమస్యలపై పోరాడిందన్నారు. మైపాడును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, పెన్నా కాజ్‌వే బ్రిడ్జి నిర్మాణం చేయాలని, మైపాడు-నెల్లూరు మధ్య 4లేన్ల రోడ్డు నిర్మించాలని... ఇలా అనేక పోరాటాలు చేసిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ కష్టజీవులకు, మహిళలకు అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నేతలు కామ్రేడ్ మోహన్‌రావు, మాల్యాద్రి, ముత్యాల గురునాథం, మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షుడు ఎం రాజా పాల్గొన్నారు.

ముగిసిన పాలీ టెక్‌ఫెస్ట్ వేడుకలు

కావలి రూరల్, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): రుద్రకోట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుశీల్‌కుమార్ ప్రియ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు జరిగిన రీజినల్ పాలీ టెక్‌ఫెస్ట్ వేడుకలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ సెక్రటరీ రవికుమార్, కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ నాగశేషయ్య, చేవూరులోని ఇండోసాల్ ప్రైవేట్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రంగారెడ్డి, రామాయపట్నం ప్రాజెక్టు మేనేర్ శేషకుమార్, గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల హెడ్ ఆఫ్ జనరల్ బెహరా శ్రీనివాస్, డీఎస్పీ శ్రీధర్ పాల్గొన్నారు. ప్రదర్శనలో 56 వినూత్న ప్రాజెక్టులు రాగా వాటిలో 20 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రథమ స్థానంలో నిలిచిన నెల్లూరు గీతాంజలి కళాశాల విద్యార్థులలకు డీఎస్పీ శ్రీధర్ రూ.25వేల నగదుతో పాటు బహుమతులు, ద్వితీయస్థానంలో నిలిచిన కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.10వేలతో పాటు బహుమతులు అందజేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీధర్

స్పీడ్ వాక్ ట్రాక్‌లో తొలగించిన పిచ్చిమొక్కలు



చుండి మోడల్‌స్కూల్ మైదానంలో పీఎంశ్రీ పథకం కింద ఏర్పాటు చేసిన స్పీడ్ వాక్ ట్రాక్‌లో ఉన్న పిచ్చిమొక్కలను ప్రిన్స్‌పల్ వెంకటేశ్వరన్ తొలగింపజేశారు. వాక్ ట్రాక్ మరిచారా అని గత 29వ తేదిన ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

- వలేటివారిపాలెం, (ఆంధ్రజ్యోతి)

చేపల పెంపకం, అమ్మకాలపై వేలం

- రూ.7.35 లక్షలు పలికిన ధర

లింగసముద్రం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మేదరమెట్లపాలెం చెరువులో చేపల పెంపకం, అమ్ముకొనేందుకు శనివారం సర్పంచు కూరపాటి మాధవి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా వేలంలో 8 మంది పాల్గొనగా గ్రామానికి చెందిన కోట మల్లికార్జున రూ.7.35లక్షలకు పాడి హక్కులు దక్కించుకున్నారు. 2026 సెప్టెంబరు 30వరకు చేపలు పట్టుకోవచ్చన్నారు. ఈ మొత్తాన్ని గ్రామ పంచాయతీ అభివృద్ధి పనులకు ఉపయోగిస్తామని సర్పంచ్ మాధవి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు, కార్యదర్శి శ్రీహరి, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, సీహెచ్ చెంచయ్య, విజయభాస్కర్ పాల్గొన్నారు.



మినగల్లు రీచ్ నుంచి రయ్‌మని దూసుకెళుతున్న టిప్పర్లు

దొంగ.. దొంగ

- బరితెగిస్తున్న ఇసుకాసురులు

పొద్దుగూకితే చాలు బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని మినగల్లు రీచ్ నుంచి ఇసుక టిప్పర్లు రయ్.. రయ్‌మంటూ దూసుకెళుతున్నాయి. ఈ అక్రమ రవాణాకు అధికార పార్టీ నాయకులే తెరవెనుక ఉండి నడిపిస్తుండటంతో అధికారులు కూడా చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. శుక్రవారం వేకువజామున జొన్నవాడ మీదుగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా కొందరు యువకులు ఆ టిప్పర్లను అడ్డుకున్న విషయం తెలిసిందే. అయినా బరితెగించి శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం వేకువజాము వరకు టిప్పర్ల కొద్దీ ఇసుకను సరిహద్దు దాటించారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి నమ్మి నాయకుడిగా పెద్ద పీట వేస్తే వారే అక్రమాలకు తెరలేపుతుండటంతో విమర్శలకు తావిస్తోంది.

- కోవూరు, (ఆంధ్రజ్యోతి)

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

న్యూస్ బాక్స్

14న అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ఆత్మకూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ఆర్టీసీ డిపో నుంచి అరుణాచలం గిరి ప్రదర్శనకు కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు సర్వీస్‌ను ఏర్పాటుచేసినట్లు డిపో మేనేజర్ కరీమున్నిసా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 14వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు డిపో నుంచి బస్సు బయలుదేరుతుందని, టికెట్ ధర రానుపోను ఒకరికి రూ. 1400గా నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్ సౌకర్యం ఉందని, అరుణాచలం వెళ్లానుకునే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. దారి మార్గంలో ఉన్న కాణిపాకం, సిరిపురం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, గిరిప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఇతర సమాచారం కోసం డీఎం ఆత్మకూరు 9959225645, సీఐ 7382924753, డివి సుబ్బయ్య కండక్టర్ 8555929504 నంబర్లను సంప్రదించాలని కోరారు.

10న జరిగే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

ఉదయగిరి రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మేకపాటి రాజమోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్‌ల ఆధ్వర్యంలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎల్ నారాయణస్వామి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాలో హీరో మోటార్ కార్పొరేషన్ లిమిటెడ్, అక్సలెంట్ ఫార్మా సైన్స్, ఇన్నోవ్‌సోర్స్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. పది, డిగ్రీ, ఐటీఐ, డిప్లమో చదివిన నిరుద్యోగ యువతీ, యువకులు అర్హులన్నారు. ధ్రువపత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9177824585, 9491284199 అనే నెంబర్లను సంప్రదించాలన్నారు.

పీఎంఏవైలో ఎస్టీలకు పక్కా గృహాలు మంజూరు

ఎండీ గౌస్‌మొహిద్దీన్, హౌసింగ్ ఏఈ



సంగం, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకంలో గిరిజనులకు ప్రభుత్వం పక్కాగృహాలను మంజూరు చేస్తుందని గృహనిర్మాణ ఏఈ ఎండీ గౌస్‌మొహిద్దీన్ తెలిపారు.

? పీఎంఏవై పథకంలో మండలానికి ఎన్ని ఇళ్లు మంజూరయ్యాయి.

! మండలాలకు ఇళ్లను కేటాయించలేదు. సచివాలయాల్లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులైన గిరిజనులందరికీ పక్కా గృహాలు మంజూరు చేయడం జరుగుతుంది.

? గృహనిర్మాణ శాఖలో కొత్త ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల ప్రొగ్రెస్ ఎంత వరకు వచ్చింది.

! మండలంలో డిసెంబరు నెలాఖరుకు వంద రోజుల్లో 362 పక్కా గృహాలు పూర్తి చేయాలని నిర్దేశించగా ఇప్పటి వరకు 127 నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగినవి వివిధ దశల్లో ఉన్నాయి.

? వ్యక్తిగతంగా కాలనీ ఇళ్లు నిర్మించుకునేవారికి బిల్లులు మంజూరు అవుతున్నాయా.

! లబ్ధిదారులు స్వయంగా ఇళ్లు నిర్మించుకుంటే సిమెంట్, ఇనుము సరఫరా చేస్తున్నాం. బిల్లులకు ప్రభుత్వానికి అప్‌లోడ్ చేస్తున్నాం. నిధులు విడుదల చేయగానే లబ్ధిదారుల ఖాతాలో నగదు జమవుతుంది.

వైభవంగా అయ్యప్పస్వామి గ్రామోత్సవం

ఉదయగిరి రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): పట్టణంలో అయ్యప్ప మాలదారులు శనివారం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని చేపట్టారు. మెయిన్ బజార్, గండిపాళెం మార్గం, బాలాజీనగర్, యాదవ పాళెం, సినిమాహాలు వీధి, సుద్దబావి వీధి ప్రాంతాల్లో గ్రామోత్సవం నిర్వ హించారు. భక్తులు కాయా కర్పూరం అందజేసి మొక్కులు తీర్చుకున్నారు.



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పంట నష్ట పరిహారం చెల్లింపునకు ఉత్తర్వులు

ఉదయగిరి రూరల్, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఫెంగల్ తుపాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఇన్‌చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ చెన్నారెడ్డి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 33 శాతం పంట నష్టపోయిన రైతులను గుర్తించి జాబితాలను తయారుచేయడం జరుగుతుందన్నారు. వీఆర్వో, సర్వేయరు, వీఏఏల ఆధ్వర్యంలో దెబ్బతిన్న పంటలను సందర్శించి నివేదికలను తయారు చేస్తామన్నారు. ఇటీవల విత్తిన శనగ పంట నష్టపోయిన రైతులకు తిరిగి విత్తు కొనేందుకు రాయితీపై విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైన ఇండెంట్ ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పంట నష్టపోయిన రైతుల జాబితాలను రైతుసేవా కేంద్రాల్లో ప్రదర్శిస్తామన్నారు.

ఇష్టారాజ్యంగా వ్యాపార బోర్డుల ఏర్పాటు

● ప్రధానరోడ్డులో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



అల్లూరు ప్రధానరోడ్డులో ఏర్పాటు చేసిన షాపు బోర్డింగులు

అల్లూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని హైస్కూలు, కస్తూరిదేవి పార్కు, పాత బస్టాండు కూడళ్లలో కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా తమ ప్రకటనలతో కూడి బోర్డింగులు రోడ్డుకు అడ్డుగా ఏర్పాటు చేశారు. ఈ సమస్యతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఫోర్‌వే రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు చేసి వ్యాపారుల సామాగ్రి, బోర్డింగులు బయటికి పెట్టేయడం, వాటికి ఎదురుగా వాహనాలు పార్కింగ్ చేయడంతో కేవలం డబుల్ రోడ్డుకు మాత్రమే వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. వీటికి తోడు ఆవుల సమస్య ఉండడంతో ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. ఇంత జరుగుతున్నా నగర పంచాయతీ అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



ఆత్మకూరు: పీటీఎం కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి ఆనం



ఉదయగిరి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం

● మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ఆత్మకూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పాఠశాలలో పాఠాలు బాగా చెబుతున్నారా.. ఆటలాడిస్తున్నారా.. మధ్యాహ్న భోజనం బాగుందా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల కంటే నాణ్యమైన విద్యాబోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే లభిస్తుందని, తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో విద్య నభ్యసించే తాను ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యారమ, ఆర్డీవో పావని, డిప్యూటీ డీఈవో జానికీరామ్, మున్సిల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపీడీవో ప్రవీణ్ ఐజాక్, ఎంఈవో జ్యోతి పేరెంట్స్ కమిటీ చైర్మన్‌లు, నాయకులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● సంగం : మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో జరిగింది. స్థానిక గురుకుల కళాశాల, సంగం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో జరిగిన పీటీఎం సమావేశాల్లో నోడల్ ప్రత్యేకాధికారి రమేష్ నాయక్, తహసీల్దారు సోమ్లానాయక్, ఎంపీడీవో షాలెట్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొని పలుసూచనలు సలహాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

● కలువాయి : మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం పండుగ వాతావరణంలో నిర్వహించారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల సమావేశంలో మండల ప్రత్యేక అధికారి అనిత, హెచ్‌ఎం అబ్బాస్‌అలీ, ఎంఈవో-2 శేషగిరిరావు, ఎస్‌ఎంసీ చైర్మన్ మహేష్, నాయకులు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి, అల్లంపాటి వేణు గోపాల్‌రెడ్డి, దండు పెంచలయ్యలు, గడ్డం కిషోర్‌రెడ్డి, చల్లా శివారెడ్డి పాల్గొన్నారు. తెలుగురాయపుంలో హెచ్‌ఎం మురళీకృష్ణ, రాం నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● అనంతసాగరం: మండలంలోని కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాలలో శనివారం ఉత్సాహంగా తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థుల ప్రగతి వివరించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వసుంధరాదేవి, మనోజ్‌కుమార్, వెంకటరమణరాజు పాల్గొన్నారు.

● ఏఎస్ పేట : మండలంలోని అన్ని పాఠశాలల్లో శనివారం తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్ట్‌లను అందించారు. తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరమన జడ్పిహైస్కూల్‌లో యాజమాన్య కమిటీ చైర్మన్ శ్రీధర్ నాయుడు, కావలి ఎడవల్లి హైస్కూల్‌లో ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఎంపీపీ పద్మజారెడ్డి, ఉపాధ్యా యులు, పాల్గొన్నారు.

● మర్రిపాడు : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం జరిగింది. విద్యార్థుల తల్లి దండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో నాగేశ్వరప్రసాద్, టీడీపీ మండలాధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, ఎంఈవో ధనలక్ష్మి పాల్గొన్నారు.

విద్యతోనే ఉదయగిరి అభివృద్ధి : ఎమ్మెల్యే కాకర్ల

ఉదయగిరి రూరల్ (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేసేందుకే మంత్రి నారా లోకేష్‌బాబు పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి(పీటీఎం) శ్రీకారం చుట్టారని, విద్యతోనే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని గండిపాళెం గురుకుల పాఠశాలలో నిర్వహించిన పీటీఎం సమావేశానికి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. అనంతరం పాఠశాలలోని తరగతి గదులు, వసతిగృహం, భోజనశాలను పరిశీలించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థులు ఎమ్మెల్యేకు జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పుష్పరాజ్, సర్పంచ్ జీ కల్పన, పీఎంసీ చైర్మన్ శ్రీనివాసులు, తహసీల్దారు సుభద్ర, ఎంఈవో శ్రీనివాసులు, ఎంపీడీవో అప్పాజీ, టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, ఉమా సాయిరాం, నరసింహారావు, వెంకటేశ్వర్లు, రియాజ్ పాల్గొన్నారు.

● వరికుంటపాడులో: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మెగా పీటీఎం సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అనంతరం పామూరుపల్లిలోని సుబ్బరాయుడుస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న షష్టి మహోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● దుత్తలూరులో: దుత్తలూరు ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన పీటీఎం సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించడంతోపాటు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● వింజమూరు : జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల సమావేశానికి ఎమ్మెల్యే కాకర్ల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అని వారిని తీర్చిదిద్దడం అందరి బాధ్యత అని తెలిపారు. ముందుగా హైస్కూల్ ప్రాంగణంలోని సరస్వతీ దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మధుసూదన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాలకొండరావు, ఉపాధ్యాయులు మహేష్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● సీతారామపురం: మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్‌హైస్కూల్, కెజిబీవి, మోడల్ స్కూల్స్‌లో మెగా పేరంట్స్ కమిటీ సమావేశాలు ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రమైన సీతారామపురం ఎంపీపిఎస్ స్కూల్(స్పెషల్)లో ఎంఈఓ మస్తాన్‌వలి పాల్గొన్నారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో యస్‌ఎంసి చైర్మన్, దాతలు,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు అందచేస్తా : ఎమ్మెల్యే దగుమాటి

కావలి, (ఆంధ్రజ్యోతి): స్థానిక ముసునూరు జడ్పీ ఉన్నత పాఠశాల, తుమ్మలపెంట బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలోని విద్యార్థులకు సొంత నిధులతో స్కూల్ బ్యాగులు అందచేస్తానని తెలిపారు. తుమ్మలపెంట గురుకుల పాఠశాలలో ప్రహరీ నిర్మాణం, అసంతృప్తిగా ఉన్న డైనింగ్‌హాల్ సమస్యను హెచ్‌ఎం పద్మావతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు, పిల్లల తల్లి దండ్రులకు ముగ్గుల పోటీలు, తాడులాగే పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమాల్లో డీఎస్పీ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్‌కుమార్, మండల విద్యాధికారులు గోవిందయ్య, వెంకటసుబ్బయ్య, తహసీల్దారు శ్రావణ్‌కుమార్, ఎమ్పీడీవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

●అల్లూరు: ఇస్కపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో టీడీపీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు బీద గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రజనీకాంత్, ఎంపీపీ దర్శిగుంట శశిరేఖ, ఈవోపీఆర్డీ పెంచల వీరేంద్ర, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్ కమిటీ సమావేశాలు పండుగ వాతారణంలో జరిగాయి. మండలకేంద్రంలోని రామకృష్ణ జూనియర్ కళాశాల, పాఠశాల విభాగంలో, జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథులుగా అల్లూరు టీడీపీ మండలాధ్యక్షుడు బండి శ్రీనివాసులు రెడ్డి, జనసేన మండలాధ్యక్షుడు కారుమంచి కార్తీకశర్మలు పాల్గొన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఉమామహేశ్వరరావు, నాయకులు మేడా కృష్ణారెడ్డి, మేడా శ్రీనివాసులు రెడ్డి, ఊటు శ్రీకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

●జలదంకి : తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలని తెలుగుగంగ డిప్యూటీ కలెక్టర్ మురళీక్రిష్ణ తెలిపారు. స్థానిక హైస్కూల్‌లో శనివారం జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని కావున పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలోనే చదివించి ప్రయోజకులను చేయాలన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ సుందరయ్య, సర్పంచ్ అనూరాధ, ఉపసర్పంచ్ మాలకొండారెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు మధురెడ్డి, పీఏసీఎస్ మేనేజర్ ఝాన్సీ, ఆర్‌ఐ శ్రీజ, ఎంఈఓ శ్రీధర్, పూర్వవిద్యార్థులు హరినారపరెడ్డి, నరసింహం, లక్ష్మీరెడ్డి, శేషారెడ్డి పాల్గొన్నారు. మిగిలిన 58 ప్రభుత్వ పాఠశాలలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక ప్రదర్శన అలరించింది.

● బిట్రగుంట: విద్యార్థి దశ నుంచి లక్ష్యం సాధించేందుకు పట్టుదలతో చదవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. కప్పరాళ్లతిప్పలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన ఆటపోటీల విజేతలకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మావతి, ఎంఈవోలు నరసింహారావు, జయమ్మ, సీఐ పాపారావు, టీడీపీ నేతలు నాగేశ్వరావు, సుధీర్‌బాబు, వెంకటేశ్వర్లురెడ్డి ఉన్నారు.

● కొండాపురం: సాయిపేట శ్రీదామా చినబాబు మెమోరియల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో స్థానిక నాయకులు గంటా లక్ష్మీనరసింహులు, దామా మహేశ్వరరావు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాలను మండల విద్యాధికారులు-1,-2 కే.రవికుమార్, ఆనందరావులు పర్యవేక్షించారు.

● కలిగిరి: స్థానిక జెడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ జీ సురేష్, తహసీల్దారు రవీంద్రబాబు, ఎంపీడీఓ ప్రత్యూష, ఎస్‌ఐ ఉమాశంకర్‌లు హాజరయ్యారు. జెడ్పీ హైస్కూల్‌లో పాఠశాల స్థలదాత రామానాయుడు చిత్రపటానికి ఉపాధ్యాయులు నివాళులర్పించారు. ఏపీ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల తల్లులకు ముగ్గులపోటీలు, తల్లిదండ్రులకు టగ్‌ఆఫ్ వార్ పోటీలు నిర్వహించారు. కలిగిరి మెయిన్ స్కూల్ ఉత్తమ ఉపాధ్యాయురాలు కర్తం అరుణను పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమాల్లో ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం భీమేశ్వరరావు పాల్గొన్నారు.

● కందుకూరు : పట్టణంలోని అభ్యుదయ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ సుబ్బారెడ్డి ముఖ్య అతిథి పాల్గొన్నారు. అలాగే పాలూరు యూపీ స్కూల్‌లో హెచ్‌ఎం బొజ్జా రమణయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమాల్లో హెచ్‌ఎం వేదవతి తదితరులు పాల్గొన్నారు.

● లింగసముద్రం : పిల్లల చదువుల బాధ్యతలను ఉపాధ్యాయులతో పాటు తలిదండ్రులు తీసుకోవాలని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు తెలిపారు. స్థానిక జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం మాధవరావు అధ్యక్షతన జరిగిన పీటీఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. 18ఏళ్లలోపు పిల్లలు బడిలో ఉండాలన్నారు. తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు అన్నారు. పెంట్రాల, వాకమళ్లవారిపాలెం, లింగసముద్రం, తిమ్మారెడ్డిపాలెం పాఠశాలల్లో ఎంఈఓ-1 కె రవికుమార్, ఎంఈఓ-2 ఎంవి శివకుమార్‌లు సమావేశాలను నిర్వహించారు.

● ఉలవపాడు: వీరేపల్లి మోడల్ స్కూల్‌లో జరిగిన సమావేశానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధరకాల పోటీల విజేతలకు ఎమ్మెల్యే బహుమతులు అందజేశారు. అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు.

● వలేటివారిపాలెం: చుండి, వలేటివారిపాలెం, పోకూరు, నలదలపూరు, శాఖవరం గ్రామాల్లో జరిగిన సమావేశంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చుండి మోడల్ స్కూల్‌లో ప్రిన్స్‌పల్ శ్రీవెంకటేశ్వరన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జడ్పీటీసీ భారతి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు, తల్లిదండ్రులకు తాడులాగే ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడా పరికరాల కోసం జడ్పీటీసీ దంపతులు భారతి, హరిబాబులు రూ.10వేలను అందజేశారు. అయ్యవారిపల్లె టెంకం కొండలరావు మైకుసెట్, రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఇరపని సతీష్, ఎంపీటీసీ సభ్యులు చౌడబోయిన యానాది, ఎస్‌ఎంసీ చైర్మన్ చొప్పర వసంతరావు, దాతలు చెరువుపల్లి సాంబశివరావు, ఎస్‌ఐ మరిదినాయుడు, డిప్యూటీ తహసీల్దార్ నాయబ్‌రసూల్, కామినేని వీరయ్య పాల్గొన్నారు.



కావలి: ముసునూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి



అల్లూరు : సైకిళ్లు పంపిణీ చేస్తున్న బీద గిరిధర్, తదితరులు

విద్యుదాఘాతంతో రెండు గేదెల మృతి

కలువాయి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురై రెండు గేదెలు మృతి చెందిన సంఘటన శనివారం చింతలాత్మకూరులో జరిగింది. గ్రామస్థుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏడాదిన్నర క్రితం చింతలాత్మకూరు విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి వెరుబొట్లపల్లి, కేశమనేనిపల్లి గ్రామాల కోసం కొత్తగా లైన్ వేశారు. ఆతరువాత ఈ విద్యుత్ లైన్ అవసరం లేకపోవడంతో సబ్‌స్టేషన్ వద్ద కనెక్షన్ ఇవ్వకుండా వైర్లు నేలపై వదిలేశారు. ఈనేపథ్యంలో సోంపల్లి నిరంజన్‌కు చెందిన రెండు గెదెలు శనివారం అటువైపు వెళ్లి విద్యుదాఘాతానికి గురై చనిపోయాయి. వీటి విలువ రూ.2లక్షలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

జలదంకి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక నెహ్రూనగర్ గిరిజన కాలనీ పేదలకు శనివారం శ్రీసాయి చారిటబుల్ ట్రస్టు సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్డె శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ముడి కిషోర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు అళహరి పద్మావతి, సునీత, పాల్గొన్నారు.

షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోండి

ఉలవపాడు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): గిరిజన సంక్షేమ గురుకుల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపకులు చేస్తున్న సమ్మెను విరమించకుంటే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని ఇచ్చిన సోకాజ్ నోటీసులను వెంటనే ఉపసంహరించుకోవాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రాజశేఖర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజన గురుకులాల్లో 560 మంది అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు డీఎస్సీలో మినహాయింపు ఇవ్వాలన్నారు.

ఆర్ఎస్ఆర్‌లో జేఎన్‌టీయూఏ వాలీబాల్ ఎంపికలు

బిట్రగుంట, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టీయూఏ యూనివర్సిటీ అనంతపురం వారు శనివారం వాలీబాల్ ఎంపికలు నిర్వహించారు. యూనివర్సిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ నారాయణరెడ్డికి క్రీడాకారులను కళాశాల వ్యవస్థాపకులు ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వీవీఎన్‌రెడ్డి పరిచయం చేశారు. కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు కిరణ్‌కుమార్, ప్రసాద్‌రెడ్డి, ఏవో రమణారెడ్డి ఉన్నారు.

బొల్లినేని సురేంద్రకు ఘన నివాళి

వింజమూరు, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి) : టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొల్లినేని రామారావు కుమా రుడు సురేంద్రకు ఆయన నివాసంలో శనివారం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు వెలుగోటి మధు నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో నాయకులు, పాల్గొన్నారు.

● కలిగిరి : పెద్దపాడులోని బొల్లినేని సురేంద్ర స్వగృహానికి శనివారం ఏపీ ఎన్జీఓస్ అధ్యక్షుడు వెలుగోటి మధు వెళ్లి సురేంద్ర తండ్రి బీవీ రామారావు, కుటుంబసభ్యులను పరామర్శించారు. సురేంద్ర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.



వింజమూరు : నివాళి అర్పిస్తున్న ఎన్జీవో అధ్యక్షుడు వెలుగోటి మధు

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే దగుమాటి పరామర్శ

కావలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపెంట అగ్నిప్రమాద బాధితుడు వాయిల పొట్టయ్యను శనివారం ఎమ్మెల్యే దగుమాటి క్రిష్ణారెడ్డి పరామర్శించారు. ఆయన వెంట టీడీపీ మండలాధ్యక్షుడు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకట్రావు ఉన్నారు.

రాష్ట్రస్థాయి టెక్ ఫెస్ట్‌కు 'ప్రకాశం' ప్రాజెక్ట్

కందుకూరు: ఒంగోలు డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన పాలిటెక్నిక్ ఫెస్ట్ -24లో ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ డిప్లమో విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి టెక్‌ఫెస్ట్‌కు ఎంపికైనట్లు కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల ఆర్‌అండ్‌ఆర్ డీన్ డాక్టరు ముప్పా లక్ష్మణరావు పర్యవేక్షణలో విద్యార్థులు రూపొందించిన నేచురల్ అండ్ మల్టీపర్పస్ సులభతర కోల్డ్ స్టోరేజి నమూనా అని వివరించారు. ఈ పరికరం తయారీపై పేటెంట్‌సాధించినట్లు డాక్టరు లక్ష్మణరావు తెలిపారు. లక్ష్మణ రావును, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వరపర్ల హరిబాబును, విద్యార్థులను కళాశాల టెక్నికల్ డైరక్టర్ కంచర్ల విజయ్‌శ్రీనివాస్ అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు రూ.57లక్షలు

● ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే ఇంటూరి

కందుకూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): స్థానిక ఏరియా ఆస్పత్రిలో మౌలిక వసతుల కల్పనకు రూ.57లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆస్పత్రిలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ తొలి సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సమావేశంలో సబ్ కలెక్టరు తిరుమణి శ్రీపూజ, మున్సిపల్ కమిషనర్ అనూషలు పాల్గొన్నారు. బొగ్గవరపు నరసింహులు ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం మాలకొండయ్య శిగా తిరుపాలు, మువ్వల భూషయ్య, వంకాయలపాటి మీనాకుమారి, పట్టణ టీడీపీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, డాక్టరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు నిత్యావసరాల పంపిణీ

కావలి డిసెంబరు7 (ఆంధ్రజ్యోతి): జనసేన వీరమహిళ కొప్పల లక్ష్మీదాతృత్వంతో శనివారం మునుసూరులోని చంద్రబాబునగర్ కాలనీలోని పేదలకు శనివారం జనసేన నేతలు నిత్యావసరాలు, వంటసామగ్రి, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరమహిళలతో పాటు జనసేన నియోజకవర్గ కో ఆర్డినేటర్ సుదీర్, బాలు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు ఆర్థికసాయం

కావలి, డిసెంబరు 7 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఆర్యవైశ్యుడు గునుపూడి సత్యనారాయణ కుమార్తె వైద్యఖర్చుల నిమిత్తం శనివారం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు తటవర్తి రమేష్ రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితురాలి వద్దకు వెళ్లి పరామర్శించారు. అవసరం అయితే మరో రూ.లక్ష అందజేస్తామని హామీ ఇచ్చారు.

నువ్వుల సాగుపై శిక్షణ

కందుకూరు, డిసెంబరు 7(ఆంధ్రజ్యోతి): జాతీయ ఆహారభద్రతా మిషన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం నువ్వులలో సమగ్ర పోషక యాజమాన్యం - అధిక దిగుబడులపై రైతులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. కేవీకే హెడ్ డాక్టరు జీ. ప్రసాద్‌బాబు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వెంకటేష్, జ్యోతి, నిహారిక, శ్రీరంగ, వివేక్ తదితరులు పాల్గొన్నారు.